సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
visit us @ https://www.suryaepaper.com
శనివారం | 21 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



సంపుటి 19 | సంచిక 123
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, ఫాల్గుణ మాసం శుక్ల పక్షం, చవితి మ.2.00, రేవతి రా.8.15, వర్జ్యం ఉ.8.44 నుంచి 10.16 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 13.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.35 నుంచి 8.06 వరకు

## హైదరాబాద్‌లో ఏఐ వార్ రూమ్
# ఏర్పాటుకు సిద్ధం

● జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలి ● భారత్ నాయకత్వం వహించాలి
● ఏఐతో భారత్ మరింత ప్రతిష్ట పెరుగుతుంది ● ఏఐ సమ్మిట్‌లో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి




3 లో

ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు
# ఏఐ ఫలాలు

● భారత్, అమెరికా టెక్ భాగస్వామ్యం కీలకం ● సముద్ర గర్భ కేబుల్స్‌కు గేట్‌వేగా విశాఖపట్టణం ● రూ.1.36 లక్షల కోట్లతో వైజాగ్‌లో ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ● గూగుల్ ఫీచర్ల వినియోగం భారత్‌లోనే ఎక్కువ ● ఏఐ సమ్మిట్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కీలక ప్రకటనలు

'ఇది వేగవంతమైన పురోగతి, కొత్త ఆవిష్కరణల యుగం'అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. అయితే వీటితో అత్యుత్తమ ఫలితాలే వస్తాయని కచ్చితంగా చెప్పలేమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లాంటి కొత్త ఆవిష్కరణలతో అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐ ఫలాలు ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు చేరేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉందని సుందర్ పిచాయ్ పేర్కొన్నారు.



6 లో

లాభాల్లో స్టాక్
## మార్కెట్లు



5 లో

● 82,800 దాటిన సెన్సెక్స్ ● 316 పాయింట్ల లాభంతో 82,814 వద్ద స్థిరపడిన సెన్సెక్స్ ● పీఎస్‌యూ బ్యాంకింగ్, మెటల్ రంగాల షేర్లకు లాభాలు ● ఐటీ రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి

'సర్' విధుల్లో జ్యుడిషియల్
## అధికారులు



6 లో

● సుప్రీం కోర్టు అసాధారణ నిర్ణయం ● మమత సర్కార్, ఈసీల మధ్య నిందలపర్వం ● ఇది దురదృష్టకర పరిణామమని ధర్మాసనం ఆవేదన



## 8 కాదు 11 విమానాలు కూలాయ్

● భారత్-పాకిస్థాన్ యుద్ధంపై లెక్క మార్చిన ట్రంప్
● భారత్-పాకిస్థాన్ యుద్ధాన్ని తానే ఆపినట్లు మరోసారి ప్రకటన

వివరాలు-6లో

## ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ వినూత్న నిరసన

● 'చొక్కాలు విప్పి' యూత్ కాంగ్రెస్ నేతల పరేడ్ ● ప్రధాని మోదీపై ధ్వజమెత్తిన రాహుల్, ఖర్గే ● యూత్ కాంగ్రెస్ 'అర్ధనగ్న' ప్రదర్శనపై బీజేపీ తీవ్ర ఆగ్రహం

6 లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

రాష్ట్రానికి రూ. 387.53 కోట్లు
## విడుదల

● మూడో విడతగా 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసిన కేంద్రం● ఇంకా కేంద్రం వద్ద పెండింగ్‌లో రూ. 2000 కోట్లు ● పెండింగ్ నిధులను త్వరిత గతిన విడుదల చేయాలి ● అప్పుడే అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతాయి : మంత్రి సీతక్క



3 లో

డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా
# తెలంగాణ

● 'తెలంగాణ రైజింగ్'లో ట్రాన్స్ ఫార్మేషన్ టూల్‌గా టెక్నాలజీ ● కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ స్ సామాన్యుడికి చేరువ చేయాలన్నదే మా తపన ● 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు



3 లో

ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ను సామాన్యుడికి చేరువ చేసి... డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్య సాధనలో టెక్నాలజీని కేవలం ఓ సాఫ్ట్వేర్ గా మాత్రమే కాకుండా... ఓ ట్రాన్స్ ఫార్మేషన్ టూల్‌గా మార్చుకుంటున్నామన్నారు.


## డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం



3 లో

● ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు, ప్రత్యేక శిక్షణకు చర్యలు ● కానిస్టేబుల్ సౌమ్య బలిదానం వృథా పోనివ్వం ● డ్రగ్స్ కట్టడికి అంకితభావంతో పని చేస్తున్న అధికారులకు అభినందనలు ● ఎక్సైజ్ అధికారుల డైరీ ఆవిష్కరణలో మంత్రి జూపల్లి కృష్ణారావు

## అంతా ఇంతే!



మనం దుమ్ము కొట్టినా ఏఐ టెక్నాలజీతో వచ్చినట్టు చూపిస్తారేమో

రిటైర్ అవుతారా?
## రిటర్న్ అవుతారా?

● మళ్లీ రాజ్యసభ ఎన్నికల బరిలోకి శరద్ పవార్? ● వరుసగా మూడోసారి పెద్దల సభకు? ● ఆయనకే ఛాన్స్ ఇవ్వాలనే యోచనలో ఎంవీఏ కూటమి ● వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్‌లోని ఓ వర్గం

మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం జరగబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. లేదు లేదు, కాదు కాదు అంటూనే రాజ్యసభ ఎన్నికల బరిలోకి దిగేందుకు ఎన్‌సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ రెడీ అవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో విస్తృతమైన పరిచయాలతో పాటు సుదీర్ఘ అనుభవం, జాతీయ స్థాయిలో పేరు కలిగిన 85 ఏళ్ల శరద్ పవార్‌ను రాజ్యసభకు పంపాలని యోచిస్తోంది.



6 లో

బీసీలను రాజకీయంగా
## అణచివేస్తే సహించం

● బీసీలను అవమానించిన మంచిరెడ్డి కిషన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుండి బహిష్కరించాలి ● బీసీలపై బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్‌గా బీసీలకు ఇవ్వాలి ● జనరల్ సీటు అంటే రెడ్డిలకు రిజర్వేషన్ కాదు అనే విషయం మంచి రెడ్డికి తెలవదా? ● బీఆర్ఎస్ బీసీల పక్షమా, రెడ్డిల పక్షమా తేల్చుకోవాలి ● బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



7 లో

నకిలీ మానవ హక్కుల సంఘాలపై
## ఎన్‌హెచ్ఆర్సీ ఉక్కుపాదం

● రాష్ట్రాలకు ఆదేశాలు ● ఎన్‌హెచ్ఆర్సీ పేరుతో పుట్టుకొస్తున్న నకిలీ సంస్థలపై కమిషన్ ఆగ్రహం ● వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశం ● రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని స్పష్టం చేసిన ఎన్‌హెచ్ఆర్సీ ● ప్రజల్లో గందరగోళాన్ని నివారించేందుకే ఈ నిర్ణయమని వెల్లడి

2 లో

## నేటి నుంచి వడగండ్ల వానలు..



● హెచ్చరించిన వాతావరణ శాఖ ● రుతువుల మార్పిడితో కురిసే అవకాశం

వివరాలు-3లో

# నకిలీ మానవ హక్కుల సంఘాలపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఉక్కుపాదం

● ఎన్‌హెచ్‌ఆర్‌సీ పేరుతో పుట్టుకొస్తున్న నకిలీ సంస్థలపై కమిషన్ ఆగ్రహం ● వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశం ● రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని స్పష్టం చేసిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ ● ఢిల్లీలో రిజిస్టర్ అయిన ఓ నకిలీ సంస్థపై ప్రత్యేక దృష్టి ● ప్రజల్లో గందరగోళాన్ని నివారించేందుకే ఈ నిర్ణయమని వెల్లడి ● రాష్ట్రాలకు ఆదేశాలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తమ పేరును పోలిన పేర్లతో రిజిస్టర్ అయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న నకిలీ సంస్థలు, వ్యక్తులపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఇలాంటి సంస్థలపై దేశవ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఈ మేరకు తీసుకున్న చర్యలపై రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని గురువారం స్పష్టం చేసింది. ఇటీవల తమ దృష్టికి వచ్చిన ఓ ఘటనను ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఉదహరించింది. ఢిల్లీ ప్రభుత్వంతో 2022లో 'నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)' పేరుతో ఓ ఎన్జీవో రిజిస్టర్ అయినట్లు ఫిర్యాదులు అందాయని తెలిపింది. ఆ సంస్థ తమకు నీతి ఆయోగ్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖల గుర్తింపు ఉందని ప్రచారం చేసుకుంటోందని పేర్కొంది. కర్ణాటకకు చెందిన వెంకటేశ్ అనే వ్యక్తి ఈ సంస్థకు 'స్టేట్ చైర్మన్'గా వ్యవహరిస్తున్నట్లు తేలిందని వెల్లడించింది. ఈ వ్యవహారం తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కమిషన్, దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఇలాంటి మోసపూరిత పేర్లు ప్రజలను గందరగోళానికి గురిచేస్తాయని, ఈ సంస్థలు ఎన్‌హెచ్‌ఆర్‌సీలో భాగమని లేదా తమచే గుర్తింపు పొందాయని భ్రమ కల్పిస్తున్నాయని అభిప్రాయపడింది. ఇది ప్రజల్లో కమిషన్ పట్ల నమ్మకాన్ని దెబ్బతీయడమే కాకుండా, నిధుల దుర్వినియోగానికి దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. గతంలో పలుమార్లు హెచ్చరించినా, ఉల్లంఘనలు కొనసాగుతున్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో, అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు, డీజీపీలకు నోటీసులు జారీ చేసింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ పేరును దుర్వినియోగం చేస్తున్న సంస్థలను




గుర్తించి, వాటి రిజిస్ట్రేషన్లను రద్దు చేయడంతో పాటు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రత్యేకించి, ఢిల్లీలో రిజిస్టరై కర్ణాటకలో కార్యకలాపాలు సాగిస్తున్న సదరు నకిలీ సంస్థపై తీసుకున్న చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల ఉన్నతాధికారులను ఆదేశించింది.

# మాతృభాషను పరిరక్షించాలి



● మాతృభాష భావోద్వేగాలను వ్యక్తపరచాలి ● సాంస్కృతిక కార్యక్రమాల విస్తరణతో మాతృభాష రక్షించబడుతుంది ● బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు ● మాతృభాషను విస్తరించేందుకు మేధావులు నడుం బిగించాలి ● పెద్దల సూచనలతో పిల్లలు మాతృభాషపై మక్కువ పెంచుకోవాలి ● మాతృభాష జాతి వ్యక్తిత్వాన్ని కాపాడుతుంది ● జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ కేసిరాజు రాంప్రసాద్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాతృభాషను పరిరక్షించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. భాష జీవిస్తే సంస్కృతి నిలుస్తుంది, సంస్కృతి నిలిస్తే సమాజ ఐక్యత బలపడుతుంది" అని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం రవీంద్రభారతి మినీ హాల్‌లో భాషా సాంస్కృతిక శాఖ, జాతీయ తెలుగు సారస్వత పరిషత్, ఆదిదీలా ఫౌండేషన్, తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సభ--కవి సమ్మేళనంలో డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాతృభాష మన సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక విలువలకు పునాది అని, భాషను పరిరక్షించడం ద్వారా సమాజ చారిత్రిక వారసత్వం భవిష్యత్ తరాలకు అందేలా చేయవచ్చని ఆయన సూచించారు. కుటుంబ స్థాయిలో మాతృభాషలో సంభాషణను ప్రోత్సహించడం, పిల్లలకు కథలు, సాహిత్యం పరిచయం చేయడం, స్థానిక సాంస్కృతిక సంపదను అభివృద్ధి చేయడం సమాజ బాధ్యతగా ఆయన వివరించారు. సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఎన్ బాలాచారి ప్రసంగిస్తూ భాషా అభివృద్ధిలో సాహిత్యం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. స్థానిక భాషల్లో రచన, పఠనం, కవితా వేదికలు, సాంస్కృతిక కార్యక్రమాల విస్తరణ ద్వారా భాషా చైతన్యం సమాజంలో మరింత బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రముఖ కవి రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ భాషా ప్రేమ, సాహిత్య అభిరుచి, సాంస్కృతిక అవగాహన పరస్పర సంబంధిత అంశాలుగా కొనసాగాలని ఆయన సూచించారు. మాతృభాష పరిరక్షణ అనేది మన సంస్కృతిని జాతి వ్యక్తిత్వాన్ని కాపాడుకోవడంలో కీలకమైందని మాతృభాష మన భావోద్వేగాలను వ్యక్త పరచడంలో జ్ఞానాన్ని తర్వాతరానికి అందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తుందని, యునెస్కో నివేదికలలో అంతరించిపోయే భాషలలో తెలుగు కూడా ఉండడం ఒక ప్రమాద సూచిక అని అందుకే ప్రతి ఇంట్లో కూడా తెలుగు మాట్లాడుకోవడం అలవాటుగా చేసుకోవాలని ఏ తెలుగు వాళ్ళు కలిసిన తెలుగులోనే మాట్లాడటం అనేది అలవాటు చేసుకోవాలని ఒకప్పుడు భారతదేశంలో 19,500 భాషలు ఉంటే ఈరోజు ప్రధానంగా మాట్లాడే భాషలు 121 మాత్రమే ఉన్నాయని అందులో 22 భాషలు రాజ్యాంగం గుర్తించిందని, ఈరోజుకి తెలుగు మాట్లాడే వారి సంఖ్య ప్రపంచంలో గణనీయంగా ఉన్న భవిష్యత్తులో ఇది ప్రమాద స్థితిలోకి రావచ్చని నివేదికలు ప్రతివారు అర్థం చేసుకుని ఇంటింటా తెలుగు మాట్లాడడం ప్రారంభించాలని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ అన్నారు. ప్రతినెల తెలుగు భాషకు సంబంధించిన కార్యక్రమాలు వివిధ జిల్లాలలో నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని దీనికి కవులందరూ సహకరించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కేశిరాజు రామ్ ప్రసాద్ సభాధ్యక్షునిగా వ్యవహరించగా, డాక్టర్ ఎస్. ఆదినారాయణ సమన్వయకర్తగా, బడే సాబ్ ప్రధాన నిర్వాహకుడిగా వ్యవహరించారు.

కార్యక్రమ నిర్వహణలో నిర్వాహక సంస్థల ప్రతినిధులు సమన్వయంతో పని చేయడం సభ విజయానికి దోహద పడింది. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కవి సమ్మేలనం నిర్వహణ డాక్టర్ రాధాకృష్ణ సాహితీవేత్తలు చెట్రోలు శశిబాల, కృష్ణ చంద్రవల్లి, ప్రముఖ కవి డాక్టర్ ఆదినారాయణ, ఆదిదీలా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎ.వి.ఆర్. మూర్తి, జాతీయ తెలుగు సారస్వత పరిషత్ జాయింట్ సెక్రటరీ, పాలడుగు సరోజినీదేవి, మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ (విరమణ), గంట మనోహర్ రెడ్డి, ప్రముఖ , డాక్టర్ అర్ధ చంద్రప్రకాశ్ రెడ్డి, గోల్కొండ సాహిత్య కళా సమితి అధ్యక్షులు, లక్ష్యసాధన ఫౌండేషన్ చైర్మన్ ప్రజ్ఞారాజు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గజవెల్లి సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొని కవితా పఠనాలతో సభను సమృద్ధిగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో మాతృభాషా పరిరక్షణ, సాహిత్య సేవ, సామాజిక చైతన్యం, సాంస్కృతిక విస్తరణ రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి విశిష్ట పురస్కారాలు ప్రదానం చేశారు.

డాక్టర్ చవాకుల సూర్యనరేష్ బాబు, డాక్టర్ పేరుక రాజు, చవాకుల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, ఎయ్యపు మామిడివల్లి, వనజ బాలసాని, ప్రీతాదాస్, పోలగాని భానుతేజ, రచయిత--కవి గాలిదేవర సత్యనారాయణ, కర్నాటి రఘురాములు గౌడ్, జనపాల శంకరయ్య, బి. గీత, డాక్టర్ వాసర వేణి పరశురాములు, డాక్టర్ కొలాటి చిన్న పెద్దిరాజు, వేముల వేమన, చరణ్ సాయి దాసు, కవిరత్న డాక్టర్ ఉషారాణి కోగంటి, అంబటి నివాసరావు, వీరబొమ్మ రమేష్, మహేష్ ధీర తదితరులు సత్కారం అందుకున్నారు. మాతృభాషా పరిరక్షణ, సాహిత్య చైతన్యం, సాంస్కృతిక విస్తరణ లక్ష్యాలతో నిర్వహించిన ఈ కార్యక్రమం మాతృభాష గౌరవాన్ని మరింత బలపరిచింది. సభ అంతటా భాషా ప్రేమ, సాహిత్య ప్రేరణ, సంస్కృతి పరిరక్షణ భావాలు ప్రతిధ్వనించాయి. మాతృభాషను ప్రేమించి వినియోగించే సామాజిక వాతావరణం మరింత విస్తరించాలని సభలో పిలుపునిచ్చారు.

# మావోలు జనజీవన స్రవంతిలోకి రావటమే మార్గం

● మారుతున్న పరిస్థితుల కారణంగానే జనజీవన స్రవంతిలో కలిశాం
● పార్టీకి భవిష్యత్ లేదని ఎన్నో ఏళ్ల క్రితమే అర్థమైంది ● మల్లోజుల వేణుగోపాల్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మార్చి నెలాఖరుకల్లా మావోయిస్టుల ఏరివేత లక్ష్యంలో భాగంగా భద్రతా దళాల ఆపరేషన్ చివరిదశకు చేరుకుంది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు లొంగిపోగా అనేకమంది ఎన్‌కౌంటర్లలో మరణించారు. ఇక మిగిలిన వారు కూడా అడవులు వీడి జనజీవన స్రవంతిలోకి రావడం తప్ప మరో మార్గం లేదని కేంద్రకమిటీ సభ్యునిగా పనిచేసిన మాజీ మావోయిస్టు మల్లోజుల వేణుగోపాల్ అభిప్రాయపడుతున్నారు. ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎదుట లొంగిపోయిన మల్లోజులతో మహారాష్ట్రలోని గడ్చిరౌలిలో మీడియాతో మాట్లాడారు. ఐదు దశాబ్దాల పూర్వం నేను ఉద్యమంలోకి వెళ్లాను. ఆ సమయంలో స్థానికంగా ఉన్న పరిస్థితులు ముఖ్యంగా దొరతనం అనేక గ్రామాల్లో ఉండేది. ప్రజలను అనేక రకాలుగా హింసించడం, దోపిడి చేయడం, వెట్టి లాంటి సమస్యలను రైతాంగం ఎదుర్కొంది. వీటన్నింటిపట్ల ప్రభావితమైన నేను ఉద్యమంలోకి వెళ్లాను. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మేం(మావోలు) చేపట్టే విధానాలు, తీసుకున్నటువంటి ఎత్తుగడలు లేకపోవడంతో తీవ్రంగా దెబ్బతింటూ వస్తున్నాం. చాలా కాలం క్రితమే ఈ విషయాన్ని గుర్తించాల్సింది.

కానీ మేం గుర్తించలేదు. ఇప్పటికే చాలా లేటయ్యింది. ఈ పరిస్థితుల్లోనే ఉద్యమం వీడి బయటకు వచ్చాం. పీపుల్స్వార్ నుంచి సీపీఐ మావోయిస్టు పార్టీ వరకు ఈ పరిస్థితి చివరిదశకు వచ్చేసినట్లు కనిపిస్తోంది. మావోయిస్టు పార్టీ భవిష్యత్ లేదనేది ఎన్నో ఏళ్ల క్రితమే మాకు అర్థమైంది. పార్టీలో ఉండగానే పరిస్థితులను అర్థం చేసుకుని అంచనా వేశాం. 2024 ఆగస్టులో పార్టీ పొలిటికల్ బ్యూరో ఫైనల్ చేసిన సర్క్యులర్ ఉంది. నేను మాట్లాడుతున్న ప్రతి విషయం అందులోనుంచే. మావోయిస్టు అగ్రనేత బస్వరాజు బతికి ఉండగానే ఇదంతా జరిగింది. ఆయన ఉండగానే నేను, లక్ష్మణరావు, గణపతి తదితరులం కూర్చుని విస్తృతంగా చర్చించి ఓ సర్క్యులర్ రాశాం. అది ఒక దిశ చూపేటువంటి సర్క్యులర్. దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యమ సమస్యల ఆధారంగా దీనిని రూపొందించాం. ఆయుధాలు వదిలిపెట్టాలనే నిర్ణయాన్ని2024 ఆగస్టులో సెంట్రల్ కమిటి మీటింగ్ జరిగింది. ఆయుధాలు వదిలిపెట్టి బయటకు రావాలని నిర్ణయం నేను తీసుకున్నానని కొంతమంది అంటున్నారు. అది తప్పు. 2024 నాటికి ఈ నిర్ణయం మా జనరల్ సెక్రటరీ బస్వరాజ్ తీసుకున్నారు. తనతో ఉన్నటువంటి రూపేశ్ను, మిగతా కామ్రేడ్స్ను ఆ దిశగా మార్గనిర్దేశం చేశారు. ఆ సమయంలో నేను ఒడిశాలో ఉన్నాను. అందువల్ల నాకు ఆ విషయాలు తెలియవు. ఆ తర్వాత తెలిశాయి. తాను తెలంగాణనే చూడలేదు. మీ అభివృద్ధిని చూసే కోణం ఒకటి నేను చూసేవిధానం మాత్రం మరొకటి. ప్రజల్లో ఏం మార్పులు జరిగాయి? అసమానతలు ఎంతవరకు రూపుమాపాయి? కులవివక్ష ఏరకంగా కొనసాగుతుంది? ఇలాంటి మౌలికమైన, సామాజిక సమస్యలను అర్థం చేసుకోవాలి. ఆనాటితో ఉన్నటివంటి దానితో పోల్చితే ఈనాడు ఉన్నటు వంటిది కార్పొరేటీకరణ. మార్చి 31కు అమిత్షా టార్గెట్ పెట్టుకుని వారు(భద్రతా బలగాలు) దాడులు చేస్తున్న పరిస్థితుల్లో మావోయిస్టు పార్టీకి పెద్ద ఎత్తున నష్టం జరిగింది.



ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లడం కష్టమనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇకపై కొనసాగడం చాలా కష్టం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి. లేకుంటే మరో మార్గం లేదు. తిప్పిరి తిరుపతి జనరల్ సెక్రటరీగా నియామకం అయ్యారు అనేదాంట్లో వాస్తవం లేదు. పార్టీ చెప్పింది లేదు. తాను కూడా చెప్పలేదు. ఆ విషయాన్ని మీడియానే ప్రచారం చేస్తుంది. నేనే వారిని వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలని కోరుతున్నా. బయటకు వచ్చేముందు నేను అప్పీల్ చేశా. వచ్చిన తర్వాతా కోరుతున్నా. ఇటీవల కాలంలో పోలీసులు మావోయిస్టులపై ఆపరేషన్లు ఆపేశారు. జనంలోకి రావాలని మావోలను కోరుతున్నారు. సరెండర్ చేసుకోవాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నారు. ఒక్క రాష్ట్రం రాజకీయాలంటూ ఏమీ ఉండవు. తెలంగాణలో, మహారాష్ట్రలో ఎక్కడైనా ఉండేది ప్రజలే. అందుకే వారి కోసమే పనిచేస్తుంటాం అని అన్నారు.

# బిర్యానీ మాటున భారీ స్కాం



● హైదరాబాద్ బిర్యానీ హోటళ్ల కుంభకోణం ● ఏఐతో బయటపడిన రూ. 70 వేల కోట్ల పన్ను ఎగవేత
● 60 టెరాబైట్ల డేటా విశ్లేషణలో వెలుగుచూసిన అవకతవకలు ● దేశవ్యాప్తంగా దర్యాప్తు ముమ్మరం చేసిన సీబీడీటీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భాగ్యనగరంలోని ప్రముఖ బిర్యానీ రెస్టారెంట్లు కేంద్రంగా సాగుతున్న కళ్లు చెదిరే పన్ను ఎగవేత భాగోతాన్ని ఆదాయపు పన్ను శాఖ అధికారులు బట్టబయలు చేశారు. కేవలం హైదరాబాద్‌లోని కొన్ని హోటళ్లలో మొదలైన సాధారణ తనిఖీలు, ఏకంగా దేశవ్యాప్త పన్ను కుంభకోణాన్ని వెలుగులోకి తెచ్చాయి. అత్యాధునిక సాంకేతికతను వాడుకుని సుమారు రూ. 70,000 కోట్ల మేర పన్ను ఎగ్గొట్టినట్లు ఐటీ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ భారీ స్కామ్‌ను ఛేదించడానికి ఐటీ అధికారులు మొదటిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిగ్ డేటా అనలిటిక్స్‌ను ఉపయోగించారు. దేశవ్యాప్తంగా లక్షకు పైగా రెస్టారెంట్లు ఉపయోగిస్తున్న ఒక ప్రముఖ బిల్లింగ్ సాఫ్ట్‌వేర్ సంస్థకు చెందిన 60 టెరాబైట్ల డేటాను అధికారులు విశ్లేషించారు. ఇందులో సుమారు 1.77 లక్షల రెస్టారెంట్ ఐడీల లావాదేవీలను ఏఐ సాధనాల ద్వారా స్కాన్ చేయగా, గడచిన ఆరు ఆర్థిక సంవత్సరాల్లో (2019-20 నుండి 2025-26 వరకు) జరిగిన భారీ అవకతవకలు బయటపడ్డాయి. కస్టమర్లు చెల్లించిన బిల్లులను సాఫ్ట్‌వేర్ నుండి నేరుగా 'డిలీట్' చేయడం లేదా మార్చడం ద్వారా హోటల్ నిర్వాహకులు ఆదాయాన్ని తక్కువగా చూపిస్తున్నట్లు వెల్లడైంది.

ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లోని హోటళ్లు ఈ అక్రమాల్లో కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తులో తేలింది. రెండు రాష్ట్రాల్లో కలిపి సుమారు రూ. 5,141 కోట్ల విలువైన అమ్మకాలను లెక్కల్లో చూపకుండా దాచిపెట్టారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని పిస్తా హౌస్, షాగౌస్, మెహఫిల్ వంటి ప్రముఖ బిర్యానీ చైన్ల వద్ద జరిగిన తనిఖీల్లో కీలక ఆధారాలు లభించాయి. ఒక్క తెలంగాణలోనే సుమారు రూ. 1,500 కోట్ల విలువైన బిల్లులను సిస్టమ్ నుండి తొలగించినట్లు అధికారులు గుర్తించారు. సగటున ఒక హోటల్ తన వాస్తవ అమ్మకాలను 27% వరకు తగ్గించి చూపిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నట్లు అంచనా.

హోటల్ నిర్వాహకులు ప్రధానంగా నగదు ) రూపంలో జరిగే లావాదేవీలను లక్ష్యంగా చేసుకున్నారు. కస్టమర్ల నుండి నగదు తీసుకుని బిల్లు ఇచ్చిన తర్వాత, ఆ రికార్డులను సాఫ్ట్‌వేర్ నుండి పూర్తిగా తొలగిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో రోజుల తరబడి, నెలల తరబడి జరిగిన అమ్మకాల రికార్డులను కూడా 'బల్క్ డిలీట్' ఆప్షన్ ద్వారా మాయం చేస్తున్నారు. మరికొన్ని చోట్ల రూ. 2,784 బిల్లును కేవలం రూ. 27గా మార్చిన ఘటనలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఇలా దేశవ్యాప్తంగా సుమారు రూ. 13,317 కోట్ల విలువైన బిల్లులను నేరుగా డిలీట్ చేయగా, మొత్తం మీద లెక్కల్లో చూపని టర్నోవర్ రూ. 70,000 కోట్లకు చేరుకుంది. కర్ణాటక ఈ పన్ను ఎగవేతలో మొదటి స్థానంలో ఉండగా, ఆ తర్వాతి స్థానాల్లో తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ విచారణను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ ( దేశవ్యాప్తం చేసింది. ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లగొడుతూ సాగుతున్న ఈ 'బిర్యానీ స్కాం'పై కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

## దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్న కాంగ్రెస్

**ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనలపై కిషన్ రెడ్డి ఫైర్**

హైదరాబాద్ : కేంద్ర కోల్ మైన్స్ మంత్రి కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా విమర్శలు చేశారు. దేశం గ్లోబల్ టెక్నాలజీ శక్తిగా ఎదుగుతున్న సమయంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి ఏఐ సమ్మిట్‌ను కాంగ్రెస్ కార్యకర్తలు భంగం కలిగించారని ఆయన ఆరోపించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించే వేదికగా నిలిచిన ఈ సమ్మిట్‌లో వినూత్న ఆవిష్కరణలు, గిన్నిస్ వరల్డ్ రికార్డులు వంటి అంశాలు దేశ ప్రతిష్ఠను పెంచాయని మంత్రి తెలిపారు. అయితే అదే సమయంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన పేరుతో అల్లర్లు సృష్టించారని ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు. కొందరు కార్యకర్తలు సమ్మిట్ వద్ద అర్ధనగ్నంగా నిరసన తెలపడం అంతర్జాతీయ వేదికపై దేశ ఇమేజ్‌కు భంగం కలిగించిందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విభేదాలు సహజమని, నిరసనలు అవసరమని ఆయన అంగీకరించారు. కానీ ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొన్న కార్యక్రమంలో దేశ ప్రతిష్ఠ దెబ్బతినేలా వ్యవహరించడం జాతీయ ప్రయోజనాలకు విరుద్ధమని అభిప్రాయపడ్డారు. రాజకీయ లాభాల కోసం దేశాన్ని ప్రపంచ వేదికపై చిన్నబుచ్చే చర్యలు చేయకూడదని మంత్రి స్పష్టం చేశారు. దేశాభివృద్ధిని ప్రతిబింబించే ఇటువంటి కార్యక్రమాల్లో హుందాతనం ప్రదర్శించాల్సింది పోయి, రచ్చ చేయడంపై కిషన్ రెడ్డి విస్మయం వ్యక్తం చేశారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ, దేశ గౌరవం ముడిపడి ఉన్న వేదికలను కాంగ్రెస్ ఇందుకు వాడుకోవడంపై పలువురు నిపుణులు సైతం తప్పు పడుతున్నారు.

# ఆన్‌లైన్ గేమింగ్ మాఫియా గుట్టురట్టు

● హైదరాబాద్‌లో ఏకంగా రూ.13,000 కోట్ల మోసం ● పంకజ్ కుమార్ కీలక పాత్ర పోషించినట్లు డీజీజీఐ వెల్లడి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆన్‌లైన్ గేమింగ్ అక్రమ వ్యవహారాలపై దర్యాప్తు చేపట్టిన జీఎస్టీ ఇంటెలిజెన్స్ విభాగం (డీజీజీఐ) కీలక పురోగతి సాధించింది. ఈ కేసుతో సంబంధం ఉన్న అడ్సమ్ అడ్వైజరీ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ పంకజ్ కుమార్‌ను హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు అరెస్టు చేశారు.

ఈ సంస్థ ప్రధానంగా మోసాల గుర్తింపు, కస్టమర్ వెరిఫికేషన్, డిజిటల్ కేవైసీ సేవలను అందిస్తున్నట్లు గుర్తించారు.


దర్యాప్తులో సేకరించిన ఆధారాల ప్రకారం సుమారు రూ.13,000 కోట్ల విలువైన ఒక పెద్ద సంఘటిత ఆన్‌లైన్ గేమింగ్ సిండికేట్ దేశవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఈ అక్రమ నెట్‌వర్క్‌కు అనుబంధంగా పేమెంట్ అగ్రిగేటర్లు, పేమెంట్ గేట్‌వేలు, మూడో పార్టీ టెక్నాలజీ సేవా సంస్థలు సహకరించినట్లు అధికారులు గుర్తించారు. ఆర్బీఐ నియంత్రణలో ఉన్న సంస్థల తరఫున వ్యాపారులకు, షెల్ కంపెనీలకు మోసపూరిత కేవైసీ ధృవీకరణలు చేయడంలో పంకజ్ కుమార్ కీలక పాత్ర పోషించినట్లు డీజీజీఐ వెల్లడించింది. కేవైసీ ప్రక్రియ నిర్వహించే సంస్థ డైరెక్టర్‌గా ఉన్నప్పటికీ, వినియోగదారుల యాజమాన్యం, నియంత్రణ నిర్మాణాల ఆధారంగా రిస్క్ ప్రొఫైలింగ్ చేయడంలో విఫలమయ్యారని దర్యాప్తులో తేలింది.

యూపీఐ ఇంటిగ్రేషన్ కోసం షెల్ సంస్థలను ఆన్‌బోర్డ్ చేయడంలో ఆయన సహకరించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మార్గం ద్వారా ఆన్‌లైన్ గేమింగ్ ద్వారా వచ్చిన అక్రమ డబ్బు ప్రవాహానికి వీలు కల్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమ ఆదాయంలో ఆయన కూడా లబ్ధిదారుడిగా ఉన్నట్లు వెల్లడించారు.

2025 సంవత్సరానికి భారతదేశంలోని ఆన్‌లైన్ గేమింగ్ మార్కెట్ మొత్తం విలువ సుమారు 23 బిలియన్ అమెరికన్ డాలర్లు (దాదాపు రెండు లక్షల కోట్లు)గా అంచనా. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ గేమింగ్ సిండికేట్లపై డీజీజీఐ హైదరాబాద్ విభాగం భారీ స్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు ప్రారంభించింది.

అనుబంధ ఫిన్‌టెక్ సంస్థలపై చర్యలు తీసుకోవడంతో పాటు సుమారు రూ.100 కోట్ల విలువైన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసి, కీలక మాస్టర్‌మైండ్‌లను అరెస్టు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

ఈ వ్యవహారంపై మరింత లోతైన దర్యాప్తు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.




# పంచాయతీ రాజ్‌లో పదోన్నతులు

● మంత్రి సీతక్క చొరవ ఫలితం
● సుదీర్ఘకాలం తర్వాత ఉద్యోగులకు న్యాయం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సంబంధిత శాఖ మంత్రి సీతక్క చొరవతో ఈ ప్రక్రియ వేగవంతమై, సంబంధిత ఉత్తర్వులను ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్ జారీ చేశారు. ఈ నిర్ణయం ప్రకారం, 27 మంది డిప్యూటీ సీఈఓలు సీఈఓలుగా పదోన్నతి పొందగా, 55 మంది ఎంపీడీఓలు డిప్యూటీ సీఈఓలుగా పదోన్నతి పొందారు. సుదీర్ఘకాలంగా పదోన్నతులు కోసం ఎదురుచూస్తున్న అధికారులకు ఇది ఆనందకరమైన పరిణామంగా నిలిచింది. పదోన్నతులు పొందిన అధికారులు ప్రజా భవన్‌లో మంత్రి సీతక్కను కలిసి సన్మానించారు. సుదీర్ఘకాలం తర్వాత పదోన్నతులు కల్పించినందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రికి స్వీట్లు తినిపిస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "ప్రజా ప్రభుత్వం ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వం. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు, అర్హత కలిగిన వారికి సమయానుకూలంగా పదోన్నతులు కల్పించడం మా ప్రభుత్వ ధ్యేయం" అని స్పష్టం చేశారు. శాఖ బలోపేతం కావడం ద్వారా ప్రజలకు మరింత చేరువగా, సమర్థవంతమైన సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆమె తెలిపారు. అదేవిధంగా, ఖాళీగా ఉన్న 28 ఎంపీడీఓ పోస్టుల నుంచి డిప్యూటీ సీఈఓలుగా, 15 మంది డిప్యూటీ సీఈఓల నుంచి సీఈఓలుగా పదోన్నతులు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి హామీ ఇచ్చారు. ఎంపీడీవోల నుంచి అటెండర్ ల వరకు ఖాళీగా ఉన్న అన్ని పోస్టుల్లో దశలవారీగా పదోన్నతులు కల్పిస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో మొదటిసారిగా అత్యధిక స్థాయిలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పదోన్నతులు కల్పించడం ద్వారా శాఖను బలోపేతం చేసినట్టు మంత్రి పేర్కొన్నారు. ఈ చర్యలతో గ్రామీణ స్థాయిలో పరిపాలన మరింత మెరుగుపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ రావు, సీఈఓ, డిప్యూటీ సీఈఓ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొంపల్లి నర్సింహులు, ఎంపీడీఓ అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కేంద్రం కృషి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. స్వతంత్రం రాకమునుపే చారిత్రక ప్రాధాన్యం కలిగిన బొల్లారం రైల్వే స్టేషన్ దేశవ్యాప్తంగా ఆర్మీలో పనిచేసే సైనికులకు ప్రధాన రాకపోకల కేంద్రంగా ఉండేదని అన్నారు ప్రాచీన చరిత్ర కలిగిన ఈ స్టేషన్ ప్రస్తుతం కనీస సౌకర్యాలకు కూడా నోచుకోకపోవడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికులకు షెల్టర్ షెడ్లు లేకపోవడం, తాగునీటి సౌకర్యం, కూర్చునే బెంచీలు, శుచిత వంటి అంశాల్లో తీవ్ర లోపాలు ఉన్నాయన్నారు. బొల్లారం రైల్వే స్టేషన్‌ను "అమృత్ స్టేషన్" తరహాలో అభివృద్ధి చేసి, మోడల్ రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్దాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో తక్షణమే మౌలిక వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, కాచిగూడ రైల్వే స్టేషన్ ,ప్రధాన స్టేషన్లు అధిక రద్దీతో కంజెక్షన్‌కు గురవుతున్నాయన్నారు. నగరంలో రైళ్లను బయట నిలిపేందుకు తగిన స్థలం లేకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. రైల్వే రద్దీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయ టెర్మినల్స్ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద సుమారు రూ.450 కోట్ల వ్యయంతో రైల్వే టెర్మినల్ నిర్మాణం చేపట్టాం అని అన్నారు. అదే తరహాలో ఉత్తర హైదరాబాద్‌కు గుండెకాయలాంటిదైన బొల్లారం రైల్వే స్టేషన్‌ను కూడా టెర్మినల్‌గా అభివృద్ధి చేయాలని సంకల్పం అని అన్నారు. పెద్ద ఎత్తున రైళ్లను నగరంలోకి ప్రవేశించకుండా నిలిపేందుకు బొల్లారం అనువైన ప్రాంతం అని అన్నారు. స్థానిక ప్రజల డిమాండ్ మేరకు నిజాంబాద్ -- తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు బొల్లారం స్టేషన్‌లో ఆగేందుకు అనుమతి కల్పించినట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని ఎక్స్‌ప్రెస్ ప్యాసింజర్ రైళ్ల స్టాపేజీల కోసం కృషి చేస్తాం, రైల్వే గేట్లు లేని ప్రదేశాల్లో రైల్వే అండర్‌పాస్‌లు నిర్మించేందుకు ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. మొత్తం 22 బ్రిడ్జీలు నిర్మించేందుకు రూపకల్పన సిద్ధం చేశాం, ప్రజల భద్రత, ట్రాఫిక్ సమస్యల నివారణ, వేగవంతమైన రవాణా కోసం ఈ ప్రాజెక్టులు కీలకం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరియు రైల్వే శాఖలతో సమన్వయం చేసి బొల్లారం రైల్వే స్టేషన్‌ను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయి ఆధునీకరణ చర్యలు చేపడతాం అని తెలిపారు.

# జనసేనలో చేరికలు

● జనసేన పార్టీలోకి గద్వాల్ జిల్లా నుండి వలసలు ● ఉద్యమకారుడు తుమ్మల రవి కుమార్ బీఆర్ఎస్, కాంగ్రెస్ నుండి యువకులు చేరిక




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జనసేన పార్టీ కార్యాలయంలో గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం నుండి ఘనంగా జనసేన పార్టీలో చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమం తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కో- ఆర్డినేటర్ మమ్మారెడ్డి ప్రేమకుమార్ చేతుల మీదుగా రాష్ట్ర నాయకురాలు మండపాక కావ్య, నియోజకవర్గం నాయకులు మహేష్ నాయుడు, బోయ జమ్మన్న ఆధ్వర్యంలో జరిగింది. టిఆర్ఎస్ ఉద్యమకారుడు తుమ్మల రవికుమార్, ప్రకాష్ గౌడ్, ఎస్. రాజేష్, కె.వర్మ చారి, ఎస్. మురారి, కె.సోమేశ్, పవన్, బాలు, లాల్ నాయుడు, బి.చిన్న మద్దిలేటి, భాస్కర్ నాయుడు, జగన్, జన్మేశ్, నరసింహ, నరేష్, తిరుపాల్ గౌడ్, రామకృష్ణ, సంజు రెడ్డి, యాసిన్, తదితరులు జనసేన అధినేత మరియు ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాల పట్ల నమ్మకంతో పార్టీ కండువాలు కప్పుకొని జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు యడమ రాజేష్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అడ్హాక్ కమిటీ సభ్యులు కొల్లా శంకర్, స్టూడెంట్ వింగ్ అడక్ కమిటీ సభ్యులు సూర్య తోరం, మహేష్, బాడిత పవన్, రత్న సాయి, శ్రీనివాస్, జన సైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# హైదరాబాద్‌లో ఏఐ వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం

● జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలి ● భారత్ నాయకత్వం వహించాలి
● ఏఐతో భారత్ మరింత ప్రతిష్ట పెరుగుతుంది ● ఏఐ సమ్మిట్‌లో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు.
ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు.
దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణకు రూ. 387.53 కోట్లు విడుదల

● మూడో విడతగా 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసిన కేంద్రం
● ఇంకా కేంద్ర వద్ద పెండింగ్‌లో రూ. 2000 కోట్లు ● పెండింగ్ నిధులను త్వరిత గతిన విడుదల చేయాలి ● అప్పుడే అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతాయి ● మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః గ్రామ పంచాయతీల ఎన్నికలు పూర్తవడంతో, 15వ ఆర్థిక సంఘానికి సంబంధించిన పెండింగ్ నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఈ క్రమంలో మూడో విడతగా తెలంగాణ రాష్ట్రానికి రూ. 387.53 కోట్లను విడుదల చేసింది. దీంతో ఇప్పటివరకు రాష్ట్రానికి మొత్తం రూ. 1034.42 కోట్ల నిధులు అందాయి. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగేందుకు ఈ నిధులు కీలకంగా ఉపయోగపడనున్నాయి. ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, అంతర్గత రహదారుల మరమ్మతులు వంటి పనులకు ఈ నిధులను వినియోగిస్తారు. అయితే, తెలంగాణకు ఇంకా సుమారు రూ. 2000 కోట్ల మేర కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ నిధుల ఆలస్యం వల్ల కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రభావితమవుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగాలంటే నిధుల సమయానుకూల విడుదల అత్యంత అవసరమని ఆమె స్పష్టం చేశారు. ఇప్పటివరకు విడుదలైన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని, ముఖ్యంగా పెండింగ్ బిల్లుల చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని, అలాగే గ్రామాల్లో ప్రాధాన్యత కలిగిన మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, పారదర్శకతతో నిధుల వినియోగం, ప్రజలకు ప్రత్యక్ష లాభం చేకూరే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి సీతక్క మరోసారి పునరుద్ఘాటించారు.

# డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

● 'తెలంగాణ రైజింగ్'లో ట్రాన్స్ ఫార్మేషన్ టూల్‌గా టెక్నాలజీ ● కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ సామాన్యుడికి చేరువ చేయాలన్నదే మా తపన
● 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ను సామాన్యుడికి చేరువ చేసి... డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్య సాధనలో టెక్నాలజీని కేవలం ఓ సాఫ్ట్వేర్ గా మాత్రమే కాకుండా... ఓ ట్రాన్స్ ఫార్మేషన్ టూల్ గా మార్చుకుంటున్నామన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రణాళికలను న్యూఢిల్లీ భారత్ మండపంలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా శుక్రవారం 'ఏజెంట్స్ ఆఫ్ ఛేంజ్; ఏఐ ఫర్ గవర్నమెంట్ సర్వీసెస్ అండ్ క్లైమేట్ రెసిలియెన్స్' అంశంపై నిర్వహించిన ప్రత్యేక చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పౌర సేవలకు టెక్నాలజీని అనుసంధానం చేసి... ప్రభుత్వానికి, పౌరులకు మధ్య ఉండే దూరాన్ని తగ్గించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఐకం(ఇు×ఖాావీ), ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్చేంజ్, భూ భారతి లాంటి విప్లవాత్మక సంస్కరణలు డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణ బ్రాండ్ ను సుస్థిరం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతిక ఫలాలను కేవలం ఓ ప్రాంతానికో లేదా వర్గానికో పరిమితం చేయకుండా అందరికీ చేరువ చేసేలా 'ఏజెంటిక్ ఏఐ' వినియోగంపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. టెక్నాలజీని కేవలం గవర్నెన్స్ కు మాత్రమే పరిమితం చేయకుండా వ్యవసాయం, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, సుస్థిర నగరాల అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ, డిజాస్టర్ మేనేజ్ మెంట్ తదితర రంగాలకూ విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.




## నేటి నుంచి వడగండ్ల వానలు..

● హెచ్చరించిన వాతావరణ శాఖ
● రుతువుల మార్పిడితో కురిసే అవకాశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో మూడ్రోజులపాటు పలు ప్రాంతాల్లో వడగండ్ల వర్షం కురిసే అవకాశాలున్నట్టు వాతావరణ శాఖ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. మారిన వాతావరణ పరిస్థితు ల కారణంగా ఈ నెల 21 నుంచి 24 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కు రిసే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది. 22న ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లా ల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలిపింది. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినా ఉరుములు, మెరుపులతో గాలివానలు బీభత్సం సృష్టించే అవకాశాలున్నట్టు తె లిపింది. హైదరాబాద్‌లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని, నె లాఖరు వరకు వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను గమనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది.

# రైతన్నకోసం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్

● ఆన్‌లైన్‌లో యూరియాకు సంబంధించిన సమాచారం బుక్ చేసుకుంటే 2 రోజుల్లోనే రానున్న యూరియా

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గత ఖరీఫ్ సీజన్లో యూరియా కోసం తెలంగాణ రైతాంగం అష్టకష్టాలు పడింది. ప్రతి రోజూ వార్తా పత్రికల్లో యూరియాపైనా కథనాలే. యూరియా గోదాముల వద్ద గొడవలు, రైతులపై పోలీసుల కఠిన వైఖరి వంటి వాటిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. రబీ సీజన్ అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ శాఖ ముందు జాగ్రత్త వహించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు సులువుగా ఉండేలా ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ను తీసుకువచ్చింది. దీని ద్వారా రైతులు సులభంగా యూరియాను బుక్ చేసుకోవచ్చు.
బుకింగ్ ప్రాసెస్ను ఇలా తెలుసుకోండి :
ముందుగా గూగుల్ ప్లే స్టోర్లో "ఫెర్టిలైజర్ " లేదా "ఫెర్టిఐజర్ బుకింగ్ యాప్ " అని ఎంటర్ చేయాలి. యాప్‌ను ఓపెన్ చేసిన తర్వాత రైతులు తమ పూర్తి వివరాలతో ముందుగా లాగిన్ కావాలి. భూమి ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం నంబర్, భూమిలేని లేదా కౌలు రైతులు తమ ఆధార్ నంబర్‌ను ఉపయోగించి నమోదు కావాలి. వివరాలు నమోదు చేసిన వెంటనే రైతు మొబైల్ ఫోన్కు ఓటీపీ(వన్ టైమ్ పాస్వర్డ్) వస్తుంది. తర్వాత సీజన్ ఏదో ఎంపిక చెయ్యాలి. అంటే ఖరీఫ్, రబీలలో ఇప్పుడు యాసంగి అంటే రబీ సీజన్ అని తెలుసుకుని ఎంచుకోవాలి. తర్వాత జిల్లా, పంట వివరాలు ఎంచుకోవాలి. ఆ ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ పద్ధతి సులభంగా ఉండటంతో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన అవసరం లేదు.
ఆన్లైన్లో చెల్లింపులు లేవు :
అనంతరం సమీప డీలర్ల దగ్గర ఎంత స్టాక్ ఉందో మీకు స్క్రీన్పైన కనిపిస్తుంది. మీ అర్హత ఆధారంగా యూరియా బస్తాల సంఖ్య ఎంటర్ చేసి బుకింగ్ చేసుకోవచ్చు. తర్వాత బుకింగ్ ఐడీ నంబర్ వస్తుంది. బుకింగ్ తర్వాత 24 నుంచి 48 గంటల్లో డీలర్ దగ్గరకు వెళ్లి యూరియా బ్యాగులు తీసుకోండి. లేటైతే బుకింగ్ క్యాన్సిల్ అయ్యే అవకాశం కూడా ఉంది. డబ్బులు ఎలా చెల్లించాలనే సందేహం ఉండోచ్చు. ప్రస్తుతం ఆన్‌లైన్లో మాత్రం చెల్లింపు లేదు. డీలర్ దగ్గరకు వెళ్లినప్పుడు క్యాష్ లేదా యూపీఐతో చెల్లించండి. సబ్సిడీ ధరకే యూరియా పొందండి.
భూమి ఉన్న సదరు జిల్లాలోనే బుకింగ్ :



ఈ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలనుకునే రైతులు తప్పనిసరిగా తమ సాగు భూమి ఉన్న జిల్లా నుంచే బుకింగ్ చేయాలి. ఒకసారి యూరియాను పొందిన రైతుకు మరోసారి బుకింగ్ చేసుకునే అవకాశం మళ్లీ 15 రోజుల తర్వాతే లభిస్తుంది. బుక్ చేసుకున్న అనంతరం 48 గంటల్లోపు యూరియా బస్తాలను తీసుకోవాలి. నిర్ణీత సమయంలో తీసుకోకపోతే ఆ రైతు పేరు యూరియా లబ్ధిదారుల జాబితా నుంచి తొలగిస్తారు. అప్పుడు మళ్లీ కొత్తగా బుకింగ్ చేసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది.
సాయం చేయడానికి ఏఈఓలు :
కొంతమంది రైతులు అనివార్య కారణాల వల్ల తమ ఫోన్ నంబర్ మారిన సందర్భాల్లో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. అలాంటి వారు తమ కొత్త మొబైల్ నంబర్‌తో సమీప ఏఈఓలు వద్దకు వెళ్లి వివరాలను మార్చుకుంటే సరిపోతుంది. గ్రామాల్లో ఏఈఓలు ఇప్పటికే ఇంటింటికి వెళ్లి రైతులకు బుకింగ్ యాప్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో రైతులు టెక్నాలజీని సులభంగా వినియోగించే అవకాశం ఉంది. అయితే ఇక్కడ ఒక సమస్య ఉత్పన్నమవుతోంది. స్మార్ట్ ఫోన్లు లేని వారికి పెద్ద చిక్కు వచ్చి పడుతుంది. ఈ యూరియా విషయంలో మాత్రం రైతులకు చాలా ఇబ్బందులు వచ్చాయి.

## నన్ను రాజ్యసభకు పంపండి

● ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి ● ఏ.ఐ.సి.సి. చీఫ్ మల్లికార్జున ఖర్గేతో చిన్నారెడ్డి భేటీ

న్యూఢిల్లీ : ఏఐసిసి చీఫ్, రాజ్యసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున ఖర్గేతో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి భేటీ అయ్యారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ఇందిరా భవన్ లో జరిగిన ఈ భేటీలో ఖర్గేకు పూల బొకే ఇచ్చి తెలంగాణ రాష్ట్ర తాజా రాజకీయ పరిస్థితులను చిన్నారెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ 70 శాతం స్థానాలను, మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలను కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని కొనసాగించిందని, రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో, ఇతర ఏ ఎన్నికలు వచ్చిన కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతామని ఖర్గేకు చిన్నారెడ్డి వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు సమిష్టిగా చేస్తున్న కృషిని మల్లికార్జున్ ఖర్గే అభినందించారని చిన్నారెడ్డి తెలిపారు. రెండేళ్ల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వనపర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ బీ ఫారంను తాను వెనక్కి ఇచ్చే సమయంలో తనను రాజ్యసభ సభ్యునిగా అవకాశం ఇస్తామని అధిష్టానం హామీనిచ్చిన విషయాన్ని చిన్నారెడ్డి ఏఐసీసీ చీఫ్ ఖర్గే దృష్టికి తెచ్చారు. తనకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఖర్గేను చిన్నారెడ్డి కోరారు.


**తెలంగాణ ప్రభుత్వం**
రహదారులు మరియు భవనముల శాఖ
**టెండరు ప్రకటన**
**నిట్ నెం. 98-100/OR/ER/AM/2Works/DB/HD/EE/R&B/KMR/2025-26, తేది: 17-02-2026**
2025-26 సంవత్సరానికి AM/ER/OR గ్రాంట్‌లో (2) పనుల కోసం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) విభాగం కామారెడ్డి టెండర్లను ఆహ్వానిస్తోంది. మొత్తం ఖర్చు రూ.14.2 లక్షలు. టెండర్లు 18.02.2026 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఈ-మార్కెట్ ప్లేస్ అంటే https:///tenders.telangana.gov.in నుండి టెండర్ షెడ్యూల్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ 21.02.2026 మ॥ 12.30 గంటలకు లేదా అంతకు ముందు. మరిన్ని వివరాలకు https://tenders.telangana.gov.in వద్ద చూడండి.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్&బి) డివిజన్, కామారెడ్డి
DIPR.RO.No.15697-PP/CL/Advt/1/2025-26 , Dt: 20-02-2026

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, అమీన్‌పూర్ సర్కిల్-47, శేరిలింగంపల్లి జోన్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన
**నిట్ నెం.Engg-09/CMC/AMPR-C-47/2025-26, తేది: 20-02-2026**
**పని పేరు:** 3 సిసి రోడ్లు మరియు బిటి రోడ్ల నిర్వహణ **అంచనా వ్యయం : 26.50 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 22-02-2026 ఉ॥ 10.30 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 25-02-2026 మ॥ 3.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అమీన్‌పూర్ సర్కిల్ - 47, ఫోన్ నెం. 7337557234. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అమీన్‌పూర్ సర్కిల్-47, శేరిలింగంపల్లి జోన్, GHMC
DIPR.RO.No.15703-PP/CL/Advt/1/2025-26 , Dt: 20-02-2026

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
సూపరింటెండింగ్ ఇంజనీర్-M, MMC(HQ) తార్నాక
టెండరు ప్రకటన
**నిట్ నెం.02/SE/MMC(HQ)/DEE-II/K3/2025-26, తేది: 19-02-2026**
**పని పేరు:** తార్నాకలోని హుడా కాంప్లెక్స్‌లోని అదనపు కమిషనర్ (MUL) జోన్ కార్యాలయంలో ప్రాజెక్టులు, SNDP, QC, నిర్వహణ, SWM విభాగం (దశ-1) కోసం గోద్రేజ్ ఫర్నిచర్ అందించడం. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 90.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 21-02-2026 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం:** 28-02-2026 మ॥ 3.00 గం॥లకు. **టెక్నికల్ బిడ్ తెరచు తేది మరియు సమయం:** 28-02-2026 మ॥ 3.30 గం॥లకు. **ప్రైస్ బిడ్ తెరచు తేది మరియు సమయం:** 28-02-2026 మ॥ 3.45 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** SE-M, MMC, GHMC, (HQ) తార్నాక, సెల్ నెం. 8790374055. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్-M (HQ) మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్, తార్నక
DIPR.RO.No.15719-PP/CL/Advt/1/2025-26 , Dt: 20-02-2026


## కల్పవృక్ష వాహనంపై శ్రీ వేంకటేశ్వర స్వామి



హైదరాబాద్ః జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన శుక్రవారం ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు కల్పవృక్ష వాహనంపై ఉదయం 8 గంటలకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.
వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.
కల్పవృక్ష వాహనం -- ఐహిక ఫల ప్రాప్తి :క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టు నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించి నాలుగో రోజు ఉదయం తిరుమాడ వీధులలో భక్తులకు తనివితీరా దర్శనమిస్తాడు శ్రీనివాసుడు. కాగా సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుంది.

## టోల్‌ప్లాజాల్లో నగదు చెల్లింపులు నిలిపివేత..

● డిజిటల్ పేమెంట్లకే అనుమతి
● ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

హైదరాబాద్ : కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. టోల్‌ప్లాజాల్లో నగదు చెల్లింపులు నిలిపివేసింది. ఇకనుంచి అన్నీ డిజిటల్ పేమెంట్సే ఉండాలని ఆదేశించింది. వచ్చే ఏప్రిల్ 1ర నుంచి దీనిని పక్కాగా అమలు చేయాలని కేంద్ర రవాణా శాఖ ఆదేశాలు జారీ చేసింది. టోల్‌ప్లాజాల వద్ద రద్దీని తగ్గించడం, ప్రయాణ సమయాన్ని ఆదాచేయడం, రుసుముల వసూళ్లలో పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఫాస్టాగ్ ద్వారా టోల్‌ప్లాజా నుంచి వాహనాలు వెళ్తున్నప్పటికీ కొన్ని వాహనాలు అప్పటికప్పుడు నగదు చెల్లించి వెళ్తున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి పూర్తిస్థాయిలో నగదు రహిత చెల్లింపులతోనే టోల్‌ప్లాజాలు నడవనున్నాయి. గడువు సమీపిస్తుండటంతో డిజిటల్ చెల్లింపులకు మారేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని వాహనదారులకు అధికారులు సలహాలు ఇస్తున్నారు. ఫాస్టాగ్ లేదా యూపీఐ చెల్లింపుల విధానం వల్ల ప్రయాణాలు వేగవంతమవుతాయి, ఇంధనం ఆదా అవుతుంది. పారదర్శకత వస్తుంది. చిల్లర లేదా రశీదుల కోసం వేచి ఉండవలసిన అవసరం ఉండదని చెబుతున్నారు.

## సీఎం కప్ - 2025 సెకండ్ ఎడిషన్ ప్రారంభం

ఆరంభించిన మంత్రి వాకిటి శ్రీహరి




హైదరాబాద్ః గచ్చిబౌలి స్టేడియంలో అట్టహాసంగా సీఎం కప్ 2025 సెకండ్ ఎడిషన్ ప్రారంభమైంది. ఈ వేడుకలను మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి ప్రారంభించారు.
ఈసందర్భంగా పాల్గొన్న తెలంగాణలోని 33 జిల్లాల నుంచి వివిధ స్కూల్స్, కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థుల మార్చ్ తో గౌరవ వందనం మంత్రి వాకిటి శ్రీహరి స్వీకరించారు ఈ కార్యక్రమంలో లేజర్ షో, శివమణి ప్రదర్శన ఆకట్టుకుంది. మంత్రి వాకిటి శ్రీహరిమాట్లాడుఎతూ రాష్ట్రాన్ని క్రీడల్లో అగ్రగామిగా నిలుపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చారు. ఆటల్లో క్రమశిక్షణ ఉంటేనే విజయం సాధ్యం అంతర్జాతీయ పోటీల్లో క్రమశిక్షణ లేకపోవడం వల్లనే విజయాలు సాధించలేకపోతున్నాం అన్నారు.
క్రీడల్లో స్వార్థం, నైపుణ్యం ఉంటేనే రాణిస్తాం బాల్యంలో ఒక లక్ష్యం పెట్టుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుంది ప్రతి క్రీడాకారుడు ఆటల మీద దృష్టి సారించాలి ఆడాలనే కసి ఉంటేనే దేశం తరపున ఆడే అవకాశం వస్తుంది ఆటలో లీనమై, అదే ప్రపంచం అనుకోని ముందుకు నడవండి అప్పుడే జీవితం బాగుటుంది గత ప్రభుత్వాలు ఆటలను పట్టించుకోలేదు. తెలంగాణ అంతటా క్రీడా స్ఫూర్తి నింపాలని ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు మంత్రి.ఆటలను టైం పాస్ గా కాకుండా విజయం సాధించే దిశగా అడుగులు వేయండి దేశం, రాష్ట్రం తరుపున ఆడాలనే స్ఫూర్తి ఉండాలని హితవుపలికారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం




● ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు.. ప్రత్యేక శిక్షణకు చర్యలు
● కానిస్టేబుల్ సౌమ్య బలిదానం వృథా పోనివ్వం
● డ్రగ్స్ కట్టడికి అంకితభావంతో పని చేస్తున్న అధికారులకు అభినందనలు
● ఎక్సైజ్ అధికారుల డైరీ ఆవిష్కరణలో మంత్రి జూపల్లి కృష్ణారావు

తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః: మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను శుక్రవారం రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు కోరల్లో చిక్కి ఎంతోమంది యువత భవిష్యత్తు నాశనమవుతోంది.. ఎన్నో కుటుంబాలు చితికిపోతున్నాయి. తలిదండ్రుల ఆశలు అడియాశలవుతున్నాయి. ఇలాంటి అరాచక శక్తులను సమాజం నుంచి ఏరిపారేయాలి. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే మన లక్ష్యం కావాలి అని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉంది. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తాం అని జూపల్లి ప్రకటించారు.
అక్రమ మద్యం నియంత్రణ, మాదక ద్రవ్యాల నిర్మూలనకు అంకితభావంతో పని చేస్తున్న అధికారులను ఈ సందర్భంగా మంత్రి జూపల్లి అభినందించారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల కట్టడికి అధికారులు తమ శక్తివంచన లేకుండా కృషి చేయాలని, ఈ పోరాటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అధికారుల వెంటే ఉంటుందని, అవసరమైన వనరులు కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తన సహాయ సాకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు.
ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ (జుఅటశీతీఖివఎవత్ ) జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.


**AU SMALL FINANCE BANK**
**Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001. www.aubank.in**

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **23 March 2026 between 11:00 AM – 3:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**Auction Branch Details**

VIKARABAD -2566000618244 2566001247054 2566000730862|VEMULAWADA -2566000736501 2566000606416 2566000729035 2566000702715 2566000700219 2566000727798 2566000731090|PARKAL -2566000651120 2566001067102 2566001303209 2566000659685 2566001321735 2566001334490 2566000712316 2566000691054 2566000646440 2566000586282 2566000650182|HUZURABAD -2566000651710 2566000607755 2566000654905 2566000667590 2566000624872 2566000673608|JOGIPET -2566001626911 2566000699729 2566000710940 2566000732678|MANTHANI -2566001223929|GHANPUR -2566001137391 2566000670304|HANAMKONDA - WARANGAL -2566000672680 2566000714453 2566001099091 2566001683142|MAHABUBABAD -2566000680705 2566000642777 2566000707076 2566000628915 2566000981298 2566001696187 2566001116371 2566000643745|KORUTLA -2566000608463 2566001048108 2566001316715 2566000702455|VANASTHALIPURAM -2566000691944|ZAHEERABAD -2566000637047|PEDDAPALLE -2566000608783 2566000668978 2566000662829 2566000718185 2566001095688|MIRIYALGUDA -2566000648416|KAMAREDDY -2566000669776 2566001549885 2566000641899|BHUPALPALLY -2566000603012 2566000700709 2566000607465|JAGTIAL -2566000690675 2566001305875 2566000708725|ACHAMPET -2566000712416|SURYAPET -2566000919107 2566000601595|BANSWADA -2566000666982|SATHUPALLI -2566000639644 2566000735733|SIDDIPET -2566000684457 2566000601625|GAJWEL -2566000674736|WARANGAL - HANAMKONDA -2566000705220|HYDERABAD-BANJARA HILLS -2566000705460|JANGAON -2566000608033 2566001191577 2566001360780|NARAYANAPET -2566001653589|GADWAL -2566000661151|MEDAK -2566000633435|KODAD -2566000621177|NAGARKURNOOL -2566001684980 2566001682694|KODANGAL -2566000647498|KONDAMALLEPALLI -2566000637647|THORRUR -2566000688860|NALGONDA -2566001682234|WANAPARTHY -2566000609761

**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.
Sd/-
Manager
AU Small Finance Bank Limited

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## ఉచితాలతో రాష్ట్రాలు కుప్పకూలుతున్నాయా?

సుప్రీంకోర్టు ఇటీవల తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారిస్తూ దేశంలోని 'ఉచితాల సంస్కృతి' పై చేసిన ఘాటు విమర్శలు అత్యంత చర్చనీయాంశంగా మారాయి. ఓట్ల కోసం రాజకీయ పార్టీలు గుప్పించే ఉచిత హామీలు దేశాభివృద్ధికి ఏ విధంగా గొడ్డలిపెట్టుగా మారుతున్నాయో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎండగట్టింది. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారుల సొమ్మును మౌలిక వసతుల కల్పనకు కాకుండా, ఎన్నికల తాయిలాలకు ఖర్చు చేయడం వల్ల ఆర్థిక స్థిరత్వం దెబ్బతింటుందని న్యాయస్థానం హెచ్చరించింది. అసలైన అవసరార్థులకు, చెల్లించే స్తోమత ఉన్నవారికి మధ్య వ్యత్యాసం చూపకుండా అందరికీ ఉచితాలు పంచడం పట్ల కోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని కేవలం ఉద్యోగుల జీతాలకు, ఉచిత పథకాలకు మాత్రమే పరిమితం చేస్తున్నాయని, దీనివల్ల అభివృద్ధి పనులకు నిధులు కరువవుతున్నాయని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి దీర్ఘకాలిక ప్రయోజనాలను పక్కన పెట్టి, కేవలం ఎన్నికల సమయంలో స్కూటర్లు, ఆభరణాలు, నగదు బదిలీలు వంటివి చేపట్టడం దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమేనని కోర్టు వ్యాఖ్యానించింది. ఆదాయ మిగులు ఉన్నా లేకపోయినా, ప్రజాధనాన్ని మౌలిక సదుపాయాల కల్పనకే ప్రాధాన్యతగా వాడాలని, అది ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత అని న్యాయమూర్తులు స్పష్టం చేశారు.

విద్యుత్ రంగంలో తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రస్తావిస్తూ, విద్యుత్ చట్ట సవరణల ప్రకారం టారిఫ్‌లు వాస్తవ ఖర్చులకు అనుగుణంగా ఉండాలని కోర్టు గుర్తుచేసింది. ఏదైనా ఉచితంగా ఇవ్వాలనుకుంటే దానికి తగిన ఆదాయ వనరులను ప్రభుత్వం ముందుగానే చూపాలని, పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఒకరి దగ్గర తీసి మరొకరికి పంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. క్రమశిక్షణ లేని ఇటువంటి ఆర్థిక నిర్ణయాల వల్ల రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి, చివరకు దేశ ఆర్థిక వ్యవస్థనే ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉందని హెచ్చరించింది.సుప్రీంకోర్టు తన విశ్లేషణలో భాగంగా దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న ఈ ఉచితాల సంస్కృతి కేవలం ఒక రాష్ట్రానికో లేదా ఒక ప్రాంతానికో పరిమితం కాలేదని, ఇది ఒక ప్రమాదకరమైన ధోరణిగా మారుతోందని పేర్కొంది. తమిళనాడు, పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో ఆదాయ లోటు ఉన్నప్పటికీ, కేవలం రాజకీయ లబ్ధి కోసం నగదు బదిలీలు, ఉచిత పథకాలు ప్రకటించడం పట్ల ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ప్రభుత్వాలు ప్రజల నుంచి పన్నుల రూపంలో సేకరిస్తున్న సొమ్మును కేవలం ఉద్యోగుల జీతాలకు, ఉచిత తాయిలాలకు మాత్రమే పరిమితం చేస్తే, ఇక దేశాభివృద్ధికి నిధులు ఎక్కడి నుంచి వస్తాయని న్యాయమూర్తులు ప్రశ్నించారు. అభివృద్ధి పనులకు నిధులు లేని స్థితికి చేరుకోవడం అత్యంత ఆందోళనకరమని కోర్టు వ్యాఖ్యానించింది.ముఖ్యంగా విద్యుత్ రంగంలో అమలు చేస్తున్న సబ్సిడీల వల్ల విద్యుత్ పంపిణీ సంస్థలు భారీ నష్టాల్లో కూరుకుపోతున్నాయని, ఇది వ్యవస్థాగత కుప్పకూల్చుకు దారితీస్తుందని హెచ్చరించింది. 2024 నాటి విద్యుత్ సవరణ చట్టం ప్రకారం విద్యుత్ ఛార్జీలు ఖర్చుకు అనుగుణంగా ఉండాలని, ఆదాయ లోటును నిర్ణీత కాలపరిమితిలోపు భర్తీ చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక సంక్షేమం పేరుతో ఈ నిబంధనలను అతిక్రమించడం సరైనది కాదని కోర్టు స్పష్టం చేసింది. ఏదైనా సేవను పొందినప్పుడు దానికి తగిన మూల్యాన్ని చెల్లించడం అనేది ప్రాథమిక సూత్రమని, ఈ సూత్రాన్ని విస్మరించడం వల్ల ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతింటుందని ధర్మాసనం గుర్తుచేసింది. సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో, ప్రభుత్వం కేవలం ఉచిత పథకాలకే పరిమితం కాకుండా నిజమైన సంక్షేమం, అంటే ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాలు, ఆర్థిక పురోగతిపై ఎలా దృష్టి సారించాలో ఇక్కడ వివరించబడింది:

ప్రజా సంక్షేమం అంటే కేవలం ప్రజల చేతుల్లో నగదు పెట్టడం లేదా ఉచిత వస్తువులను పంపిణీ చేయడం మాత్రమే కాదు, వారిని ఆర్థికంగా స్వయంసమృద్ధులను చేయడం. ప్రభుత్వం తన వనరులను ఉచితాల కోసం వెచ్చించే బదులు, పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణాన్ని సృష్టించడంపై దృష్టి పెట్టాలి. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు శిక్షణ ఇచ్చి, వారిని ప్రపంచ స్థాయి ఉద్యోగాలకు సిద్ధం చేయాలి. ఉపాధి కల్పన అనేది ఒక వ్యక్తికి కేవలం ఆదాయాన్నే కాకుండా, సమాజంలో గౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. పరిశ్రమలు, స్టార్టప్‌లు, చిన్న తరహా పరిశ్రమలకు రాయితీలు ఇవ్వడం ద్వారా మరిన్ని ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి, తద్వారా దేశం ఉత్పాదక శక్తిగా మారుతుంది.దేశ ఆర్థిక వ్యవస్థకు మౌలిక సదుపాయాలే వెన్నెముక వంటివి. ప్రభుత్వం రోడ్లు, రైల్వేలు, ఓడరేవులు, గ్రిడ్ వ్యవస్థలు, సాగునీటి ప్రాజెక్టుల వంటి వాటిపై భారీగా పెట్టుబడులు పెట్టాలి. మెరుగైన రవాణా సౌకర్యాలు ఉంటే వస్తువుల రవాణా ఖర్చు తగ్గి, ఎగుమతులు పెరుగుతాయి, ఇది నేరుగా జీడీపీ వృద్ధికి తోడ్పడుతుంది. మౌలిక వసతుల కల్పనలో భాగంగా జరిగే నిర్మాణ పనుల వల్ల లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుంది. ఉచిత పథకాలకు ఖర్చు చేసే నిధులను ఆసుపత్రులు, పాఠశాలల నిర్మాణానికి, నాణ్యమైన విద్యుత్ సరఫరాకు మళ్లించినప్పుడు, అది సమాజంలో దీర్ఘకాలిక మార్పుకు దారితీస్తుంది. సంపదను సృష్టించే ఆస్తులను నిర్మించడం ద్వారానే భవిష్యత్తు తరాలకు మనం భద్రతను ఇవ్వగలం.

ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే ద్రవ్య క్రమశిక్షణ చాలా ముఖ్యం. అప్పులు చేసి ఉచితాలు పంచడం వల్ల రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీసే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఉత్పాదక రంగాల్లో పెట్టుబడిగా పెట్టినప్పుడు అది తిరిగి ఆదాయాన్ని సృష్టిస్తుంది. ప్రజల్లో పనిచేసే తత్వాన్ని ప్రోత్సహించాలి గానీ, ఉచితాల ద్వారా వారిని ప్రభుత్వంపై ఆధారపడేలా చేయకూడదు. ప్రభుత్వం ఒక మార్గదర్శిగా ఉంటూ, ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించేలా విధానాలను రూపొందించాలి. విద్య, వైద్య రంగాల్లో నాణ్యమైన సేవలను ఉచితంగా లేదా తక్కువ ధరకు అందించడం నిజమైన సంక్షేమం అవుతుంది. సంక్షేమం, అభివృద్ధి మధ్య సరైన సమతుల్యతను పాటించినప్పుడే దేశం ఆర్థికంగా బలోపేతం అవుతుంది, పేదరికం శాశ్వతంగా తొలగిపోతుంది.

ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే ప్రభుత్వం కేవలం పంపిణీదారుగా కాకుండా, సంపదను సృష్టించే శక్తిగా మారాలి. ఉచిత పథకాల కోసం వెచ్చించే వేల కోట్ల రూపాయలను పరిశోధన, సాంకేతికత మరియు తయారీ రంగాలలో పెట్టుబడిగా పెట్టినప్పుడు దేశం పారిశ్రామికంగా పురోగమిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చిన్న తరహా పరిశ్రమలకు చేయూతనివ్వడం ద్వారా వలసలను నివారించవచ్చు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించడం, గిడ్డంగులు మరియు శీతల గిడ్డంగుల సౌకర్యాలను పెంచడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది. ఇది కేవలం సాయం చేయడం కంటే వారిని ఆర్థికంగా బలోపేతం చేసే నిజమైన సంక్షేమ మార్గం అవుతుంది. ఉద్యోగ కల్పన అనేది ఒక వ్యక్తికి సామాజిక భద్రతను ఇస్తుంది. ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను విస్తృతం చేసి, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇవ్వాలి. ఐటీ, ఫార్మా, మ్యానుఫ్యాక్చరింగ్ వంటి రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా లక్షలాది మందికి ఉపాధి లభిస్తుంది. ప్రతి చేతికి పని దొరికినప్పుడు ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది, తద్వారా మార్కెట్‌లో వస్తువులకు డిమాండ్ ఏర్పడి ఆర్థిక చక్రం వేగంగా తిరుగుతుంది. కేవలం ఉచితంగా నగదు ఇవ్వడం వల్ల ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది, కానీ ఉద్యోగాల ద్వారా వచ్చే ఆదాయం దేశ జీడీపీకి ప్రత్యక్షంగా తోడ్పడుతుంది.

మౌలిక సదుపాయాలైన విద్యుత్, నీరు, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం వల్ల అంతర్జాతీయ పెట్టుబడులు మన దేశానికి వస్తాయి. నాణ్యమైన విద్య, వైద్యం అందరికీ అందుబాటులో ఉంచడం ప్రభుత్వం ప్రాథమిక బాధ్యత. పాఠశాలల్లో డిజిటల్ విద్యను, ఆసుపత్రులలో ఆధునిక పరికరాలను సమకూర్చడం వల్ల మానవ వనరుల నాణ్యత పెరుగుతుంది. పన్ను చెల్లింపుదారులు తమ సొమ్ము అభివృద్ధి పనులకు, భవిష్యత్తు తరాల బాధ్యతాయుతమైన ఎదుగుదలకు ఉపయోగపడుతోందని భావించినప్పుడు పన్నుల వసూళ్లు కూడా పెరుగుతాయి. క్రమశిక్షణతో కూడిన ఆర్థిక నిర్వహణ, ఉపాధి ప్రాధాన్యత కలిగిన పాలన మాత్రమే దేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టగలవు.

ఒక దేశం లేదా రాష్ట్రం యొక్క నిజమైన ప్రగతి అనేది ప్రజలకు అందించే ఉచిత తాయిలాల మీద కాకుండా, వారు గౌరవప్రదంగా జీవించడానికి అవసరమైన ఉపాధి మరియు మౌలిక వసతుల కల్పన మీద ఆధారపడి ఉంటుంది. సుప్రీంకోర్టు హెచ్చరించినట్లుగా, కేవలం ఎన్నికల లబ్ధి కోసం చేసే అనాలోచిత ఖర్చులు భవిష్యత్తు తరాలకు భారంగా మారి ఆర్థిక వ్యవస్థను కుప్పకూలుస్తాయి. ప్రభుత్వం ఒక సంరక్షకుడిగా పేదలకు అండగా ఉంటూనే, మరోవైపు పారిశ్రామిక వృద్ధి, నాణ్యమైన విద్య, ఆధునిక వైద్యం మరియు పటిష్టమైన రవాణా వ్యవస్థల నిర్మాణానికి పెద్దపీట వేయాలి. పన్ను చెల్లింపుదారుల సొమ్మును వృథా చేయకుండా, దానిని రేపటి తరం కోసం ఆస్తులను సృష్టించే పెట్టుబడిగా మార్చినప్పుడే సామాజిక న్యాయం మరియు ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతాయి. రాజకీయ ప్రయోజనాల కంటే దేశాభివృద్ధే పరమావధిగా సాగే పాలన మాత్రమే భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా నిలబెట్టగలదు.

# ఏఐ గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్ ..ప్రపంచం చూపు భారత్ వైపు!

- అత్యంత ప్రతిష్టాత్మకమైన సమ్మిట్‌కు వేదికగా ఢిల్లీ
- అందరికీ ఏఐ- అందరి అభివృద్ధి అనే నినాదం
- లాభాపేక్షతో కాకుండా, సామాజిక బాధ్యతతో ముందుకు సాంకేతికత
- గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన వైద్య సేవలను అందించే అద్భుత అవసరం
- సమర్థవంతమైన యంత్రణకు పాలనా యంత్రాంగాలు అవసరం

తేజస్విని
హైదరాబాద్

భారత రాజధాని ఢిల్లీ నగరం 2026లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏఐ గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్‌కు వేదికగా నిలిచింది. అమెరికా, బ్రిటన్, జర్మనీ, జపాన్ వంటి అగ్రరాజ్యాల దేశాధినేతలతో పాటు ఐక్యరాజ్యసమితి అగ్రనేతలు, ప్రపంచ ప్రఖ్యాత సాంకేతిక సంస్థల అధిపతులు ఈ చారిత్రాత్మక సమావేశానికి హాజరయ్యారు. భారత ప్రధానమంత్రి ఈ సదస్సును ప్రారంభిస్తూ, ఏఐ అనేది కేవలం కొద్దిమందికి మాత్రమే కాకుండా, సామాన్య ప్రజలందరికీ ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా జరిగిన ఈ చర్చల్లో ప్రపంచవ్యాప్త మేధావులు పాల్గొని ఏఐ వినియోగంపై ఒక స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేశారు.

ఈ సదస్సు ప్రధానంగా అందరికీ ఏఐ- అందరి అభివృద్ధి అనే నినాదంతో సాగింది. అభివృద్ధి చెందిన దేశాల వద్ద ఉన్న ఆధునిక సాంకేతికతను అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఎలా అందించాలి, తద్వారా ప్రపంచవ్యాప్త అసమానతలను ఎలా తొలగించాలనే అంశంపై అగ్రనేతలు సుదీర్ఘంగా చర్చించారు. ఢిల్లీ వేదికగా కుదిరిన ఈ ఒప్పందాలు భవిష్యత్తులో ఏఐ నియంత్రణకు, సక్రమ వినియోగానికి పునాదిగా నిలవనున్నాయి. కేవలం లాభాపేక్షతో కాకుండా, సామాజిక బాధ్యతతో ఈ సాంకేతికతను ఎలా ముందుకు తీసుకెళ్లాలో ఈ సదస్సు ప్రపంచానికి దిశానిర్దేశం చేసింది.

ఏఐ నైతికత- పారదర్శకత:

ఏఐ వ్యవస్థల అభివృద్ధి, వినియోగంలో నైతిక ప్రమాణాలు పాటించడం అత్యంత కీలకమని ఈ సదస్సులో నాయకులు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఏఐ నిర్ణయాలు పక్షపాతం లేకుండా, సమానత్వాన్ని పాటించేలా ఎలా రూపొందించాలనే దానిపై ప్రపంచ దేశాలు ఒక ఒప్పందానికి వచ్చాయి. ఏఐ తీసుకునే నిర్ణయాలు మానవ విలువలకు అనుగుణంగా ఉండాలని, ఎవరికీ అన్యాయం జరగకుండా చూడాలని నొక్కి చెప్పారు.

ఏఐ వ్యవస్థలు ఎలా పనిచేస్తాయి, అవి నిర్ణయాలు ఎలా తీసుకుంటాయి అనేదానిపై పూర్తి పారదర్శకత ఉండాలి. సామాన్యులు కూడా అర్థం చేసుకునేలా ఏఐ పనితీరు ఉండాలని ఢిల్లీ తీర్మానంలో పేర్కొన్నారు. ఏఐ నిర్ణయాల వల్ల కలిగే ప్రభావాలపై ఆయా సంస్థలు జవాబుదారీతనం వహించేలా అంతర్జాతీయ మార్గదర్శకాలను రూపొందించడంపై దృష్టి సారించారు.

ఏఐ పాలన-నియంత్రణ:

ప్రపంచవ్యాప్తంగా ఏఐ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, దీనిని నియంత్రించడానికి సమర్థవంతమైన పాలనా యంత్రాంగాలు అవసరమని అగ్రనేతలు అభిప్రాయపడ్డారు. ఏఐ నియంత్రణకు సంబంధించి అంతర్జాతీయ చట్టాలను, ప్రమాణాలను అభివృద్ధి చేయడంపై దేశాలు చర్చించాయి. ఏఐ దుర్వినియోగాన్ని నివారించడానికి, అదే సమయంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి సరైన సమతుల్యతను కనుగొనడం లక్ష్యంగా పెట్టుకున్నారు. వివిధ దేశాల మధ్య ఏఐ పాలనపై సమన్వయం సాధించడం, భవిష్యత్తులో తలెత్తే సవాళ్లను ఎదుర్కోవడానికి ఒక ఉమ్మడి అంతర్జాతీయ వేదికను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించారు. ఏఐ భద్రత, సమాచార గోప్యత, జాతీయ భద్రతపై ఏఐ ప్రభావం వంటి అంశాలపై సమగ్ర నియంత్రణ విధానాలను రూపొందించడంపై ఢిల్లీ సదస్సులో చర్చించారు.

ఉపాధిపై ఏఐ ప్రభావం:

ఏఐ సాంకేతికత ఉద్యోగ విపణిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతోంది. సదస్సులో దీనివలన కొన్ని రకాల పాత ఉద్యోగాలు కనుమరుగు అవుతున్నప్పటికీ, సరికొత్త ఉపాధి అవకాశాలు ఎలా సృష్టించబడుతున్నాయో విశ్లేషించారు. ఉద్యోగులకు ఈ కొత్త యుగంలో అవసరమైన నైపుణ్యాలను ఎలా నేర్పించాలి, తద్వారా వారు మారిన వాతావరణానికి ఎలా అలవాటు పడాలి అనే దానిపై చర్చించారు.

ప్రభుత్వాలు, విద్యా సంస్థలు కలిసి పని చేసి, ఏఐతో పనిచేయడానికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఎలా అమలు చేయాలనే దానిపై దృష్టి సారించారు. ఏఐ వల్ల మానవ శ్రమకు విలువ పెరుగుతుందని, సృజనాత్మక ఆలోచనలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు భవిష్యత్తులో మరింత ముఖ్యమవుతాయని నిపుణులు అభిప్రాయపడ్డారు.

ఏఐ-సుస్థిర అభివృద్ధి:

ప్రపంచ అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో ఏఐ కీలక పాత్ర పోషించగలదని ఢిల్లీ వేదికగా ప్రతినిధులు ప్రకటించారు. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి, నీటి నిర్వహణను మెరుగుపరచడానికి ఏఐని ఎలా ఉపయోగించాలనే దానిపై చర్చించారు. ఇంధన సామర్థ్యాన్ని పెంచడానికి, పునరుత్పాదక ఇంధన వనరులను మెరుగుపరచడానికి ఏఐ ద్వారా పరిష్కారాలను అన్వేషించారు.

ఏఐ సాంకేతికతను పేదరికాన్ని తగ్గించడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి, నాణ్యమైన విద్యను అందరికీ అందించడానికి ఎలా ఉపయోగించాలనే దానిపై కూడా దృష్టి సారించారు. ఏఐ ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలకు సులభంగా, తక్కువ ఖర్చుతో సేవలు అందించడం, తద్వారా ప్రపంచవ్యాప్తంగా సమానత్వాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఏఐ భద్రత- సైబర్ నేరాలు:

ఏఐ వ్యవస్థల భద్రత, సైబర్ బెదిరింపులు నేడు ఒక ప్రధాన ఆందోళనగా మారాయి. ఏఐని దుర్వినియోగం చేయడం ద్వారా కలిగే నష్టాలను ఎలా నివారించాలనే దానిపై సదస్సులో చర్చించారు. ఏఐ ఆధారంగా జరిగే దాడులను గుర్తించడానికి, నిరోధించడానికి కొత్త భద్రతా పద్ధతులను ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చేయడంపై దృష్టి సారించారు.

జాతీయ భద్రతపై ఏఐ ప్రభావం, సైనిక అవసరాల కోసం ఏఐ వినియోగంపై అంతర్జాతీయ నియంత్రణలు వంటి సున్నితమైన అంశాలపై చర్చించారు. ఏఐ సాంకేతికతను దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచడానికి కాకుండా, శాంతిని పెంపొందించడానికి ఎలా ఉపయోగించాలనే దానిపై ప్రపంచ దేశాలు ఒక ఉమ్మడి నిర్ణయానికి రావాలని ప్రయత్నించాయి.

ఆరోగ్య సంరక్షణలో ఏఐ:

ఆరోగ్య సంరక్షణ రంగంలో ఏఐ విప్లవాత్మక మార్పులు తీసుకురాగలదు. ఈ సదస్సులో ఏఐని ఉపయోగించి వ్యాధులను ముందుగానే గుర్తించడం, వ్యక్తిగత చికిత్సా ప్రణాళికలను రూపొందించడం, కొత్త మందుల ఆవిష్కరణను వేగవంతం చేయడంపై చర్చించారు. రోగులకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించడంలో ఏఐ ఎలా సహాయపడుతుందో వివరించారు.

దూర ప్రాంతాల నుండి వైద్యం అందించడం, రోగుల పర్యవేక్షణ వంటివి గ్రామీణ ప్రాంతాలకు కూడా నాణ్యమైన వైద్య సేవలను అందించగలవని నిపుణులు తెలిపారు. ఏఐని ఉపయోగించి వైద్య సిబ్బంది పని భారాన్ని తగ్గించడం, రోగ నిర్ధారణలో కచ్చితత్వాన్ని పెంచడంపై ఢిల్లీ సదస్సులో ప్రత్యేకంగా చర్చించారు.

ఏఐ విద్య-పరిశోధన:

విద్యారంగంలో ఏఐ నేర్చుకునే ప్రక్రియను వ్యక్తిగతంగా మార్చడానికి తోడ్పడుతుంది. సదస్సులో ఏఐ ఆధారిత అభ్యాస వేదికలు, వ్యక్తిగత బోధనా పద్ధతులపై చర్చించారు. విద్యార్థులకు వారి వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధనను అందించడంలో ఏఐ ఎలా సహాయపడుతుందో వివరించారు.

ఏఐ పరిశోధనలను ప్రోత్సహించడానికి ప్రపంచవ్యాప్తంగా సహకారాన్ని ఎలా పెంచాలనే దానిపై దృష్టి సారించారు. సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పరిశోధకులకు అవసరమైన వనరులను అందించడంపై చర్చించారు. ఈ రంగంలో నైపుణ్యం కలిగిన వారిని సృష్టించడానికి విద్యా వ్యవస్థలో మార్పులు అవసరమని అగ్రనేతలు నొక్కి చెప్పారు.

మానవ-ఏఐ సహకారం:

ఏఐ భవిష్యత్తులో మానవులకు ప్రత్యామ్నాయంగా కాకుండా, వారి సామర్థ్యాలను పెంపొందించే ఒక సాధనంగా ఉంటుందని ఢిల్లీ సదస్సు స్పష్టం చేసింది. మానవులు, ఏఐ కలిసి పని చేయడం ద్వారా మరింత సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించగలరని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఏఐని మానవ తెలివితేటలకు అనుబంధంగా ఎలా ఉపయోగించాలనే దానిపై దృష్టి సారించారు.

ఈ సహకారం ద్వారా కార్యాలయాల్లో పని సామర్థ్యాన్ని పెంచడం, కొత్త వ్యాపార పద్ధతులను సృష్టించడం, మానవ జీవిత నాణ్యతను మెరుగుపరచడంపై చర్చించారు. ఏఐని మానవ విలువలకు అనుగుణంగా రూపొందించడం, దీనిని ఒక నమ్మకమైన సాయంగా మార్చడం ద్వారానే నిజమైన పురోగతి సాధ్యమని ఈ సదస్సు ముగింపు సందేశంగా ఇచ్చింది.

ఢిల్లీ వేదికగా జరిగిన ఏఐ గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 లో చర్చించిన మరిన్ని ముఖ్యాంశాలను పరిశీలిస్తే, ప్రపంచ దేశాలు కేవలం సాంకేతిక వృద్ధిని మాత్రమే కాకుండా, సామాజిక న్యాయాన్ని కూడా ప్రధాన అజెండాగా మార్చుకున్నాయి. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏఐ సాంకేతికతను బదిలీ చేసే విషయంలో అగ్రరాజ్యాలు సానుకూలంగా స్పందించడం ఒక పెద్ద ముందడుగుగా చెప్పవచ్చు. ఏఐ వల్ల కలిగే లాభాలు కేవలం ధనిక దేశాలకే పరిమితం కాకుండా, పేద దేశాల్లోని సామాన్యుల జీవితాలను కూడా మెరుగుపరచాలని, ఇందుకోసం ఒక అంతర్జాతీయ సాంకేతిక నిధిని ఏర్పాటు చేయాలని ప్రపంచ నేతలు తీర్మానించారు. ఇది భవిష్యత్తులో ప్రపంచ దేశాల మధ్య ఉన్న డిజిటల్ అంతరాన్ని తగ్గించడానికి ఎంతో దోహదపడుతుంది.

సదస్సులో డేటా సార్వభౌమత్వం మరియు గోప్యతపై జరిగిన చర్చలు పౌరుల ప్రాథమిక హక్కుల పరిరక్షణకు అద్దం పట్టాయి. ప్రతి వ్యక్తి తన సమాచారంపై నియంత్రణ కలిగి ఉండాలని, ఏఐ అల్గారిథమ్‌ల శిక్షణ కోసం వాడే సమాచారం పారదర్శకంగా మరియు చట్టబద్ధంగా ఉండాలని నాయకులు స్పష్టం చేశారు. పెద్ద సాంకేతిక సంస్థలు తమ గుత్తాధిపత్యాన్ని



ప్రదర్శించకుండా, చిన్న స్టార్టప్‌లకు మరియు స్థానిక పరిశోధకులకు కూడా సమాన అవకాశాలు కల్పించేలా నియమ నిబంధనలను రూపొందించాలని నిర్ణయించారు. దీనివల్ల ఏఐ రంగంలో ఆరోగ్యకరమైన పోటీ నెలకొనడమే కాకుండా, స్థానిక అవసరాలకు తగ్గట్లుగా కొత్త ఆవిష్కరణలు పుట్టుకొచ్చే అవకాశం ఉంటుంది.

ఏఐ భవిష్యత్తు అనేది మానవ మేధస్సుకు ఒక సహకారిగా ఉండాలి తప్ప, దానికి ప్రత్యామ్నాయంగా మారకూడదనే స్పష్టమైన సందేశం ఈ సదస్సు ద్వారా వెలువడింది. వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో ఏఐ పాత్రను గుర్తిస్తూ, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి ఈ సాంకేతికతను ఎలా వాడాలనే దానిపై ఒక కార్యాచరణను ప్రకటించారు. ప్రపంచ శాంతిని కాపాడటంలో మరియు ప్రకృతి విపత్తులను ముందుగానే గుర్తించడంలో ఏఐని ఒక శక్తివంతమైన ఆయుధంగా మలచాలని ఢిల్లీ వేదికగా ప్రతిజ్ఞ చేశారు. మొత్తానికి, 2026 ఏఐ గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్ అనేది కేవలం ఒక సమావేశంగా మిగిలిపోకుండా, మానవాళిని మరింత సురక్షితమైన మరియు సంపన్నమైన భవిష్యత్తు వైపు నడిపించే ఒక చారిత్రాత్మక మలుపుగా నిలిచింది. ఢిల్లీ సదస్సు ముగింపు దశలో ఏఐ సాంకేతికతను మానవీయ కోణంలో అభివృద్ధి చేయడంపై అత్యంత లోతైన చర్చలు జరిగాయి. ఏఐ వ్యవస్థలు కేవలం గణాంకాలు, విశ్లేషణలకే పరిమితం కాకుండా, మానవ భావోద్వేగాలను, సంస్కృతులను గౌరవించేలా ఉండాలని ప్రపంచ మేధావులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఏఐ అనేది భాషా పరమైన అడ్డంకులను తొలగించి, ప్రపంచంలోని ఏ మూలన ఉన్న వ్యక్తి అయినా తన మాతృభాషలోనే అత్యున్నత విజ్ఞానాన్ని పొందేలా చేయాలని ఢిల్లీ వేదికగా ఆకాంక్షించారు. ఇది ముఖ్యంగా విద్యా రంగంలో పెనుమార్పులు తీసుకువస్తుందని, జ్ఞానం అనేది కేవలం ఒక వర్గానికో లేదా ఒక ప్రాంతానికో పరిమితం కాకుండా అందరికీ అందుబాటులోకి వస్తుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

అంతేకాకుండా, ఏఐ వల్ల వచ్చే ఆర్థిక ప్రయోజనాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు కూడా చేరేలా చూడాలని సదస్సులో నిర్ణయించారు. దీనికోసం ప్రత్యేకంగా ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో ఏఐ ఆధారిత సామాజిక పథకాలకు నిధులు కేటాయించాలని, తద్వారా వ్యవసాయం, చేతివృత్తులు మరియు చిన్న తరహా పరిశ్రమలు లాభదాయకంగా మారేలా చూడాలని చర్చించారు. కృత్రిమ మేధస్సు అనేది ఒక విలాసం కాదు, అది ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చే ఒక అవశ్యకతగా మారాలని నిపుణులు నొక్కి చెప్పారు. ఈ 2026 సదస్సు ద్వారా ప్రపంచం ఏఐ వినియోగంపై ఒక నైతిక బాధ్యతను స్వీకరించింది, ఇది కేవలం లాభాల కోసం కాకుండా లోక కల్యాణం కోసం పని చేస్తుందని నిరూపించడమే ఈ సదస్సు యొక్క అసలైన విజయం.

ఢిల్లీ సదస్సు ముగింపు సమావేశంలో, ఏఐ సాంకేతికత భద్రత మరియు ప్రపంచ శాంతిపై దేశాధినేతలు ఒక చారిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేశారు. ఏఐని ఆయుధంగా మలచడం లేదా వినాశకరమైన చర్యలకు ఉపయోగించడం వంటి అంశాలపై కఠినమైన అంతర్జాతీయ నిషేధాలను విధించాలని నిర్ణయించారు. దీనికి బదులుగా, ఏఐని కేవలం అంతరిక్ష పరిశోధనలు, సముద్ర గర్భ అన్వేషణ, ప్రాణాంతక వ్యాధులకు పరిష్కారాలు కనుగొనడం వంటి మానవాళికి మేలు చేసే మహోన్నత ఆశయాల కోసమే వినియోగించాలని తీర్మానించారు. ఢిల్లీ వేదికగా వెలువడిన ఈ ఏఐ శాంతి ప్రకటన భవిష్యత్తులో దేశాల మధ్య సాంకేతిక యుద్ధాలు రాకుండా నిరోధించడంలో మరియు ప్రపంచ భద్రతను కాపాడటంలో ఒక కీలకమైన మైలురాయిగా నిలిచిపోతుంది.

మొత్తం మీద చెప్పాలంటే, 2026 ఏఐ గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్ మానవ నాగరికత ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. సాంకేతికత ఎంత వేగంగా ఎదిగినా, అది మానవ నియంత్రణలో, నైతిక విలువలకు లోబడి ఉన్నప్పుడే సమాజానికి మేలు జరుగుతుందని ఈ సదస్సు నిరూపించింది. ఢిల్లీలో ప్రపంచ నాయకులు తీసుకున్న నిర్ణయాలు, కుదుర్చుకున్న ఒప్పందాలు రాబోయే దశాబ్దాల్లో ఏఐని ఒక విధ్వంసక శక్తిగా కాకుండా, ఒక సృజనాత్మక భాగస్వామిగా మారుస్తాయి. భవిష్యత్తు తరాలు ఈ సాంకేతికత ఫలాలను అనుభవిస్తూ, మరింత సురక్షితమైన, సమానత్వంతో కూడిన ప్రపంచంలో జీవించడానికి ఈ ఢిల్లీ సదస్సు వేసిన పునాదులే కారణమవుతాయి. మానవ మేధస్సు మరియు కృత్రిమ మేధస్సు చేతులు కలిపినప్పుడు సాధించలేనిది ఏదీ లేదని ప్రపంచం ఈ వేదిక ద్వారా చాటిచెప్పింది.

# ఏఐ హబ్‌గా దూసుకెళ్తున్న తెలంగాణ

ఈ. శ్రీనివాస్ రావు
9912121319

సాంకేతిక విప్లవంలో భాగమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ () నేడు ప్రపంచ గమనాన్ని మారుస్తోంది. ఈ మార్పును ముందుగానే పసిగట్టిన తెలంగాణ రాష్ట్రం, ఐటీ రంగంలో తనకున్న పట్టును మరింత బలోపేతం చేస్తూ, ప్రపంచ ఏఐ చిత్రపటంలో ఒక కీలక కేంద్రంగా అవతరిస్తోంది. కేవలం సాఫ్ట్‌వేర్ ఎగుమతులకే పరిమితం కాకుండా, అత్యాధునిక సాంకేతికతను సామాన్యుడి చెంతకు చేర్చడమే లక్ష్యంగా రాష్ట్రం అడుగులు వేస్తోంది.ప్రపంచం మొత్తం కృత్రిమ మేధ విప్లవ దశలో ఉన్న వేళ, తెలంగాణ తన భవిష్యత్తు దిశను స్పష్టంగా నిర్ణయించుకుంది "ఏఐ హబ్‌గా తెలంగాణ". న్యూఢిల్లీలో జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించిన ఆలోచనలు, లక్ష్యాలు, పెట్టుబడుల రూపకల్పన చూస్తే తెలంగాణ టెక్నాలజీ రంగంలో మరో మలుపు తిరుగుతోందనిపిస్తోంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఏఐ పాలసీపై కీలక ప్రసంగం చేశారు. ఇప్పటికే హైదరాబాద్‌లో ఏర్పాటు చేయ తలపెట్టిన 'ఏఐ సిటీ' ప్రాజెక్ట్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలు, స్టార్టప్ సంస్కృతికి ఇస్తున్న ప్రోత్సాహాన్ని ఆయన వివరించారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, రాబోయే ఐదేళ్లలో ఐటీ ఎగుమతుల్లో ఏఐ వాటాను పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన ఈ వేదికపై చాటి చెప్పారు. "ఏఐ సేఫ్టీ ఆవిష్కరణలకు అడ్డంకి కాదు; అది 21వ శతాబ్దపు ఏరోడైనమిక్స్" అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొనడం గమనార్హం. భద్రతను కాపాడుతూ అభివృద్ధి సాధించాలనే ద్వంద్వ లక్ష్యంతో తెలంగాణ ముందుకు సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకోవాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ విజన్‌కు ప్రపంచ ఆర్థిక వేదిక కూడా మద్దతు ప్రకటించడం రాష్ట్రానికి గ్లోబల్ విశ్వసనీయతను పెంచుతోంది.

765 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో "భారత్ ఫ్యూచర్ సిటీ" పేరుతో నెట్-జీరో ఏఐ సిటీ నిర్మాణం ప్రతిపాదనలో ఉంది. హైటెక్ సిటీ తరహాలో, కానీ పూర్తిగా కృత్రిమ మేధ ఆధారిత ఎకోసిస్టంతో, ఈ నగరం రూపుదిద్దుకోనుంది. హైదరాబాద్ నగర శివార్లలో 200 ఎకరాల్లో ఏఐ సిటీ, సమీపంలో 100 ఎకరాల్లో తొలి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వ ఆమోద దశలో ఉంది. ఇది కేవలం భవనాల నిర్మాణం కాదు డేటా, డిజిటల్ గవర్నెన్స్, గ్రీన్ ఎనర్జీ, స్కిల్ డెవలప్‌మెంట్ సమన్వయంతో కూడిన సమగ్ర ప్రణాళిక. ఏఐ హబ్ లక్ష్యానికి బలమైన పునాది మానవ వనరులు. అందుకే రాష్ట్ర బడ్జెట్‌లో ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్‌లకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు మంత్రి ప్రకటించారు. యువతకు భవిష్యత్తు ఉద్యోగాలకు సరిపడే స్కిల్ సెట్ అందించడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. ఇప్పటికే 38 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలతో ఉన్న విస్తరణ కూడా ఈ దిశలో కీలకం. నెదర్లాండ్స్‌కు చెందిన టిఎస్ యుపిసి రెన్యూవబుల్స్, వోల్ట్ డేటా సెంటర్స్‌తో కలిసి 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్‌ను స్థాపించనుంది. రూ.5,000 కోట్ల పెట్టుబడి, ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్, వేలాది ఉద్యోగాలు ఇవన్నీ తెలంగాణ డేటా ఎకానమీకి బలమైన పునాది వేస్తాయి.డేటా సెంటర్లు భవిష్యత్తులో "డిజిటల్ ఆయిల్ వెల్స్"గా మారనున్న నేపథ్యంలో, తెలంగాణ ముందుగానే వ్యూహాత్మక అడుగులు వేస్తోంది.జూలైలో హైదరాబాద్‌లో గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహణ నిర్ణయం, అలాగే ప్రతి సంవత్సరం ఫాలోఅప్ సదస్సు ప్రతిపాదన రాష్ట్రాన్ని అంతర్జాతీయ టెక్ మ్యాప్‌పై నిలబెడుతుంది. దావోస్ తరహాలో ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో ఇది కీలక పాత్ర పోషించవచ్చు.



ఇక అవకాశాల విషయానికి వస్తే.. యువతకు భారీ ఉద్యోగావకాశాలు వస్తాయి. రియల్ ఎస్టేట్, మౌలిక వసతుల విస్తరించే అవకాశం ఉంటుంది. స్టార్టప్ ఎకోసిస్టం బలోపేతం అవుతుంది. ప్రభుత్వ సేవల డిజిటలైజేషన్ ద్వారా పారదర్శకత పెరుగుతుంది. ఏఐ సిటీ నిర్మాణం కేవలం ఐటీ రంగానికే కాకుండా వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, పట్టణాభివృద్ధి రంగాల్లోనూ ప్రత్యక్ష ప్రభావం చూపాలి. లేకపోతే అది "హైటెక్ దీవి"గా మాత్రమే మిగిలే ప్రమాదం ఉంది. తెలంగాణ ఇప్పటికే ఐటీ రంగంలో దేశంలో ముందంజలో ఉంది. ఇప్పుడు అదే దూకుడు కృత్రిమ మేధ రంగంలోనూ కొనసాగించాలని ప్రభుత్వం సంకల్పించింది. పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, గ్లోబల్ భాగస్వామ్యాలు అన్నీ సరైన దిశలో ఉన్నప్పటికీ, అసలు విజయం ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురాగలగడంలోనే ఉంది. భవిష్యత్తు అంతా డేటా మరియు మేధస్సు చుట్టూనే తిరుగుతుంది. ఈ పోటీ ప్రపంచంలో తెలంగాణ ఒక అడుగు ముందుకేసి గ్లోబల్ ఏఐ సమిట్ వంటి కార్యక్రమాల ద్వారా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. ఇదే వేగంతో ముందుకు సాగితే, సిలికాన్ వ్యాలీ తరహాలో హైదరాబాద్ ప్రపంచపు ఏఐ రాజధానిగా మారే రోజు ఎంతో దూరంలో లేదు. ఏఐ హబ్‌గా తెలంగాణ అవతరించడం ఒక టెక్నాలజీ కథ కాదు; అది రాష్ట్ర ఆర్థిక, సామాజిక పరివర్తనకు నాంది కావాలి. ఈ ప్రయాణం ఎంత వేగంగా సాగుతుంద -న్నదానికంటే ఎంత సమగ్రంగా, సమానంగా అందరికీ ప్రయోజనం చేకూరుస్తుందన్నదే అసలు పరీక్ష.

## కేసీఆర్ వ్యూహాత్మక మౌనం..!?

ఇటీవల కాలంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. మాజీ సీఎం కేసీఆర్‌ను చాలా గట్టిగా అటాక్ చేస్తున్నారు. తాము పవర్‌లో ఉన్నామని ప్రతీ ఎన్నికను గెలుస్తూ వస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా రేవంత్ తీవ్రమైన పదజాలంతో ఒక్కోసారి మాటల దాడి యుద్ధం చేసినట్లుగానే చేస్తున్నారు. అయితే, ఏ సందర్భంలోనూ ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ స్పందన కనీసంగా కనిపించడం లేదు. దీంతో ఇక కారు పని ఖతం అని 'చేతి' పార్టీ నేతలు ఒక రకంగా విజయం మరోసారి తమదే అన్నట్లుగానే భావిస్తున్నారు. సీఎం రేవంత్ అయితే మరో టర్మ్ సీఎంగానూ ఉంటానని బాహాటంగానే ప్రకటనలు చేస్తున్నారు. అయితే, ఇక్కడే అసలు చిక్కువచ్చింది. ప్రభుత్వంపై అసంతృప్తి చిలికి చిలికి గాలి వానగా మారడానికి ఎక్కువ సమయం పట్టకపోవచ్చు. రేవంత్ మరోసారి సీఎం అంటూ చేసిన ప్రకటనపై ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండున్నరేండ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీనే కాబట్టి ఉప ఎన్నికలతో పాటు స్థానిక, మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశంఇచ్చినట్లు భావించవచ్చు. కానీ, ఒక్కొక్కటిగా హామీలు, క్షేత్రస్థాయిలో అమలుపైన ప్రధాన ప్రతిపక్ష హోదాలో మాజీ సీఎం ప్రశ్నలు సంధించే కాలం వస్తే ఎలా ఉంటుంది? అనే ప్రశ్నకు సమాధానం.. కచ్చితంగా చక్కటి స్పందన రావచ్చు

**సరైన సమయం, సందర్భం :** పదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా ఏకఛత్రాధిపత్యం వహించిన కేసీఆర్‌కు ప్రస్తుత ప్రభుత్వ పోకడలపైన ప్రశ్నించడానికి సరైన సమయం, సందర్భం ఇంకా దొరకలేదని భావించలేం. కానీ, ఆయన సరైన సందర్భంలోనే వ్యూహం ప్రకారమే మౌనం వీడి పోరుబాటలోకి వస్తారనే ఊహాగానాలు వినబడుతున్నాయి. అపర చాణక్యుడిగా రాజకీయాల్లో పేరు గాంచిన కేసీఆర్.. తన వెంట జనం నడిచేలా చేసేందుకు.. తాను జనంలోకి ఎలా వెళ్లాలనే దానిపైనా సుదీర్ఘంగా కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది. తాను క్షేత్రస్థాయిలోకి రాకపోయినా బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్ష హోదాలో గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో బలంగా నిలబడుతోంది. ఈ క్రమంలోనే ఎన్నికలకు ఏడాదిన్నర లేదా ఏడాది ముందు బహిరంగ సభలు, లేదా ప్రజలతో రచ్చబండ నిర్వహణ వంటి కార్యక్రమాల రూపకల్పనకు ఆలోచన చేస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే స్థానిక సర్పంచ్ ఎన్నికలు, మున్సిపల్ ఎలక్షన్స్, బై ఎలక్షన్‌పైనా అంతగా గట్టిగా పోరు జరపలేదనే వాదనలూ ఉన్నాయి. ఇప్పుడే పోరు బాటలో బీఆర్ఎస్ శ్రేణులను

సమాయత్తపరిస్తే.. మరో రెండేండ్ల పాటు వారిలో అదే ఉత్తేజాన్ని కొనసాగించడం కష్టతరమని భావించే.. సరైన సమయం, సందర్భంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంట్రీ పొలిటికల్‌గా స్ట్రాంగ్‌గా ఉండబోతుందనే డిస్కషన్స్ పొలిటికల్ సర్కిల్స్‌లో జరుగుతున్నాయి. మొత్తంగా రాబోయే 'పరిషత్' ఎన్నికలలోనూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కంటే కూడా ఆయన మార్గదర్శనంలో కేటీఆర్, హరీశ్ తదితర లీడర్లు కీలక పాత్ర పోషించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఎన్నికల అనంతరం ప్రభుత్వంపై వ్యతిరేకత ఏ స్థాయిలో ఉందనే అంచనా, క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల ఆదరణ, లీడర్ల తీరుపైనా రిపోర్టులను తెప్పించుకుని మరీ రివ్యూ చేసుకున్న తర్వాతనే బలమైన వ్యూహంతో మరోసారి కదనరంగంలోకి కేసీఆర్ అడుగుపెట్టేలా ప్రణాళికలు రచించుకుంటున్నట్టు తెలుస్తున్నది.


# బిజినెస్

## టాటా పంచ్.ఈవీ: సామాన్య ఈవీ వినియోగానికి దారితీస్తోంది




టాటా.ఇవీ తన కొత్త పంచ్.ఇవీ తో భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల ప్రసారం పెంచడానికి ముందడుగు వేసింది. ఈ కార్ లో 355 కిలోమీటర్ల వాస్తవ రేంజ్, 40 కి.వా.గ. బ్యాటరీ ఎంపికతో సామాన్యంగా ప్రయాణాలు చేయగలగటం మరియు వేగవంతమైన ఛార్జింగ్ వంటి అనేక ఆధునిక లక్షణాలు ఉన్నాయి. దీనితో పాటు, టాటా.ఇవీ వినియోగదారులకు జీవితకాల బ్యాటరీ వారంటీ మరియు అనేక ఛార్జింగ్ పాయింట్లను కూడా అందిస్తోంది. ఈ కొత్త పంచ్.ఇవీ మోడల్ వినియోగదారులకు అంతర్జాతీయ స్థాయిలో ఉపయోగకరమైన, సరసమైన, మరియు ప్రపంచ స్థాయి ఎలక్ట్రిక్ వాహన అనుభవం అందించడంపై దృష్టి పెట్టింది.

## మోల్డ్‌టెక్ టెక్నాలజీస్ స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ₹50 లక్షలు




మోల్డ్‌టెక్ టెక్నాలజీస్, అల్మాక్‌నాక్‌తో కలిసి తమిళనాడులో 2203 సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు బిఐఎం (బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్) మరియు స్టీల్ నిర్మాణ డిజైన్‌లో అవసరమైన నైపుణ్యాలు అందించబడతాయి. మోల్డ్‌టెక్ టెక్నాలజీస్ ₹50 లక్షల పెట్టుబడి పెట్టి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నది. దీని ద్వారా విద్యార్థులకు పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలను అందించడం మరియు వారి కెరీర్‌లను మెరుగుపరచడం లక్ష్యంగా ఉంది. మొదటి దశలో, స్టీల్ నిర్మాణానికి సంబంధించిన ఫౌండేషన్ మోడ్యూల్, రెండవ దశలో ఐసిటి అకాడమీతో కూడిన అడ్వాన్స్‌డ్ ప్రాక్టికల్ శిక్షణ అందించబడుతుంది. మోల్డ్‌టెక్ టెక్నాలజీస్ ఈ కార్యక్రమం ద్వారా భారతదేశంలో సివిల్ ఇంజనీరింగ్ రంగాన్ని మరింత శక్తివంతం చేయడానికి కట్టుబడి ఉంది.


## ఆన్ పవర్ కాంగ్లేవ్ 2026: భారత్‌లో విద్యుత్ రంగం మార్పు

AON

ఆన్ సంస్థ 2026 ఫిబ్రవరి 20న కోల్‌కతాలోని రాసమంచ్ 1లో "పవర్ కాంగ్లేవ్ 2026" అనే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించబోతుంది. ఈ సమావేశంలో భారతీయ విద్యుత్ రంగంలోని పెద్ద నిపుణులు, పాలకులు మరియు పరిశ్రమ నాయకులు హాజరై విద్యుత్ రంగంలో అనివార్యమైన మార్పులు, నూతన నిబంధనలు, స్థిరత్వం మరియు ప్రమాదాల నిర్వహణపై చర్చించనున్నారు. ఈ కాంగ్లేవ్‌లో ప్రధానంగా తాపీ విద్యుత్ స్థాపనల నుంచి పునరుత్పాదక శక్తి, అణు శక్తి వరకు మార్పులు, పర్యావరణ సంరక్షణ మరియు ఆర్థిక ఒత్తిడుల మధ్య వ్యాపారానికి ఎదురయ్యే రిస్కులు, బీమా పరిష్కారాలు, పునరుద్ధరణ పథకాలు వంటి అంశాలు చర్చించబడతాయి. వాస్తవానికి, ఈ సమన్వయం విద్యుత్ రంగానికి బలంగా నిలబడటానికి కొత్త దిశలను సూచించడానికి ఒక ముఖ్యమైన వేదికగా మారనున్నది.

### హెచ్‌సీఎల్‌టెక్ విజన్‌ఎక్స్ 2.0

## నూతన ఎయిడ్ జెనరేటివ్ ప్లాట్‌ఫారమ్




హెచ్‌సీఎల్ టెక్ 2026 ఫిబ్రవరి 20న తన అత్యాధునిక మరియు కొత్త వెర్షన్ అయిన "విజన్‌ఎక్స్ 2.0" ను పరిచయం చేసింది. ఇది పరిశ్రమలలో ఆపరేషనల్ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, భద్రతను పెంచడానికి మరియు రియల్‌టైమ్ బుద్ధిని అందించడానికి డిజైన్ చేయబడింది. ఈ ప్లాట్‌ఫారం కంప్యూటర్ విజన్, విజన్ లాంగ్వేజ్ మోడల్స్, మల్టీ-మోడల్ ఫ్యూషన్ మరియు జనరేటివ్ ఎయి సాంకేతికతలను కలిపి వివిధ పరిశ్రమలలో సమర్థవంతమైన రియల్‌టైమ్ డేటా విశ్లేషణను అందిస్తుంది. ఈ ప్లాట్‌ఫారమ్ న్విడియా యొక్క అధునాతన హార్డ్వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్, మరియు యాజమాన్య వ్యవస్థలను ఉపయోగించి మరింత శక్తివంతమైన ప్రదర్శనను అందిస్తుంది. విజన్‌ఎక్స్ 2.0, అలాగే, సెక్యూరిటీ మరియు గోప్యతా పరిరక్షణ కోసం జీరో ట్రస్టు ఆర్కిటెక్చర్, జీరో-టచ్ ప్రొవిజనింగ్ వంటి సాంకేతికతలను కూడా ప్రవేశపెట్టింది. ఇది పరిశ్రమలలో విశ్వసనీయమైన నిర్ణయాలు తీసుకోవడానికి మరియు ఆపరేషన్లను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశాలను అందిస్తుంది.

## ఫెడెక్స్ ఎన్.ఎం.ఐ.ఎ. ఎయిర్ కార్గో హబ్ ప్రారంభం



ఫెడ్ఎక్స్ నావీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ (ఎన్.ఎం.ఐ.ఎ.) వద్ద 3 లక్షల చ.గ.అంతరంగ వైద్య హబ్‌ను ప్రారంభించింది. ₹2,500 కోట్లు పెట్టుబడితో ఈ పూర్తిగా ఆటోమేటెడ్ కార్గో హబ్, భారత్‌లోని పశ్చిమ రాష్ట్రాల గ్లోబల్ లాజిస్టిక్స్ గేట్‌వే పటిష్టం చేయడానికి కీలకమైనది. ఈ హబ్, సౌత్‌ఈస్ట్ ఆసియా, పశ్చిమ ఆసియా, యూరప్, యునైటెడ్ స్టేట్స్ లాంటి ప్రాంతాలతో సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. ఈ ప్లాంట్ రైస్, ఇంజనీరింగ్ ఉత్పత్తులు, ఫార్మాస్యూటికల్స్, పరోసుల వంటి సమయ పరిమితి ఉన్న మరియు విలువైన ఉత్పత్తుల కోసం వేగవంతమైన మరియు నమ్మకమైన రవాణా సేవలు అందిస్తుంది. ఎన్.ఎం.ఐ.ఎ. యొక్క బహుళ మోడల్ అంతరంగ వసతి, జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు దగ్గర ఉండడం, ఇండస్ట్రియల్ కారిడార్లు, మరియు బహుళ రవాణా జాలాలపై ఆధారపడిన ఈ హబ్, స్మార్ట్ లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ప్రపంచవ్యాప్తంగా సంబంధాలు సాధించడానికి ఉపయోగపడుతుంది.

## టర్కిష్ ఎయిర్‌లైన్స్ 2026 అపెక్స్ పురస్కారం




టర్కిష్ ఎయిర్‌లైన్స్ 2026 అపెక్స్ అధికారిక ఎయిర్‌లైన్ రేటింగ్స్‌లో యూరోప్‌లో ఉత్తమ వినోదం విభాగంలో మళ్లీ గౌరవం పొందింది. ఇది ఆ సంస్థకు నాలుగో వరుసగా సంవత్సరం అవుతుంది, ఇందులో విమాన ప్రయాణికులు వారి వినోద అనుభవాన్ని అత్యధికంగా అభినందించారు. ఈ రేటింగ్స్‌లో, ప్రయాణికుల అభిప్రాయాల ఆధారంగా విమానాలను అంచనా వేయబడతాయి, ఇవి ట్రిప్‌ఇట్ మరియు కాంకుర్ వంటి ప్రముఖ ప్రయాణ నిర్వహణ సంస్థలతో కలిసి స్వతంత్రంగా సేకరించబడ్డాయి. ఈ ప్రక్రియలో, 600 పైగా ఎయిర్‌లైన్స్‌కు చెందిన మిలియన్ సంఖ్యలో విమానాలు ఒకే 5-స్టార్ ఇంటర్ఫేస్ ద్వారా రేటింగ్ చేయబడ్డాయి. టర్కిష్ ఎయిర్‌లైన్స్ వినోద విభాగంలో అనేక సంవత్సరాలుగా నిరంతరం మంచి సేవలు అందించి, ప్రయాణికుల అనుభవాన్ని మెరుగుపరచడానికి తన కృషిని కొనసాగిస్తోంది.

## దేశీయ స్టాక్ మార్కెట్ నష్టాల నుండి కోలుకుంది



దేశీయ స్టాక్ మార్కెట్ నిన్నటి భారీ నష్టాల నుండి తిరిగి లాభాలపై నిలిచింది. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నా, దేశీయ మార్కెట్‌ను అనేక పసుపు రంగాల స్టాక్స్, ముఖ్యంగా పీఎస్‌యూ బ్యాంకులు మరియు మెటల్ రంగాల ఉత్పత్తులు సహాయపడినట్లు కనిపించింది.

ఈ రంగాలలో కొనుగోళ్లు సూచీలకు బలమైన మద్దతు ఇచ్చాయి, ఆ కారణంగా మార్కెట్ ప్రారంభ నష్టాల నుండి వేగంగా లాభాల్లోకి మారింది.

సెన్సెక్స్ ఉదయం 82,272.49 పాయింట్ల వద్ద ప్రారంభమై, 82,498.14 పాయింట్ల వద్ద గత ముగింపు కంటే క్షీణతను చూపింది. అయితే, మార్కెట్ ఇంట్రాడేలో 83,132.08 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు, 316.57 పాయింట్ల లాభంతో 82,814.71 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 116.90 పాయింట్ల లాభంతో 25,571.25 వద్ద స్థిరపడింది, ఇది మార్కెట్‌కు ఒక స్థిరతను ఇచ్చింది.

సెన్సెక్స్ 30 స్టాక్‌లలో ఎన్టీపీసీ, ఎల్ అండ్ టీ, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి స్టాక్స్ లాభపడ్డాయి. ఈ కంపెనీల స్టాక్స్ లాభాలకు కారణమయ్యాయి, అయితే క్వాలిటీవాల్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వంటి స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. ఈ మార్పుల కారణంగా సూచీల మధ్య కాస్త ఉద్రిక్తత కన్పించింది.

అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.11 డాలర్ల వద్ద కొనసాగుతూ, బంగారం ఔన్సు ధర 5025 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఈ ధరల మార్పులు కూడా దేశీయ మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి, కానీ దేశీయంగా అనేక రంగాలలో కొనుగోళ్ల వృద్ధి మార్కెట్‌ను మళ్లీ పుంజించేందుకు సహాయపడింది.

## ఆంధ్రప్రదేశ్‌లో స్వదేశి ఎఐ స్టాక్ అభివృద్ధి భాగస్వామ్యం




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఐబీఎం, భారత్‌జెన్ మరియు ఎన్ఎక్స్‌టిజెన్ తో భాగస్వామ్యం చేసి స్వదేశి ఎఐ స్టాక్‌ను అభివృద్ధి చేసేందుకు ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఈ భాగస్వామ్యం ప్రధానంగా పౌరులకు ప్రత్యేకంగా అనుకూలీకరించిన ఎఐ సేవలను అందించడం, ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా మరియు జవాబుదారీత్వంతో చేయడం, అలాగే రాష్ట్రంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను పెంచడం లక్ష్యంగా ఉంది. దీనికి భాగంగా, తెలుగు మరియు ఇతర భారతీయ భాషల్లో ఏఐ మోడల్స్‌ను రూపొందించేందుకు ప్రాధాన్యం ఇస్తుంది.

స్వదేశి ఎఐ స్టాక్‌ను అభివృద్ధి చేయడంలో ఐబీఎం ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. వారు డేటా, ఎఐ, హైబ్రిడ్ క్లౌడ్, స్వతంత్రత మరియు సెక్యూరిటీ వ్యవస్థలలో తమ అనుభవాన్ని అందించి, ఈ స్టాక్‌ను రూపొందించడానికి మరియు అమలు చేయడంలో సహాయపడతారు. స్వతంత్రతతో డేటా, ఆపరేషన్స్, మరియు గవర్నెన్స్‌పై పూర్తి నియంత్రణ కలిగించే విధంగా ఈ స్టాక్‌ను నిర్మించబడుతుంది.

భారత్‌జెన్ ఈ ప్రాజెక్టులో భారతీయ భాషల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మల్టీలింగ్వల్ ఎఐ మోడల్స్‌ను అందిస్తోంది. ఈ మోడల్స్‌తో, తెలుగు మరియు ఇతర భారతీయ భాషలలో పౌరులకు సేవలు అందించే అవకాశాలు పెరుగుతాయి. ఇది ప్రభుత్వ, పరిశ్రమ, విద్యా సంస్థలు మరియు స్టార్టప్స్‌కు సామూహిక పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది.

ఎన్ఎక్స్‌టిజెన్, భారతదేశంలో స్వదేశి క్లౌడ్ మరియు జీపీయు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అందిస్తూ ఈ ప్రాజెక్టుకు మరింత బలం చేర్చుతుంది. వారు ఎఐ ట్రైనింగ్ మరియు ఇన్ఫరెన్సింగ్ వర్క్లోడ్‌ల కోసం సురక్షితమైన, భారతీయ డేటా కేంద్రాలలో హోస్టింగ్ చేసే సదుపాయాలను అందిస్తారు. ఈ విధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వదేశి ఎఐ సేవల కోసం ప్రపంచంలో ఉన్నతమైన మాదిరిని నెలకొల్పుతుంది.

## టేక్ సొల్యూషన్స్: ఐటీతో ఆరోగ్య సంరక్షణ పరివర్తన

TAKE Enabling Business Efficiencies

టేక్ సొల్యూషన్స్, ఇండియా ఏఐ మిషన్‌కు అనుగుణంగా, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను విప్లవాత్మకంగా మార్చే ఒక యూనిఫైడ్ ఎఐ ప్లాట్‌ఫామ్ను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్లాట్‌ఫామ్ దేశంలోని ఆస్పత్రులు, డయాగ్నొస్టిక్ ల్యాబ్స్, క్లినికల ట్రయల్స్ మరియు క్లినిక్స్ కోసం ఒక సమగ్ర డిజిటల్ వేదికగా పనిచేస్తుంది, దీని ద్వారా అవి సులభంగా ఎఐ పరిష్కారాలను స్వీకరించి అమలు చేయగలవు. ఈ ప్రాజెక్ట్ ప్రభుత్వానికి పెద్ద ప్రాధాన్యం ఇచ్చిన సామాజిక మంచితనం కోసం ఎఐని ముఖ్యమైన టూల్‌గా పరిణమించడం, మరియు సాంకేతికతను పౌరులకు అందించడంలో కీలకమైనది.

ఈ ప్లాట్‌ఫామ్ ప్రధానంగా ఆరోగ్య సంరక్షణ అందించే విభాగాలపై ఎఐ ఆధారిత యాప్‌లను మౌలికంగా ప్రవేశపెడుతుంది. దీని ద్వారా యుస్‌యూ ప్రాంతాలు, టెక్నాలజీ అంగీకరణ అవరోధాలు మరియు ప్రాథమిక పెట్టుబడులు తగ్గించబడతాయి.

ఇది ఆరోగ్య సంరక్షణ సమస్యలను పరిష్కరించడానికి డయాగ్నొస్టిక్స్, క్లినికల్ నిర్ణయ మద్దతు, ఆస్పత్రుల పనితీరు మేనేజ్‌మెంట్, క్లినికల్ ట్రయల్స్ మరియు ప్రివెంటివ్ హెల్త్‌కేర్ వంటి అనేక కీలక అవసరాలను పరిష్కరిస్తుంది.

గ్లోబల్ మరియు దేశీయ ఆరోగ్య సంరక్షణ రంగం టెక్నాలజీ ఆధారితంగా మారడం ప్రారంభించడంతో, టేక్ సొల్యూషన్స్, భారతదేశంలో ఆర్థిక స్వయం యోగ్యతకు నూతన దారిని తీసుకురావడంలో నివేదిక పాత్ర పోషించనుంది.

ఆరోగ్య సంరక్షణ రంగంలో టెక్నాలజీ ఖర్చులు పెరుగుతున్న సమయంలో, ఈ ప్లాట్‌ఫామ్, దేశంలోని ఆరోగ్య సంరక్షణ పరికరాలపై ముఖ్యమైన ప్రభావం చూపిస్తూ, విస్తృతమైన ఆదాయ సృష్టికి దారితీయనుంది.

ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా టేక్ సొల్యూషన్స్ దేశీయ వృద్ధి లక్ష్యాలు మరియు సామాజిక సమానత్వాన్ని సాకారం చేసే దిశగా ముందడుగు వేసింది. విక్సిత భారతదేశం లక్ష్యంగా, ఈ టెక్నాలజీ ఆరోగ్య రంగంలో స్వదేశీ స్వాతంత్ర్యానికి అనుగుణంగా పనిచేస్తుంది, తద్వారా దేశవ్యాప్త ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయి.

## కేప్‌జెమిని: ఇండియా-ఫ్రాన్స్ ఇన్నోవేషన్ సంవత్సరం భాగస్వామి




కేప్‌జెమిని, భారతదేశం-ఫ్రాన్స్ ఇన్నోవేషన్ సంవత్సరం 2026కు ప్లాటినం భాగస్వామిగా చేరుకుంది. ఈ భాగస్వామ్యంతో, రెండు దేశాల మధ్య సాంకేతికతలో ఉన్న అభ్యుదయాన్ని వేగవంతం చేయడం మరియు అవి కలసి పనిచేయడానికి ఒక సాంఘిక వేదికను రూపొందించడం లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా, కేప్‌జెమిని రెండు దేశాల మధ్య వినూత్నులను కలుపుకోవడానికీ, భాగస్వామ్యాలను ఏర్పరచడానికీ, సమాచారం పంచుకోవడానికి ఒక డిజిటల్ వేదికను అభివృద్ధి చేసింది.

ఈ భాగస్వామ్యం కేప్‌జెమినికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆవిష్కరణ సామర్థ్యాలపై ఆధారపడి ఉంది. ఆవిష్కరణలను వేగవంతం చేయడం, వ్యాపారాలను మార్పులు తీసుకురావడం మరియు తదితర సాంకేతికతలను కలపడం వంటి నైపుణ్యాలను కలిగి ఉంది. కేప్‌జెమిని, సాంకేతికతలో ఉన్న అభివృద్ధిని మరింత ప్రగతి చెందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.

భారతదేశం మరియు ఫ్రాన్స్ రెండు దేశాలు, ప్రత్యేకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ×) వంటి రంగాల్లో, ఇన్నోవేషన్‌కు సంబంధించిన ఆలోచనలు మరియు వ్యూహాలను కలిసి పంచుకుంటున్నాయి. కేప్‌జెమిని ఈ సమన్వయాన్ని మరింత గాఢం చేయడంలో తన అనుభవాన్ని ఉపయోగించి, సాంకేతికతను ఆధారంగా ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం, పరిశ్రమల మధ్య సంబంధాలను మరింత మెరుగుపరచడం లక్ష్యంగా ఉంటుంది. 2026లో, ఈ భాగస్వామ్యం ఇన్నోవేషన్ రంగంలో కొత్త మైలురాయిగా నిలుస్తుంది. కేప్‌జెమిని సాంకేతికత ఆధారిత వ్యాపార పరిష్కారాలను అందిస్తూ, పరిశ్రమల మధ్య సహకారాన్ని ఒక సమర్థవంతమైన, వ్యవస్థాబద్ధమైన మార్గంలో చేయటానికి తన దృష్టిని కేంద్రీకరించింది.

## క్రోమా సమ్మర్ సేల్ ఏసీలు మరియు టీవీలపై 71% వరకు తగ్గింపు




క్రోమా, భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ రిటైలర్, తన సమ్మర్ సేల్ 2026ను ప్రారంభించింది, ఫిబ్రవరి 28 వరకు వినియోగదారులకు పలు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులపై అద్భుతమైన ఆఫర్‌లను అందిస్తోంది. ఈ సేల్‌లో, క్రోమా ఎయిర్ కండిషనర్లపై 71% వరకు తగ్గింపు, అలాగే వివిధ బ్యాంకు క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ ప్రయోజనాలు, మరియు ప్రత్యేక కార్డ్ డిస్కౌంట్‌లతో విలువైన ఆఫర్‌లు ఉన్నాయి. ముఖ్యంగా, కొత్త మోడళ్లలో, పాపులర్ బ్రాండ్లైన లాయిడ్, ఎల్జి, శాంసంగ్ మరియు బ్లూస్టార్ వంటి కంపెనీల ఎయిర్ కండిషనర్లపై ఆకర్షణీయమైన ధరలు అందుబాటులో ఉన్నాయి. సమ్మర్ సేల్‌లో, క్రోమా టెలివిజన్లపై కూడా ప్రత్యేక ఆఫర్‌లు అందిస్తోంది. పెద్ద-స్క్రీన్-ూజుణ మరియు ాజుణ టెలివిజన్లపై 69% నుండి 71% వరకు తగ్గింపు, మరియు బ్యాంకు క్యాష్‌బ్యాక్ వంటి ప్రయోజనాలు వినియోగదారులకు లభిస్తాయి. ఈ ఆఫర్‌లు వేసవి కంటే ముందే, వినోదం కోసం కుటుంబాలను ఒకచోట చేర్చేందుకు ఉద్దేశించినవి.

క్రోమా సమ్మర్ సేల్ ప్రత్యేకంగా వినియోగదారులను రిఫ్రిజరేటర్లు, ఎయిర్ కండిషనర్లు మరియు టెలివిజన్లపై మంచి ధరలతో ఆకట్టుకుంటుంది. ఈ సేల్ ద్వారా, వినియోగదారులు తమ గృహోపకరణాలను ఆధునీకరించుకోవటానికి ఉత్తమ అవకాశాలు పొందగలుగుతున్నారు.క్రోమా సమ్మర్ సేల్, వినియోగదారుల అవసరాలను ప్రాముఖ్యం చేస్తూ, ఉత్తమమైన ఫైనాన్సింగ్ ఎంపికలు మరియు విశ్వసనీయ నిపుణుల మార్గదర్శకత్వంతో, వేడి రోజుల్లో చల్లదనపు పరిష్కారాల కోసం అద్భుతమైన ఆఫర్‌లను అందిస్తున్నది.

## రఘు మాస్టర్ జడ్జిగా జీ తెలుగు ఆటాలో మరియు తారగెస్ట్‌గా స్ఫూర్తిదాయకమైన వారం





హైదరాబాద్, 20 ఫిబ్రవరి 2026: జీ తెలుగు, తెలుగు వినోద రంగంలో ప్రముఖ చానెల్, తన కొత్త డాన్స్ రియాలిటీ షో "ఆట"తో ప్రేక్షకులను విభిన్న విధాలుగా ఆకట్టుకుంటుంది. ఈ షోలో ప్రతి శనివారం, ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రేక్షకుల ముందుకు వస్తున్న నూతన ఎపిసోడ్లు ఆత్మకథనంతో, ఉత్కంఠభరితమైన ప్రదర్శనలతో కొత్త మలుపులను తీసుకుంటాయి. జీ5 లో ఈ ఎపిసోడ్లను 48 గంటల ముందుగానే చూడవచ్చు. "ఆట"ని సమర్థవంతంగా హోస్ట్ చేస్తున్న సుధీర్, తన జోష్ మరియు ఉత్సాహంతో షోలో సీజన్‌ను మరింత ఉత్సాహపరిచాడు. ఈ షోలో నలుగురు శక్తివంతమైన కోచులైన కవ్య, విశ్ణుప్రియా, వంశీ, సమీరా కలిసి 16 అద్భుతమైన డాన్సర్లను శిక్షణ ఇచ్చి, వారిని ఒకే దిశలో నడిపిస్తారు.

ఈ వారంలో ప్రేక్షకుల కోసం మరింత ఉత్తేజకరమైన సమయం ఉంటుంది, ఎందుకంటే ఈవెంట్లో రాంబా ప్రత్యేక జడ్జిగా జట్టులో చేరింది. ఆమె గ్లామర్, అనుభవం మరియు సమర్థమైన అవగాహన షోకు కొత్త ఉత్సాహాన్ని తీసుకురావటంతో పాటు, అద్భుతమైన హాస్యంతో ప్రేక్షకులను అలరిస్తుంది. అంతేకాకుండా, ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి మరియు విజయవంతమైన దర్శకుడు అనిల్ రావిపూడి ప్రత్యేక అతిథులుగా షోలో పాల్గొంటారు, వారి ఉల్లాసభరితమైన ఆటలు మరియు కథనాలతో ప్రత్యేక లభ్యాలు అందిస్తారు.

ఈ వారపు ఎపిసోడ్లలో డాన్స్ ప్రదర్శనలకు సంబంధించిన అద్భుతమైన కూర్పులతో పాటలు, భావోద్వేగపూరిత ప్రయాణాలు, కోచింగ్ శిక్షణ, అద్భుతమైన ప్రదర్శనలు మరియు వినోదభరితమైన క్షణాలు ప్రేక్షకులను ఉల్లాసపరుస్తాయి. "ఆట" మళ్లీ తన ఉత్కంఠభరితమైన కథనాలతో, ఆకట్టుకునే ప్రదర్శనలతో ప్రతి వీకెండ్‌లో తన కచేరీని కొనసాగిస్తుంది.

ఈ వారపు ఎపిసోడ్లను మిస్ చేయకండి! శనివారం మరియు ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగు ఛానెల్లో చూడండి!

## టాటా గ్రూప్ మరియు ఓపెన్‌ఏఐ మైత్రి




టాటా గ్రూప్ మరియు ఓపెన్‌ఏఐలు భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో మార్పును ప్రేరేపించేందుకు ఒక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా టాటా గ్రూప్ సంస్థలకు ఏఐ ఆధారిత నూతనతలను ప్రోత్సహించడంతో పాటు, భారతదేశంలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐ పౌరసరఫరా నిర్మాణం చేయడం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మరియు ఓపెన్‌ఏఐ కలిసి పరిశ్రమకు ప్రత్యేకమైన ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలను ప్రారంభిస్తాయి. ఈ భాగస్వామ్యం భారతీయ యువతకు ఏఐ శిక్షణ మరియు వనరులను అందించి, భారతదేశాన్ని గ్లోబల్ ఏఐ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉంది. ఈ భాగస్వామ్యం మరిన్ని ముఖ్యమైన అంశాలను కూడా కలిగి ఉంది, వీటితో భారతదేశంలో ఏఐ ప్రయోగాలు, నూతన అభివృద్ధి మరియు సామాజిక ప్రభావాలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఓపెన్‌ఏఐ తన ప్రముఖ "ఎజెంటిక్ ఏఐ" పరిష్కారాలను టీసీఎస్‌తో కలిసి పరిశ్రమలకు అనుకూలంగా అభివృద్ధి చేయడం ద్వారా, వివిధ రంగాల్లో ఇన్నోవేటివ్ పరిష్కారాలను తీసుకురానుంది.

## కోకా-కోలా ఇండియా తిరిగి తీసుకొచ్చిన రింజిం జీరా




కోకా-కోలా ఇండియా తన ప్రఖ్యాత రింజిం జీరాను కొత్త ప్రచారంతో తిరిగి మార్కెట్లోకి తీసుకొచ్చింది. "జీరెల్లో హీరా, రింజిం జీరా" అనే ఆలోచనతో ఈ ప్రచారం జీరా పానీయానికి మరింత వైవిధ్యాన్ని, ఆనందాన్ని తీసుకువస్తుంది. ఈ క్యాంపెయిన్, ప్రాచీన జ్ఞాపకాలను కొత్త రీతిలో నెరవేర్చిన గీతంతో, ఆర్.డి. బర్మన్ యొక్క "దునియా మే లోగో కో..." పాటను ఆధారంగా తీసుకొని, సుపరిచితమైన "బీరం..తరా తరా తారా.." ను "జీరా.."గా మారుస్తుంది. ఈ చిత్రం, సాధారణ రోజువారీ క్షణాలను చూపిస్తూ, రింజిం జీరా యొక్క ప్రత్యేక రుచిని, దానివల్ల కలిగే ఆనందాన్ని, మాటల్ని, ఆకర్షణలను ప్రదర్శిస్తుంది. 70 సంవత్సరాల వార్ధకంతో, రింజిం జీరా తాజాగా ఈ పాటతో అంగీకరించబడింది, ఇది భారతీయ వంటింటి కలలను ప్రతిబింబిస్తుంది. 250మి.లీ. ప్యాకేజీ 10 రూపాయల ధరతో అందుబాటులో ఉండే ఈ పానీయాన్ని ప్రజలకు మరింత సులభంగా అందిస్తుంది.

## ఏపీ బిసి ర్యాలీ: కుల గణనకు కొత్త ఊపులా



ఆంధ్రప్రదేశ్‌లో బీఎస్ వర్గం (బిసి) ప్రాతినిధ్యం మరియు కుల గణనపై కొత్త చర్చల మధ్య పెద్ద ర్యాలీ నిర్వహించబడుతుంది. భారత చైతన్య యువజన పార్టీ (బిసివైపి) "బిసి సింహ గర్జన" పేరుతో ఫిబ్రవరి 22న విజయవాడ పూలే అంబేద్కర్ గ్రౌండ్స్‌లో ఈ ర్యాలీని నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. ఈ ర్యాలీలో బిసి సమాజం నుండి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనటమే కాకుండా, కుల గణన నిర్వహించడమే కాకుండా బిసి పాండిత్య హక్కుల రక్షణ చట్టం అమలు, బిసి సంస్థలకు అదనపు ఆర్థిక బడ్జెట్, భూమి కేటాయింపు, 44% రిజర్వేషన్లను పెంచడం వంటి ముఖ్యమైన డిమాండ్లు కూడా నిలిపే అవకాశం ఉంది. బిసివైపి అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ పార్టీ భవిష్యత్తు కార్యాచరణను వివరించనున్నారు.

## ముత్తూట్ ఫైనాన్స్: అత్యధిక లాభం మరియు గ్రోత్



ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ డిసెంబరు 31, 2025 నాటికి కన్సాలిడేటెడ్ లోన్ ఆస్తుల నిర్వహణ (ఓయుఎం) ₹1,64,720 కోట్లు చేరుకుని, 48% సంవత్సరానికి వృద్ధి నమోదు చేసింది. ఈ ఏడాది 9 నెలల్లో కన్సాలిడేటెడ్ లాభం ₹7,209 కోట్లు కాగా, ఇది 84% వృద్ధిని సూచిస్తుంది. స్టాండలోన్ లోన్ ఆస్తుల నిర్వహణ ₹1,47,552 కోట్లు చేరగా, గోల్డ్ లోన్ ఓయుఎం ₹1,39,658 కోట్లు చేరింది. ఈ అనుకూల ఆర్థిక వాతావరణంలో, బంగారం ధరల పెరుగుదల, సులభమైన క్రెడిట్ యాక్సెస్ కారణంగా వినియోగదారులు ఎక్కువగా బంగారం రుణాలను తీసుకుంటున్నారు. ముత్తూట్ ఫైనాన్స్ నమ్మకమైన సేవలు మరియు సాంకేతిక ఆధారిత వృద్ధి ద్వారా ఈ విజయాన్ని సాధించింది.

## రుసాల్: అల్యూమినియం ఉత్పత్తిలో సర్క్యులర్ అభ్యుదయం

RUSAL

రుసాల్ తన 'అలో ఇనరహా' ప్రోగ్రామ్ కింద 75% రీసైకిల్ కంటెంట్‌తో అల్యూమినియం ఉత్పత్తులను తయారు చేసి, 3 టన్నుల సిఓ2 కంటే తక్కువ కార్బన్ ఫుట్‌ప్రింట్‌తో సర్క్యులర్ ఉత్పత్తి మోడల్‌ను ముందుకు తీసుకువెళ్లింది. ఈ విజయం ద్వారా, రీసైకిల్ చేయబడిన అల్యూమినియం మరియు 'అలో ఇనరహా' మిశ్రమంతో తయారైన అల్యూమినియం రోలింగ్ స్లాబ్స్ బేవరేజ్ కెన్స్ తయారీకి అందించబడుతున్నాయి. రుసాల్ భారతదేశంలోని ప్యాకేజింగ్ రంగంలో నూతన అవకాశం సృష్టిస్తున్నది, ఎందుకంటే అల్యూమినియం అనేక సార్లు రీసైకిల్ చేయదగినది, ఇది దేశం యొక్క సర్క్యులర్ ఆర్థికతా లక్ష్యాలను అందించడంలో సహాయపడుతుంది.

## ప్యూర్ ఎనర్జీ: వివాదాస్పద సోషల్ మీడియాలో విజయం




ప్యూర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన దావా కేసులో హైదరాబాదులోని సంసరెడ్డి జిల్లా కోర్టు ₹50 లక్షల నష్టపరిహారం నిర్ణయించింది. ఈ కోర్టు కేసు, సోషల్ మీడియా ఇనరీట్లున్సర్ అయిన ఆదిత్య ప్రభాకర్ పై ప్యూర్ ఎనర్జీకి పరాచికత, ఖ్యాతి నష్టం కలిగించిన దాడికి సంబంధించి ఉంది. కోర్టు ఆదేశించినట్లు, ఆదిత్య ప్రభాకర్ పై సరైన వాదనలు లేకుండా కోర్టు ముందుకు రాలేదు, అయితే ప్యూర్ ఎనర్జీ తనకు సంబంధించిన అన్ని అవాస్తవమైన మరియు దుర్ప్రచారం చేసిన వీడియోలను, వ్యాఖ్యలను తొలగించడానికి ఆదేశించబడింది. ఈ తీర్పు భారతదేశంలో స్టార్టప్ కంపెనీలకు ఒక ఉదాహరణగా నిలుస్తుంది, అవి తమ హక్కులను రక్షించుకునేందుకు గణనీయమైన న్యాయ సహాయం పొందగలుగుతున్నాయని చూపిస్తుంది.

## గోబౌల్ట్ మస్టాంగ్ భాగస్వామ్యంతో ₹3,000 కోటి లక్ష్యము




గోబౌల్ట్, భారతదేశంలోని వేయరబల్స్ మరియు ఆడియో బ్రాండ్, తన మస్టాంగ్ భాగస్వామ్యాన్ని విస్తరించి, పర్యవేక్షణ, లాభదాయకత మరియు బ్రాండ్ బలం పై దృష్టి పెట్టింది. ఈ భాగస్వామ్యంతో, గోబౌల్ట్ మూడు కొత్త మస్టాంగ్ స్మార్ట్‌వాచ్లను, "స్టాలియన్", "రేసర్", మరియు "మస్కుల్", మరియు ఒక "మస్టాంగ్ స్ప్రింట్" టిడబ్ల్యుఎస్ ను విడుదల చేసింది. ఈ ఉత్పత్తులు మస్టాంగ్ యొక్క ఆటోమోటివ్ ప్రదర్శనను ఆధారంగా రూపొందించబడ్డాయి మరియు కంపెనీని ప్రీమియం విభాగంలో మరింత ఉత్సాహంగా స్థాపిస్తుంది. గోబౌల్ట్ మానసికంగా మరియు డిజైన్-ప్రేరణ ఉత్పత్తుల ద్వారా దేశవ్యాప్తంగా కొత్త అవకాశాలను సృష్టిస్తోంది, మరియు 2027-28 నాటికి ₹3,000 కోట్లు ఆదాయం లక్ష్యంగా పెట్టుకుంది.

### ఎస్.ఎం.ఎఫ్.జి. ఇండియా క్రెడిట్

## పశు వికాస్ డే ద్వారా గ్రామీణ సంక్షేమం



ఎస్.ఎం.ఎఫ్.జి. ఇండియా క్రెడిట్, భారతదేశంలోని ప్రముఖ ఎన్బిఎఫ్‌సి, 2026 ఫిబ్రవరి 14న 8వ పశు వికాస్ డేను విజయవంతంగా నిర్వహించింది. "సర్వోత్తమ సేవ: పశు, కుటుంబం మరియు ప్రగతి" అనే అంశం ఆధారంగా ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో పశు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం మరియు సుస్థిర ప్రగతిని పెంచేందుకు పని చేసింది. మొత్తం 1.55 లక్షల మందికి లాభం చేకూరింది, ఇందులో 1.4 లక్షల పశువుల చికిత్స మరియు 14,000 మందికి ఆరోగ్యసేవలు అందించడం కూడా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో 47 చోట్ల పశు వికాస్ డే నిర్వహించి, 8,350 పశువులకు ఆరోగ్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామీణ భారతదేశంలో నేరుగా స్థిరమైన ప్రగతిని అందించడంలో ఎస్.ఎం.ఎఫ్.జి. ఇండియా క్రెడిట్ యొక్క గొప్ప దృష్టిని ప్రతిబింబిస్తోంది.




# రిటైర్ అవుతారా? రిటర్న్ అవుతారా?



**మళ్లీ రాజ్యసభ ఎన్నికల బరిలోకి శరద్ పవార్?-వరుసగా మూడోసారీ పెద్దల సభకు?-ఆయనకే ఛాన్స్ ఇవ్వాలనే యోచనలో ఎంవీఏ కూటమి- వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్‌లోని ఓ వర్గం**

ముంబై : మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం జరగబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. లేదు లేదు, కాదు కాదు అంటూనే రాజ్యసభ ఎన్నికల బరిలోకి దిగేందుకు ఎన్‌సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ రెడీ అవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో విస్తృతమైన పరిచయాలతో పాటు సుదీర్ఘ అనుభవం, జాతీయ స్థాయిలో పేరు కలిగిన 85 ఏళ్ల శరద్ పవార్‌ను రాజ్యసభకు పంపాలని యోచిస్తోంది. మహారాష్ట్రలోని 7 రాజ్యసభ సీట్లకు మార్చి 16న ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలోని ఎమ్మెల్యేల సంఖ్యాబలం పరంగా మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి ఒకే ఒక్కరిని రాజ్యసభకు పంపగలుగుతుంది. ఆ ఒక్క అవకాశాన్ని శరద్ పవార్ పొందబోతున్నారనే చర్చ జరుగుతోంది. అయితే దీన్ని కాంగ్రెస్‌లోని ఓ వర్గం వ్యతిరేకిస్తోంది.

**వరుసగా మూడోసారి రాజ్యసభకు శరద్ పవార్**

రాజ్యసభకు వెళ్లాలనే కోరిక తనకు లేదని శరద్ పవార్ ఇంతకుముందే పలుమార్లు స్పష్టం చేశారు. అయితే, అజిత్ పవార్ మరణంతో రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారిన దృష్ట్యా ఆయన రాజ్యసభకు వెళ్లేందుకు మొగ్గుచూపుతారనే అంచనాలు వెలువడుతున్నాయి. తన పార్టీ ఎన్‌సీపీ (ఎస్పీ) కోసం కాకుండా, ప్రతిపక్ష ఎంవీఏ కూటమి భవిష్యత్తు కోసం రాజ్యసభ ఎన్నికల బరిలోకి దిగేందుకు శరద్ పవార్ సిద్ధం అవుతున్నారనే ప్రచారం జరుగుతోంది. గత ఆరు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న శరద్ పవార్, ఇప్పటివరకు కేవలం రెండుసార్లే రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. 2014లో భారత రాజకీయాల్లో బీజేపీ ప్రభంజనం మొదలయ్యాక, శరద్ పవార్ రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. ఈవిధంగా 2014, 2020లో రాజ్యసభకు ఆయన ఎన్నికయ్యారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా ఉన్న శరద్ పవార్ పదవీకాలం 2026 ఏప్రిల్తో ముగియనుంది. దీంతో వరుసగా మూడోసారి ఆయన్ను రాజ్యసభకు పంపి, జాతీయస్థాయిలో ప్రతిపక్ష ఇండియా కూటమి వాణిని బలోపేతం చేయాలని విపక్షాలు భావిస్తున్నాయి.

**'మహా' రాజ్యసభ ఎన్నికల్లో ఎవరి బలం ఎంత?**

రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్‌ను ఫిబ్రవరి 18వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మహారాష్ట్రలో మొత్తం 288 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. రాజ్యసభ ఎన్నికల్లో ఒక సీటును గెలవాలంటే కనీసం 37 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమిలో శరద్ పవార్ ఎన్‌సీపీ, కాంగ్రెస్, ఉద్ధవ్ శివసేన ఉన్నాయి. ఈ కూటమికి 50 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. అత్యధికంగా ఉద్ధవ్ శివసేనకు 20 మంది, కాంగ్రెస్‌కు 16 మంది, శరద్ ఎన్‌సీపీకి 10 మంది, సమాజ్ వాదీ పార్టీకి ఇద్దరు, పీజాంట్స్ అండ్ వర్కర్స్, సీపీఐ పార్టీలకు చెరొక ఎమ్మెల్యేలు ఉన్నారు. 7 రాజ్యసభ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో ఒకే ఒక సీటును గెలిచే బలం మహా వికాస్ అఘాడీ కూటమికి ఉంది.

ఇటీవలి కాలంలో శరద్ పవార్ ఎన్‌సీపీ, బీజేపీ మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యంపై రాజకీయ వర్గాల్లో హాట్ డిబేట్ నడుస్తోంది. శరద్ పవార్ ఎన్‌సీపీ భవిష్యత్తులో బీజేపీలో విలీనం అవుతుందనే ఆందోళన కాంగ్రెస్‌లోని ఒక వర్గం నేతల్లో వ్యక్తమవుతోంది. ఈ రాజ్యసభ ఎన్నికల్లో విపక్ష ఎంవీఏ కూటమికి లభించే ఒక్కగానొక్క రాజ్యసభ సీటును శరద్ పవార్‌కే కేటాయిస్తే, భవిష్యత్తులో కూటమి ఇబ్బంది పడాల్సి వస్తుందనే అభిప్రాయాన్ని కొందరు కాంగ్రెస్ నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ బీజేపీతో శరద్ పవార్ ఎన్‌సీపీ చేతులు కలిపితే, ఈ ఒక్కగానొక్క రాజ్యసభ సీటు కూడా అధికార మహాయుతి కూటమి ఖాతాలోకి వెళ్లిపోతుందని వారు వాదిస్తున్నారు. ఎంవీఏ కూటమి తరఫున ఇప్పటికే వంసగా రెండుసార్లు శరద్ పవార్‌ను రాజ్యసభకు పంపినందున, ఈసారి మరొక విపక్ష పార్టీకి రాజ్యసభ సీటును ఇవ్వాలని కోరుతున్నారు. 85 ఏళ్ల వయసులో ఉన్న శరద్ పవార్‌కు ఈసారి రాజ్యసభ ఛాన్స్ లభించకుంటే, ఆయన రాజకీయాల నుంచి రిటైర్ అయినట్టుగా భావించాల్సి ఉంటుంది.

**ఎంవీఏ కూటమితోనే కలిసి పోటీ చేస్తాం : సుప్రియా సూలే**

"మేం ఈ రాజ్యసభ ఎన్నికల్లో మహావికాస్ అఘాడీ కూటమితోనే కలిసి పోటీ చేస్తాం. రాబోయే ఎనిమిది, పది రోజుల్లో మహావికాస్ అఘాడి కూటమి నాయకుల సమావేశం జరుగుతుంది. దీనిలో రాజ్యసభ అభ్యర్థిత్వంపై చర్చిస్తాం. అందరం కలిసి తుది నిర్ణయాన్ని తీసుకుంటాం" అని ఈటీవీ భారత్‌తో శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే చెప్పారు.

**రాజ్యసభలో తాత, మనవడు?**

ఎమ్మెల్యేల సంఖ్యాబలం పరంగా అజిత్ పవార్ ఎన్‌సీపీ ప్రస్తుతం స్ట్రాంగ్ పొజిషన్‌లో ఉంది. ఆ పార్టీకి 40 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అంటే అజిత్ పవార్ ఎన్‌సీపీ ఒంటరిగానే రాజ్యసభకు అభ్యర్థిని ఎన్నుకోగలదు. ఈసారి అజిత్ ఎన్‌సీపీ తరఫున రాజ్యసభ సీటును అజిత్ పవార్ పెద్ద కొడుకు పార్థ్ పవార్‌కు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. పార్థ్ పవార్ పేరును అజిత్ ఎన్‌సీపీ అధినేత్రి సునేత్రా పవార్ ఖరారు చేశారని పార్టీ వర్గాలు అంటున్నాయి. ప్రారంభంలో, అజిత్ పవార్ చిన్న కొడుకు జై పవార్ పేరును రాజ్యసభ స్థానానికి పరిశీలించారని సమాచారం. అయితే తనకే ఆ అవకాశాన్ని ఇవ్వాలని పార్థ్ పవార్ పట్టుబట్టినట్లు తెలుస్తోంది. అటు పార్థ్ పవార్, ఇటు శరద్ పవార్ ఎన్నిక ఖరారైతే త్వరలోనే రాజ్యసభలో తాత, మనవడును చూస్తాం.

**కోర్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం: ఎన్‌సీపీ**

"పార్థ్ పవార్‌కు రాజ్యసభ సీటును ఖరారు చేసే అంశంపై ఎన్‌సీపీ కోర్ కమిటీ సమావేశంలో చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటాం. ఎన్‌సీపీ కోర్ కమిటీతో పాటు మిత్రపక్షాలు బీజేపీ, శిందే శివసేన కూడా పార్థ్ పవార్ పేరుకు అంగీకారం తెలిపాయి. మూడు పార్టీల మద్దతుతో పార్థ్ పవార్‌ను రాజ్యసభకు నామినేట్ చేసే అవకాశం ఉంది" అని ఎన్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ తత్కరే 'ఈటీవీ భారత్'కు చెప్పారు.

**ప్రతిపక్షాలకు బలమైన గొంతుక ఆయనే**

మహారాష్ట్రలో ప్రతిపక్షాలకు బలమైన గొంతుకగా శరద్ పవార్ నిలుస్తున్నారు. 85 ఏళ్ల వయసులోనూ ఆయన రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. గత 60 ఏళ్లలో ఆయన మొత్తం 14 ఎన్నికల్లో పోటీ చేసి ఎప్పుడూ ఓడిపోలేదు. అందుకే పార్టీలోని, రాజకీయ వర్గాల్లోని చాలామంది శరద్ పవార్ మళ్లీ రాజ్యసభకు వెళ్లాలని కోరుకుంటున్నారు. ప్రస్తుత సమీకరణాల ప్రకారం, శరద్ పవార్ బీజేపీతో చేతులు కలిపే అవకాశాలే లేవని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

**ఎన్‌సీపీల విలీనం జరుగుతుందా?**

శరద్ పవార్ ఎన్‌సీపీ, అజిత్ పవార్ ఎన్‌సీపీ ఏకం అవుతాయా? అది సాధ్యమయ్యే విషయమేనా? అనే దానిపై మహారాష్ట్ర ప్రజల్లో ఇప్పటికీ చర్చ జరుగుతోంది. జనవరి 28న విమాన ప్రమాదంలో అజిత్ పవార్ చనిపోయిన తర్వాత ఈ చర్చలు మరింత ఊపందుకున్నాయి. అజిత్ మరణించిన వెంటనే, ఆయన భార్య సునేత్రా పవార్ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. గతంలో అజిత్ పవార్, శరద్ పవార్ ఎన్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్ మధ్య ఇరు పార్టీల విలీనంపై చర్చలు జరిగాయనే అంశం తెరపైకి వచ్చింది. సునేత్రా పవార్ డిప్యూటీ సీఎం కావడంతో ప్రస్తుతానికి ఈ అంశం అటకెక్కింది. శరద్ పవార్ మళ్లీ రాజ్యసభకు వెళ్తే, రాష్ట్రంలో రెండు ఎన్‌సీపీల విలీన ప్రయత్నాలు ఆగిపోతాయనే అభిప్రాయం కూడా కొందరిలో వ్యక్తమవుతోంది. శరద్ పవార్ తన ఎన్‌సీపీ రాష్ట్ర పగ్గాలను ఎవరికి అప్పగిస్తారనే దానిపైనా సస్పెన్స్ నెలకొంది. ఈ నిర్ణయాలన్నీ మహారాష్ట్రలోని రాజకీయ సమీకరణాలపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

# 'సర్' విధుల్లో జ్యుడిషియల్ అధికారులు..

**సుప్రీం కోర్టు అసాధారణ నిర్ణయం**
**మమత సర్కార్, ఈసీల మధ్య నిందలపర్వం**
**ఇది దురదృష్టకర పరిణామమని ధర్మాసనం ఆవేదన**



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం మధ్య నిందల పర్వం కొనసాగుతోందని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇది దురదృష్టకర పరిణామమని అభిప్రాయపడింది. ఈ సందర్భంగా అసాధారణ నిర్ణయం తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం ఈ ప్రక్రియలో సాయం చేసేందుకు జ్యుడిషియల్ అధికారులను నియమించాలని హైకోర్టుకు ఆదేశించింది. ఎస్ఐఆర్ దరఖాస్తులపై వచ్చే అభ్యంతరాలను ఈ అధికారులు పరిశీలిస్తారని స్పష్టం చేసింది.

రాష్ట్రంలో కొనసాగుతున్న 'సర్' ప్రక్రియ పరిశీలనకు గ్రేడ్ ఏ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరును ప్రస్తావిస్తూ.. "రెండు రాజ్యాంగబద్ధ విభాగాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం కొనసాగుతుండటం దురదృష్టకర పరిణామం. ఇది వ్యవస్థల మధ్య అపనమ్మకాన్ని రుజువు చేస్తోంది. అభ్యంతరాల స్వీకరణ దశలో ఈ ప్రక్రియ ఆగిపోయింది" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే 'సర్' ప్రక్రియ కోసం జ్యుడిషియల్ అధికారులతోపాటు మాజీ న్యాయమూర్తుల సాయం తీసుకోవాలని, సంబంధిత అధికారులను నియమించుకోవాలంటూ కలకత్తా హైకోర్టుకు ఆదేశాలు జారీ చేసింది.

# ఏఐ సమ్మిట్‌లో ఏపీఈపీడీసీఎల్ జిఐఎస్ మ్యాపింగ్



విశాఖపట్నం, ఫిబ్రవరి 20: న్యూఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఏఐ సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) సీఎండి ఇమ్మడి పృథ్వీ తేజ్ పాల్గొని, సంస్థలో అమలులో ఉన్న అత్యాధునిక జిఐఎస్ మ్యాపింగ్ వ్యవస్థపై రూపొందించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు.

ఈ సమ్మిట్‌లో ప్రపంచ స్థాయి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణులు, ఇంధన రంగ నిపుణులు, విధాన నిర్ణేతలు, సాంకేతిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ లో అమలవుతున్న డిజిటల్ మార్పులు, ముఖ్యంగా ఎండ్-టు-ఎండ్ జిఐఎస్ ఆధారిత ఆస్తి మ్యాపింగ్, డిజిటల్ ట్విన్ కాన్సెప్ట్, మరియు ఏ ఐ ఆధారిత గ్రిడ్ విశ్వసనీయత వ్యవస్థపై వివరణాత్మకంగా ప్రదర్శించారు.

ఏపీఈపీడీసీఎల్ ఇప్పటికే తన పరిధిలోని విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లు, సబ్‌స్టేషన్లు వంటి అన్ని నెట్‌వర్క్ ఆస్తులను పూర్తిగా జిఐఎస్ లో మ్యాప్ చేసి, వాటిని ఒక సమగ్ర డిజిటల్ ఎకోసిస్టమ్‌గా అభివృద్ధి చేసింది. ఈ జిఐఎస్ వ్యవస్థను ఎస్ఏపి ఈ ఆర్ పి , అవుటేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఓఎంఎస్), మొబైల్ ఫీల్డ్ యాప్స్‌తో అనుసంధానం చేయడం ద్వారా రియల్‌టైమ్ మానిటరింగ్, వినియోగదారులకు వేగవంతమైన సేవల అందజేత సాధ్యమవుతోంది.

అదేవిధంగా, ఏ ఐ ఆధారిత ఎలక్ట్రిక్ గ్రిడ్ రిలయబిలిటీ సిస్టమ్ ద్వారా స్మార్ట్‌ఫోన్ ఆధారిత తనిఖీలతో వాలిన స్థంభాలు, క్రాస్‌ఆర్మ్ టిల్ట్, విరిగిన,తుప్పు, భద్రతా లోపాలను గుర్తించే విధానాన్ని వీడియోలో ప్రదర్శించారు. ఈ విధానం ద్వారా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ద్వారా గ్రిడ్ విశ్వసనీయతను మరింత బలోపేతం చేయవచ్చని వివరించారు.

ఈ ప్రదర్శనకు సమ్మిట్‌లో విశేష స్పందన లభించింది. సంప్రదాయ విద్యుత్ పంపిణీ సంస్థను సాంకేతిక ఆధారిత, డిజిటల్‌గా సమగ్ర వ్యవస్థగా మారుస్తున్న ఉత్తమ నమూనాగా ఏపీఈపీడీసీఎల్ ను ప్రశంసించారు.

ఏపీఈపీడీసీఎల్ భవిష్యత్ చర్యల్లో భాగంగా ఏ ఐ ఆధారిత కమర్షియల్ లాస్ డిటెక్షన్, ఇంటెలిజెంట్ యుటిలిటీ ఆపరేషన్ సెంటర్ (ఐయుఓసి) స్థాపన, రియల్‌టైమ్ ఫీడర్ మానిటరింగ్, డిమాండ్ రెస్పాన్స్ వంటి ఆధునిక విధానాలను అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

డిజిటలైజేషన్ నుండి స్పేషియల్ ఇంటెలిజెన్స్ దిశగా ఏపీఈపీడీసీఎల్ చేసిన ఈ ప్రయాణం దేశానికి, అంతర్జాతీయ వేదికలకు ఆదర్శంగా నిలుస్తుందని సీఎండి పృథ్వీతేజ్ తెలిపారు.

# ఏఐ సమ్మిట్లో కాంగ్రెస్ వినూత్న నిరసన

**'చొక్కాలు విప్పి' యూత్ కాంగ్రెస్ నేతల పెరేడ్-ప్రధాని మోదీపై ధ్వజమెత్తిన రాహుల్, ఖర్గే**

**యూత్ కాంగ్రెస్ 'అర్ధనగ్న' ప్రదర్శన-పై బీజేపీ తీవ్ర ఆగ్రహం**

న్యూఢిల్లీ : ఢిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన చేపట్టారు. హాల్ నంబర్ 5లోకి ప్రవేశించిన సుమారు 10 మంది నిరసనకారులు ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చిత్రాలతో కూడిన టీ-షర్టులతో ఆందోళన చేశారు. ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ను విమర్శిస్తూ, ప్రధాని మోదీ ట్రంప్తో రాజీపడ్డారని ఆరోపించారు. యూత్ కాంగ్రెస్ నిరసనలు చేపట్టిన నేపథ్యంలో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకుని తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటన తర్వాత భారత్ మండపం లోపల భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

**వాళ్లు రాహుల్ గాంధీ సైనికులు**

మరోవైపు ఏఐ సమ్మిట్ దగ్గర చేపట్టిన నిరసనను యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ సమర్థించారు. ఈ నిరసన దేశవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతలోని ఆగ్రహానికి ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. 'ఈ రోజు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఏఐ సమ్మిట్ వద్దకు వెళ్లి ప్రధాని మోదీ రాజీపడ్డారని నినాదాలు చేశారు. ఈ ఆగ్రహం కేవలం మా కార్యకర్తలది మాత్రమే కాదు. నేడు నిరుద్యోగులుగా ఉన్న యువతది. మన ప్రధాని రాజీపడ్డారని వారిలో ప్రతి ఒక్కరికీ తెలుసు. అమెరికాతో చేసుకున్న ట్రేడ్ డీల్ వల్ల మన రైతులు, పౌరులు నష్టపోతారు. ఈ ఒప్పందం వల్ల కేవలం అమెరికాకు మాత్రమే ప్రయోజనం. కనుక ప్రజల తరఫున గళమెత్తడం మా బాధ్యత. మన దేశంలో ప్రజాస్వామ్యం ఉంది. కనుక మేము ఎక్కడైనా శాంతియుతంగా నిరసన చేపట్టవచ్చు' అని అన్నారు. నిరసనకారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పోలీసులు చేసిన ప్రకటనపై స్పందిస్తూ, తమ పార్టీ కార్యకర్తలు దేనికీ వెనకడుగు వేయరని చిబ్ చెప్పారు. "బీజేపీ ఏ స్థాయికైనా వెళ్లవచ్చు. కానీ మేము రాజ్యాంగ సైనికులం, రాహుల్ గాంధీ సైనికులం. మేము వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు. దేశ యువత కోసం నిరంతరం గళమెత్తుతూనే ఉంటాం."

ఐవైసీ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్, అన్నారు.

**క్యారెక్టర్ లేదు, బుద్ధిలేదు!!**

యూత్ కాంగ్రెస్ చేపట్టిన అర్ధనగ్న నిరసనపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా నిప్పులు చెరిగారు. యూత్ కాంగ్రెస్ చర్యను 'క్యారెక్టర్ లేని, బుద్ధిలేని చర్య'గా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ దేశ పురోగతిని అణగదొక్కుతోందని, ఇది మన దేశ విజయాలకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన అని పేర్కొన్నారు.

"కాంగ్రెస్ మరోసారి తన నైజాన్ని నిరూపించుకుంది. వారి దృష్టిలో ఏఐ అంటే 'ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్', 'యాంబిషియస్ ఇండియా', 'ఆస్పిరేషన్ ఇండియా' కాదు. వారి దృష్టిలో ఏఐ అంటే యాంటీ ఇండియా. అది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు. అది యాంటీ నేషనల్ కాంగ్రెస్. మన ఏఐ సమ్మిట్ను ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్, ఐరాస సెక్రటరీ జనరల్, శామ్ ఆల్ట్మాన్, సుందర్ పిచాయ్ లాంటి వారందరూ కొనియాడుతున్నారు. చివరకు కాంగ్రెస్ నేత శశిథరూర్ కూడా ఈ సమ్మిట్ అద్భుతమని అన్నారు. కానీ రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నిరసన చేస్తోంది. ఇది క్యారెక్టర్ లేని, బుద్ధిలేని చర్య. ఇది బీజేపీకో, ప్రధాని మోదీకో వ్యతిరేకంగా చేస్తున్న నిరసన కాదు. ఇది భారతదేశ విజయాలకు వ్యతిరేకంగా చేస్తున్న నిరసన."అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి - షెహజాద్ పూనావాలా




ఆగ్రహం వ్యక్తం చేసాడు

**అర్బన్ నక్సలైట్స్!**

యూత్ కాంగ్రెస్ కార్యకర్తల చర్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. "ఈ చర్య కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఏఐ సమ్మిట్పై వారు విరుచుకుపడ్డారు. ఇది భారత్ వ్యతిరేక కాంగ్రెస్. వారు దేశానికి క్షమాపణ చెప్పాలి. వారు అర్బన్ నక్సలైట్స్ మాదిరిగా ప్రవర్తిస్తున్నారు" అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి విమర్శించారు.

**రాహుల్ ఫైర్**

అంతకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏఐ సమ్మిట్పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. "భారతదేశ ప్రతిభను, డేటాను ఉపయోగించుకోవడానికి బదులుగా, ఈ సదస్సును ఒక పీఆర్ స్టంట్గా మార్చారు. ఇక్కడ భారతీయ డేటా విక్రయానికి పెట్టి, చైనా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు" అని విమర్శించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఈ ఏఐ సమ్మిట్ అస్తవ్యస్తంగా ఉందని ఆరోపించారు. 'ప్రపంచానికి భారత్ డిజిటల్, ఏఐ సామర్థ్యాలను చాటిచెప్పాల్సిన కార్యక్రమాన్ని, మోదీ సర్కార్ తన ప్రచార పిచ్చితో గందరగోళంగా మార్చిందని' విమర్శించారు. ప్రదర్శకులు, సందర్శకులు కనీసం నీరు, ఆహారం లాంటి ప్రాథమిక సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా యూత్ కాంగ్రెస్ ఏఐ సమ్మిట్ వద్ద నిరసన చేపట్టడం గమనార్హం.

# పాకిస్థాన్ సైనికుల కిడ్నాప్

# బలోచ్ లిబరేషన్ ఆర్మీ దురాగతం



ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లో మరోసారి ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాకిస్థాన్ సైనికుల్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ కిడ్మాప్ చేసింది. ఈ మేరకు ఓ వీడియోని విడుదల చేసింది. ఆ వీడియోలో పాక్ సైనికులు బీఎల్ఏ నుంచి తమని సురక్షితంగా కాపాడమని వేడుకుంటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఈ అంశం దాయాది దేశంలో చర్చకు దారి తీసింది. బీఎల్ఏ విడుదల చేసిన వీడియోలో.. పలువురు పాక్ సైనికులు తమ సైనిక గుర్తింపు కార్డులను చూపిస్తూ.. "మమ్మల్ని రక్షించండి" అని కన్నీళ్లు పెట్టుకుని, పాక్ సర్కారును వేడుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. అయితే,'మీ సైనికుల్ని మేం కిడ్నాప్ చేశాం' అంటూ బీఎల్ఏ విడుదల చేసిన వీడియోల్ని పాక్ సైన్యం ఖండించింది. మా సైనికులు సురక్షితంగా ఉన్నారు. మీరు మా సైనికుల్ని కిడ్నాప్ చేయలేదు'అని ఖండించింది.

బలోచ్ లిబరేషన్ ఆర్మీ కిడ్నాప్ చేసిన ఎనిమిది మంది పాక్ సైనికుల కిడ్నాప్ అనంతరం పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు అల్టిమేటం జారీ చేసింది. పాక్ కిడ్నాప్ చేసిన బీఎల్ఏ ప్రతినిధుల్ని వారంలో విడుదల చేయాలని ఆదేశించింది. ఆ గడువు ముగిసేలోపు చర్యలు తీసుకోకపోతే తాము కిడ్నాప్ చేసిన సైనికులను హత మారుస్తామని హెచ్చరించింది.

అయితే,ఆ హెచ్చరికల్ని పాక్ ప్రభుత్వం పట్టించుకోలేదు. మీరు కిడ్నాప్ చేసింది మా సైనికుల్ని కాదని తేల్చి చెప్పింది. దీంతో ప్రభుత్వం తీరుపై కిడ్నాప్‌కు గురైన పాక్ సైనికుల అసహనం వ్యక్తం చేశారు.బలోచ్ మమ్మల్ని కిడ్నాప్ చేసింది. అయినా మీరు మమ్మల్ని పాక్ ఆర్మీకి చెందిన వారు కాదని ఎలా చెబుతారని పాక్ సైనికులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. బలోచ్ మీడియా ప్రతినిధి హక్కాల్ విడుదల చేసిన ఆ వీడియోలో ఆర్మీ దుస్తులు ధరించిన ఎనిమిది మంది ఆర్మీ సైనికులు ఉన్నారు.

ఆ వీడియోలో ఓ పాక్ ఆర్మీ సైనికుడు ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. పాక్ ఆర్మీ ఐడీ కార్డు కెమెరాకు చూపిస్తూ .. ఇదిగో చూడండి. ఇది దేశ ఆర్మీ నాకు జారీ చేసింది. నా తండ్రి వికలాంగుడు. నేనే మా ఇంట్లో పెద్దవాడిని. మేము మీ సిబ్బంది కాదని చెప్పి అన్యాయం చేయొద్దు. మేం మీ సిబ్బంది కాదని మీరు చెప్పినట్లయితే.. మీరు నన్ను ఎందుకు నియమించారు? వీడియో నకిలీదని మీరు ఎందుకు చెబుతున్నారు?'అని ప్రశ్నించాడు. పాక్ సైనికులు ఇలా ప్రశ్నించడంతో షరీఫ్ ప్రభుత్వం సందిగ్ధంలో పడినట్లు తెలుస్తోంది.

పాక్ సైన్యం ఇచ్చిన వివరణపై బలోచ్ ప్రతినిధులు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ సైనికులు సురక్షితంగా ఉంటే.. మేం ఎవరిని కిడ్నాప్ చేశాం?. వీడియోల్లో ఉన్నది ఎవరు? అని ప్రశ్నిస్తున్నారు.

# ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు ఏఐ ఫలాలు

**భారత్, అమెరికా టెక్ భాగస్వామ్యం కీలకం-సముద్ర గర్భ కేబుల్స్‌కు గేట్‌వేగా విశాఖపట్టణం- రూ.1.36 లక్షల కోట్లతో వైజాగ్‌లో ఫుల్ స్టాక్ ఏఐహబ్-గూగుల్ ఫీచర్ల వినియోగం భారత్‌లోనే ఎక్కువ-ఏఐ సమ్మిట్లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కీలక ప్రకటనలు**




న్యూఢిల్లీ : 'ఇది వేగవంతమైన పురోగతి, కొత్త ఆవిష్కరణల యుగం'అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. అయితే వీటితో అత్యుత్తమ ఫలితాలే వస్తాయని కచ్చితంగా చెప్పలేమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లాంటి కొత్త ఆవిష్కరణలతో అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐ ఫలాలు ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు చేరేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉందని సుందర్ పిచాయ్ పేర్కొన్నారు.

అమెరికా సారథ్యంలోని టెక్ కూటమి 'పాక్స్ సిలికా'లో భారత్ చేరికపై ఢిల్లీలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికాల మధ్య టెక్ భాగస్వామ్యం అత్యంత కీలకమైందన్నారు. 'పాక్స్ సిలికా' కూటమిలోకి భారత్ చేరనున్న నేపథ్యంలో ఆ కూటమిలోని అన్ని దేశాలకు పిచాయ్ అభినందనలు తెలిపారు. అమెరికా సారథ్యంలోని 'పాక్స్ సిలికా' కూటమిలో చేరిక వల్ల ఏఐ టెక్నాలజీ, సెమీ కండక్టర్లు, అరుదైన ఖనిజ నిక్షేపాలతో ముడిపడిన అంతర్జాతీయ సప్లై చైన్లకు భద్రత, రక్షణ లభిస్తాయన్నారు.

భారత ప్రభుత్వంతో కలిసి ఏఐ యాప్స్ తెస్తాం

'ఏఐ విభాగంలో భారత్ అసాధారణమైన భవిష్యత్తును చూడబోతోంది. ఇందుకోసం మేం కూడా పూర్తి సహకారాన్ని అందిస్తాం. కొత్త ప్రోడక్ట్స్, సామర్థ్యం పెంపు, మౌలిక వసతుల పెంపు ద్వారా చేయూతను అందిస్తాం. భారతీయ కస్టమర్లు, వ్యాపారాలు, డెవలపర్ల కోసం ఏఐ ప్రోడక్ట్స్, సాఫ్ట్‌వేర్లను తయారు చేసే దిశగా ప్రస్తుతం కసరత్తు చేస్తున్నాం. ఏఐ కోచ్ సాఫ్ట్‌వేర్ కోసం 22 గెమ్మా ఓపెన్ సోర్స్ లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్‌ను ఇప్పటికే విడుదల చేశాం' 'కొత్త ఏఐ ప్రోడక్ట్స్ అభివృద్ధి విషయంలో మేం భారత ప్రభుత్వంతోనూ కలిసి పనిచేస్తున్నాం. రైతులకు సకాలంలో వాతావరణ సూచనలను అందించే, రోగుల్లో డయాబెటిక్ రెటినోపతిని గుర్తించే ఏఐ యాప్‌లను ప్రభుత్వంతో కలిసి తీసుకురాబోతున్నాం.వీలైనన్ని ఎక్కువ భారతీయ భాషల్లో ఈ యాప్‌లు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు.

ఆ ఫీచర్లను భారత్‌లోనే ఎక్కువ వినియోగిస్తున్నారు

'సర్కిల్ టు సెర్చ్, లెన్స్ లాంటి గూగుల్ స్కామ్ డిటెక్షన్ ఫీచర్లను ప్రపంచంలో ఎక్కువగా భారత్‌లోనే వినియోగిస్తున్నారు. జెమిని యాప్ వినియోగం యావత్ ప్రపంచంలో శరవేగంగా పెరుగుతోంది. ఆ యాప్ 10 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంది. ఎంతోమంది భారతీయ కంటెంట్ క్రియేటర్లు యూట్యూబ్ ద్వారా ప్రపంచానికి భారతీయ సంగీతం, కళలు, సంస్కృతిని చూపిస్తున్నారు'

'భారతీయులకు ఏఐ స్కిల్స్‌ను నేర్పడంపైనా మేం ఫోకస్ పెట్టాం. ఇందుకోసం గూగుల్ ఏఐ స్కిల్స్ ప్రోగ్రాం నడుస్తోంది. కోటిమంది భారతీయులకు ఏఐ టూల్స్‌పై అవగాహన కల్పించాలని మేం టార్గెట్‌గా పెట్టుకున్నాం. విద్యార్థులు, కొత్తగా టెక్ ప్రొఫెషన్స్‌లోకి ఎంటరయ్యే వారికి గూగుల్ ఏఐ సర్టిఫికెట్లను జారీ చేసేందుకు మేం వాధ్వానీ ఏఐ కంపెనీతో కలిసి పనిచేస్తున్నాం. ఈ వారం ఆరంభంలోనే దీనిపై నిర్ణయం జరిగింది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ చెప్పారు.

సముద్ర గర్భ ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్‌కు గేట్‌వేగా విశాఖపట్టణం

'భారత్‌లోనే తొలి ఫుల్ స్టాక్ ఏఐ హబ్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో ఏర్పాటు చేయబోతున్నాం. ఇందుకోసం రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడి పెడతాం. ఆ ఏఐ హబ్ సామర్థ్యం గిగావాట్ల స్థాయిలో ఉంటుంది. దానివల్ల దేశవ్యాప్తంగా ప్రజలకు ఉద్యోగాలు, ఏఐ టెక్నాలజీ ఫలాలు, కొత్త వ్యాపార అవకాశాలు లభిస్తాయి. భారత్, అమెరికాల మధ్య డిజిటల్ ట్రేడ్ రూట్ల ఏర్పాటులోనూ గూగుల్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇరుదేశాల నడుమ వారధిగా పనిచేస్తుంది. అందుకోసం విశ్వసనీయమైన డిజిటల్ ప్రోడక్ట్స్, సముద్రగర్భ కేబుల్స్, ఏఐ హబ్‌లు అవసరం'

'ఇండియా- అమెరికా కనెక్ట్ కార్యక్రమాన్నీ మేం ఇప్పటికే ప్రకటించాం. దీనిలో తొలి ప్రధాన అంతర్జాతీయ సముద్ర గర్భ గేట్‌వేగా విశాఖపట్నం నిలుస్తుంది. వైజాగ్ నుంచి సింగపూర్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల వరకు సముద్ర గర్భ ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్ కనెక్ట్ అవుతాయి.

ముంబయి టు పశ్చిమ ఆస్ట్రేలియా వరకూ సముద్ర గర్భ కేబుల్స్ ఏర్పాటు అవుతాయి. కొత్తగా అమెరికా ఏర్పాటు చేసిన పాక్స్ సిలికా కూటమి ఈవిధమైన సప్లై చైన్ల భద్రతకు హామీ ఇస్తోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ వివరించారు.

# 8 కాదు 11 విమానాలు కూలాయ్

**భారత్- పాకిస్థాన్ యుద్ధంపై లెక్క మార్చిన ట్రంప్**

**భారత్- పాకిస్థాన్ యుద్ధాన్ని తానే ఆపినట్లు మరోసారి ప్రకటన**



వాషింగ్టన్ : భారత్- పాకిస్థాన్ దేశాల మధ్య గతేడాది తలెత్తిన ఉద్రిక్తతలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన జోక్యం వల్లే ఇరు దేశాల మధ్య యుద్ధం ఆగిపోయిందని, తద్వారా కోట్లాది మంది ప్రాణాలను కాపాడానని ఆయన పునరుద్ఘాటించారు. భారత్- పాకిస్థాన్ యుద్ధం ఆపకపోతే ఇరు దేశాలపై 200 శాతం టారిఫ్లు విధిస్తానని హెచ్చరించానని ట్రంప్ తాజాగా పేర్కొన్నారు. అలాగే యుద్ధం సమయంలో జరిగిన నష్టంపై తన పాత లెక్కలను సవరించారు. గతంలో ఎనిమిది విమానాలు కూలాయని చెప్పిన ఆయన, తాజాగా ఆ సంఖ్యను 11కి పెంచారు.

వాషింగ్టన్‌లో జరిగిన 'బోర్డ్ ఆఫ్ పీస్' సమావేశంలో ట్రంప్ ప్రసంగిస్తూ 'ఆపరేషన్ సిందూర్ సమయంలో యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇరు దేశాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఆ ఘర్షణలో ఏకంగా 11 అత్యంత ఖరీదైన యుద్ధ విమానాలు కూల్చేశారు. పరిస్థితి చేయి దాటిపోయే సమయంలో నేను జోక్యం చేసుకున్నారు' అని ట్రంప్ పేర్కొన్నారు. విశేషమేమిటంటే, ఈ వివాదం మొదలైన కొత్తలో కేవలం 5 విమానాలు కూలాయని చెప్పిన ట్రంప్, ఆ తర్వాత ఆ సంఖ్యను 8కి, ఇప్పుడు ఏకంగా 11కి పెంచుతూ రావడం గమనార్హం.

'భారత్‌కు మాకు మధ్య జరగాల్సిన యుద్ధాన్ని ఆపి, ప్రెసిడెంట్ ట్రంప్ సుమారు 2.5 కోట్ల మంది ప్రాణాలను కాపాడారని పాకిస్థాన్ ప్రధాని మా చీఫ్ ఆఫ్ స్టాఫ్ ముందే చెప్పారు. అప్పుడు యుద్ధం చాలా తీవ్రంగా సాగుతోంది. యుద్ధ విమానాలు కూల్చివేసుకుంటున్నారు. ఆ సమయంలో నేను వారిద్దరికీ మోదీ, షెహబాజ్ షరీఫ్ ఫోన్ చేశాను. నాకు వారిద్దరూ తెలుసు. ప్రధాని మోదీ అయితే నాకు చాలా బాగా తెలుసు. 'మీరు ఈ గొడవను ఇక్కడితో పరిష్కరించుకోకపోతే, నేను మీ ఇద్దరితోనూ ఎటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోను' అని వారికి తెగేసి చెప్పాను. ఒకవేళ మీరు యుద్ధం చేస్తే, రెండు దేశాల నుంచి వచ్చే వస్తువులపై 200 శాతం సుంకాలు విధిస్తాను' అని చెప్పినట్లు ట్రంప్ పేర్కొన్నారు.

2025 ఏప్రిల్‌లో జరిగిన పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది భారత పౌరులు వీరమరణం పొందారు. దాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్' చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు నిర్వహించింది. అప్పుడే భారత్- పాక్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో తాను జోక్యం చేసుకున్నట్లు ట్రంప్ చెప్పారు.

'బోర్డ్ ఆఫ్ పీస్'లో చైనా, రష్యాలు ఉంటే బాగుంటుంది: ట్రంప్

'బోర్డ్ ఆఫ్ పీస్' సమావేశంలో ట్రంప్ చైనా, రష్యా విషయాన్ని ప్రస్తావించారు. ఈ బోర్డులో చైనా, రష్యా దేశాలు కూడా సభ్యులుగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. 'చాలా దేశాలు ఈ బోర్డులో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. చైనా, రష్యా కూడా ఇందులో ఉంటే నేను చాలా సంతోషిస్తాను. మేము ఇప్పటికే వారిని ఆహ్వానించాం' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో తనకున్న సత్సంబంధాలను ట్రంప్ గుర్తు చేసుకున్నారు.

ప్రెసిడెంట్ షీతో తనకు చాలా మంచి సంబంధం ఉందని, నేను ఏప్రిల్‌లో చైనా వెళ్తున్నానని చెప్పారు. గతసారి నేను చైనా వెళ్లినప్పుడు జిన్‌పింగ్ నన్ను చాలా గౌరవంగా చూసుకున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించే లక్ష్యంతో ఈ బోర్డుకు అమెరికా తరఫున 10 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 83,000 కోట్లు) విరాళం ప్రకటించారు. ఈ బోర్డు తొలుత గాజా స్ట్రిప్ పునర్నిర్మాణ పనులపై దృష్టి సారించనుంది. భద్రతా మండలి శాశ్వత సభ్య దేశాలుగా ఉన్న ఫ్రాన్స్, బ్రిటన్, రష్యా, చైనా ఈ బోర్డులో ఇందులో చేరలేదు. యూరోపియన్ యూనియన్ కూడా ఈ బోర్డులో చేరకూడదని నిర్ణయించుకుంది.




### మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అస్వస్థత

# కిమ్స్ ఆసుపత్రికి తరలింపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన్ను హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. జీవన్ రెడ్డికి ఫుడ్ పాయిజన్ కావడంతో శుక్రవారం తెల్లవారుజాము నుంచే ఆయన తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని.. అందువల్లే ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. మరోవైపు మున్సిపల్ ఎన్నికల నుంచి వాటి ఫలితాలతో పాటు ఛైర్మన్ ఎన్నిక వరకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించారని ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు గుర్తు చేసుకుంటున్నారు. సమయానికి ఆహారం తీసుకోకపోవడం.. వాతావరణ పరిస్థితుల మార్పు తదితర కారణాల వల్ల ఆయన అనారోగ్యానికి గురయ్యారని కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఇక.. రాష్ట్రంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా జగిత్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. అయితే మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి ఎంపికపై ఎమ్మెల్యే సంజయ్ వర్గం, జీవన్ రెడ్డి వర్గాల మధ్య వివాదం నెలకొంది. దీంతో పార్టీ అధిష్ఠానం రంగంలోకి దిగి.. సంజయ్ వర్గానికి ఛైర్మన్ పదవి, జీవన్ రెడ్డి వర్గానికి వైస్ ఛైర్మన్ పదవి కేటాయించిన విషయం విదితమే.

## ఎల్బీనగర్ చట్నీస్ హోటల్‌లో పేలుడు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఎల్బీనగర్‌లోని ఆర్కేపురం చట్నీస్ హోటల్‌లో పేలుడు సంభవించింది. భారీ శబ్దానికి వినియోగదారులు పరుగులు తీశారు. ఈ ఘటనలో ముగ్గురు హోటల్ సిబ్బందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇడ్లీ స్టీమర్‌లో పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. సమాచారం తెలుసుకున్న ఎల్బీనగర్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అధిక వేడిమి కారణంగానే స్టీమర్ పేలిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. పోలీసులు, హైడ్రా సిబ్బంది, బాంబు స్క్వాడ్ బృందాలు పేలుడు సంభవించిన కిచెన్‌ను పరిశీలించాయి. ఇడ్లీ స్టీమర్ వేడెక్కడంతోనే పేలుడు సంభవించిందా? ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సీబీఐ కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు వచ్చింది. శుక్రవారం కోర్టు సిబ్బందికి ఈ మెయిల్ ద్వారా ఈ బెదిరింపు వచ్చింది. దీంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లకు కోర్టు సిబ్బంది సమాచారం అందించారు. వారంతా కోర్టు వద్దకు చేరుకుని.. ప్రాంగణంలో న్యాయవాదులు, కక్షిదారులను ఆగమేఘాల మీద బయటకు పంపారు. అనంతరం కోర్టు ప్రాలో బాంబు, డాగ్ స్క్వాడ్ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తోంది. కోర్టులో బాంబు అమర్చామని.. దీనికి టైమ్ సైతం సెట్ చేశామని.. అది పేలబోతుందంటూ దుండగులు ఈ మెయిల్ ద్వారా సిబ్బందిని బెదిరించారు. దాంతో పోలీసులు కోర్టు ప్రాంగణంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. మరో వైపు ఫిబ్రవరి 18వ తేదీ తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, కరీంనగర్, రాజమహేంద్రవరం, అనంతపురం కోర్టులకు ఈ బెదిరింపులు వచ్చాయి. దాంతో ఆయా కోర్టుల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. అయితే ఎక్కడ ఎటువంటి బాంబు ఆచూకీ లభ్యం కాలేదు. ఇవి నకిలీ బెదిరింపులుగా పోలీసులు నిర్ధారించారు. ఈ ఫోన్ కాల్స్, ఈ మెయిల్స్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఫోన్ కాల్స్, ఈ మెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయినే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అంతలోనే కొన్ని గంటల వ్యవధిలోనే మళ్లీ బెదిరింపు ఫోన్ కాల్ రావడంపై కోర్టులో న్యాయవాదులు, కక్షిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రేషన్ బియ్యం నాణ్యతలో రాజీ పడొద్దు

**బాగ్ లింగంపల్లి గోదాములో ఆకస్మిక తనిఖీ చేసిన పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్**



హైదరాబాద్: పేద ప్రజలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యంతో భోజనం చేయాలన్న మహత్తర సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి, ఎక్స్–ఆఫిషియో కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్ తెలిపారు. బియ్యం నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని ఆయన అధికారులను కఠినంగా ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో ఉన్న సివిల్ సప్లైస్ గోదామును కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు రెండు గంటలపాటు గోదాములో నిల్వ ఉన్న బియ్యం సంచులను యాదృచ్ఛికంగా తెరిపించి నాణ్యతను స్వయంగా పరిశీలించారు. బియ్యంలో నూకల శాతం, తేమ శాతం వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గోదాముకు వచ్చిన బియ్యాన్ని స్వీకరించే దశలోనే క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిల్వలను తిరస్కరించాలని గోదాం ఇన్‌చార్జ్‌లకు సూచించారు. ఈ విషయంలో ఏం మాత్రం రాచి పడిన కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు. ప్రజలకు చేరే ప్రతి బియ్యం గింజ నాణ్యమైనదిగా ఉండేలా బాధ్యతగా వ్యవహరిం చాలన్నారు. సరఫరా వ్యవస్థలో పారదర్శకత కోసం స్టాక్ రిజిస్టర్లు, ఇన్‌వర్డ్––అవుట్‌వర్డ్ వివరాలు, రవాణా రికార్డులను కమిషనర్ పరిశీలించారు. రేషన్ షాపులకు బియ్యం సరఫరాలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోదాములో పని చేస్తున్న హమాలీలతో మాట్లాడిన కమిషనర్ వారి పనివాతావరణం, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "ప్రజల విశ్వాసమే మా బలం. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే నాణ్యతే ప్రమాణం కావాలి. రేషన్ బియ్యం విషయంలో చిన్న తప్పిదం కూడా సహించము," అని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీ లో హైదరాబాద్ జిల్లా మేనేజర్ కె. సాయి అరుణ్, అదనపు జిల్లా మేనేజర్ దీప్తి, గోదాం ఇన్‌చార్జ్‌లు గోపాలకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరపై కాఫీ టేబుల్ బుక్

**● ఆవిష్కరించిన మంత్రి సీతక్క ● మేడారం జాతరకు అంతర్జాతీయ వారసత్వ గుర్తింపు కోసం ప్రయత్నిస్తున్నామని వ్యాఖ్య**

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః జ్యోతి రావు పూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన శుక్రవారం నాడు " కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై కాఫీ టేబుల్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కాఫీ టేబుల్ పుస్తకాన్ని రూపొందించిన కాకతీయ హెరిటేజ్ ట్రస్టు ను మంత్రి సీతక్క అభినందించారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఆదివాసుల ఆత్మగౌరవానికి, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిందని ఆమె పేర్కొన్నారు. వరల్డ్ హెరిటేజ్ కట్టడంగా రామప్ప దేవాలయానికి గుర్తింపు దక్కడం తెలంగాణకు గర్వకారణమని, ఆ గుర్తింపు సాధనలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ కీలక పాత్ర పోషించిందని మంత్రి తెలిపారు. అదే విధంగా లివింగ్ హెరిటేజ్ విభాగంలో ఇప్పటికే బెంగాల్‌లో దుర్గా పూజ, దీపావళి పండుగలకు హెరిటేజ్ హోదా లభించిన నేపథ్యంలో, మేడారం జాతరకు కూడా అంతర్జాతీయ వారసత్వ గుర్తింపు తీసుకొచ్చేలా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ దిశగా చరిత్రకారులు, సామాజికవేత్తలు, అనుభవజ్ఞులు, అంత్రోపాలజిస్టులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.

సమ్మక్క––సారలమ్మల త్యాగగాథ ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిందని, ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను తరతరాలు స్మరించుకుంటాయని మంత్రి అన్నారు. ప్రతి పండుగ ప్రత్యేకత కలిగి ఉన్నప్పటికీ, మేడారం జాతర తన ప్రత్యేక వైభవంతో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందని పేర్కొన్నారు. కోయ జాతి బిడ్డగా మేడారం చరిత్రలో భాగస్వామ్యం కావడం తనకు గర్వకారణమని తెలిపారు. మేడారం జాతర అరుదైన చిత్రాలను సంకలనం చేసి కాఫీ టేబుల్ బుక్ రూపంలో తీసుకువచ్చిన కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్‌కు మంత్రి అభినందనలు తెలిపారు. ఈ గ్రంథంలోని ప్రతి చిత్రం ఒక చరిత్రను ప్రతిబింబిస్తోందని, ప్రపంచ పటంలో మేడారాన్ని నిలబెట్టిన ఫోటోగ్రాఫర్ల సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న కాకతీయ హెరిటేజ్ సభ్యులు, ఫోటోగ్రాఫర్లను మంత్రి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమానికి ప్రముఖ సినీ దర్శకుడు కాఫీటేబుల్ బుక్ ఎడిటర్ బి. నర్సింగరావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు బి.వి. పాపారావు, బి.పి. ఆచార్య, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎం. రతన్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ట్రస్టీ ప్రొఫెసర్ ఎం. పాండు రంగారావు, జె. శ్రీధర్ రావు తదితరులు హాజయ్యారు. మేడారం కాఫీ టెబుల్ బుక్ కి తమ అద్భుత చిత్రాలతో తోడ్పాటునిచ్చిన ప్రముఖ పేయింటర్ ఏలే లక్ష్మణ్, ఫోటోగ్రాఫర్లు రామ వీరేశ్ బాబు, పి. విజయ భాస్కర్ రెడ్డి, శరత్ బాబు, డి.ఎం. అర్జున్, శ్రీశైలం, అన్నవరం శ్రీనివాస్, సృజన్ పున్న, అనుమల్ల గంగాధర్, సత్యనారాయణ గొల్ల, డి. రవీందర్ రెడ్డి, కందుకూరి రమేష్ బాబు, వినీద్ బాబు వి, బిలుక ప్రభాకర్, ఎన్.ఆర్. సుధాకర్ గౌడ్ సేవలను కొనియాడారు. వారి ఫోటోలు జాతర వైభవాన్ని సజీవంగా ఆవిష్కరించాయని ప్రశంసించారు.






# రాత్రిపూటా 'పోస్టల్' సేవలు

**● ఆబిడ్స్ జనరల్ పోస్టాఫీస్‌లో ఆన్‌లైన్‌లో నగదు చెల్లింపులు**
**● రాత్రి 8 నుంచి ఉదయం 8 వరకు నిర్వహణ**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పోస్టల్ సేవలు నిరంతరాయంగా, వేగవంతంగా కొనసాగుతున్నాయి. తపాలాశాఖను క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత చేరువ చేసేందుకు యంత్రాంగం నిర్విరామంగా కృషి చేస్తోంది. గతానికి భిన్నంగా రాత్రి పూట కూడా పనిచేస్తూ 'సదా మీ సేవలో' అంటున్నారు పోస్టల్ సిబ్బంది. ప్రధానంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు అత్యవసరంగా పంపించే స్పీడ్ పోస్టులను మరింత త్వరగా చేరవేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.
నేటి ఆధునిక యుగంలో దూసుకుపోతున్న ప్రైవేట్ ఆన్‌లైన్ డెలివరీ వ్యవస్థలతో పోటీపడుతూ ప్రజల ముంగిట నిలుస్తోంది. పోస్టల్‌శాఖలో అంతర్భాగమైన రిజిస్టర్ సేవలను ఐదు నెలల క్రితం నిలిపివేసి వాటిని స్పీడ్‌పోస్ట్ సేవల్లో విలీనం చేశారు. గతంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటలకే పరిమితమైన ఈ సేవలను రాత్రంతా కూడా నిర్వహించేందుకు భారతీయ తపాలశాఖ ప్రయోగాత్మకంగా నైట్ సర్వీస్ సేవలను ప్రారంభించింది.
ఈ మేరకు రాత్రి 8 నుంచి ఉదయం 8 గంటల వరకు స్పీడ్‌పోస్టు సేవలను నిర్వహిస్తున్నారు. గతేడాది అక్టోబర్ 15న ఆబిడ్స్ జనరల్ పోస్టాఫ?సలో ప్రారంభమైన సేవలు ప్రస్తుతం చురుగ్గా కొనసాగుతున్నాయి. స్పీడ్‌పోస్ట్ ద్వారా పార్సిల్‌ను బుకింగ్ చేసుకుంటున్న వినియోగదారుల కోసం ఆన్‌లైన్‌లో ట్రాకింగ్‌ను అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం ఆబిడ్స్ జీపీఓలో రాత్రి 8 నుంచి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు ఒక ఉద్యోగి స్పీడ్ పోస్టుల కోసం వచ్చే వారికి సేవలందిస్తున్నారు.
అయితే బుకింగ్ కోసం ఇచ్చే ఫీజును కేవలం ఆన్‌లైన్ ద్వారానే తీసుకుంటున్నారు. నగదు చెల్లింపులను నిరాకరిస్తున్నారు.
అలాగే పోస్టాఫీసుకు ఎంతమంది వస్తున్నారు, సేవల పనితీరును సీసీ టీవీల ద్వారా అధికారులు పర్య వేక్షిస్తున్నారు. రాత్రిపూట బుకింగ్ చేసే డెలివరీలను 48 గంటల్లోగా చేరవేసే విధంగా చూస్తున్నారు.

# బీసీలను రాజకీయంగా అణచివేస్తే సహించం

**● బీసీలను అవమానించిన మంచిరెడ్డి కిషన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుండి బహిష్కరించాలి ● బీసీలపై బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్‌గా బీసీకి ఇవ్వాలి ● జనరల్ సీటు అంటే రెడ్డిలకు రిజర్వేషన్ కాదు అనే విషయం మంచి రెడ్డికి తెలవదా? ● మంచిరెడ్డి కిషన్ రెడ్డి కాదు బీసీలను ముంచే కిషన్ రెడ్డి ● బీసీ నాయకులు యాదగిరిపై కిడ్నాప్ చేసి దాడికి పాల్పడ్డ వారిని తక్షణమే అరెస్టు చేయాలి ● 48 గంటల్లో బీసీలకు మంచి రెడ్డి క్షమాపణ చెప్పాలి ● బీఆర్ఎస్ బీసీల పక్షమా, రెడ్డిల పక్షమా తేల్చుకోవాలి ● బీసీ జేఏసీ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో కౌన్సిలర్ గా గెలిచి జనరల్ స్థానాలో మున్సిపల్ ఛైర్మన్ పదవి తనకు ఇవ్వాలని బీసీ సమాజ్ఞవర్గానికి చెందిన యాదగిరి అడిగినందుకు టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి జనరల్ స్థానంలో నువ్వు బీసీవి నీకెందుకు ఇస్తాం అంటూ అవమానపరిచ డమే కాకుండా యాదగిరి ని కిడ్నాప్ చేసి శారీరకంగా మానసికంగా హింసించిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి బీసీలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని బీసీ జేఏసీ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు
శుక్రవారం బీసీ జేఏసీ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రస్తుత కౌన్సిలర్ యాదగిరి తో కలిసి మీడియాతో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి బీసీలపై దాడులకు దౌర్జన్యాలకు పాల్పడడం బీసీలు రాజకీయంగా ఎదగకుండా అణగదొక్కాలని ప్రయత్నించడం ఎట్టి పరిస్థితులు సహించేది లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు మున్సిపల్ ఎన్నికలకు ముందు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో టిఆర్ఎస్ను గెలిపిస్తే బీసీలనే ఛైర్మన్ గా చేస్తామని ప్రకటించి తీరా ఎన్నికలు ముగిసిన తర్వాత టిఆర్ఎస్ పార్టీకి మెజార్టీ కౌన్సిలర్లు గెలిచిన తర్వాత బీసీలను కాదని సూటు కేసులతో ఛైర్మన్ పదవులను కొనుక్కుని తన సొంత కులానికి చెందిన రెడ్డి సామాజిక వర్గానికి మున్సిపల్ ఛైర్మన్ పదవి కట్టబెట్టడానికి మున్సిపల్ ఛైర్మన్ పదవి రేసులో ఉన్న సొంత పార్టీ కి చెందిన యాదగిరిని కిడ్నాప్ చేయించి, భయభ్రాంతులకు గురి చేసి తాము చెప్పినట్టు వినకపోతే నీ అంతు చూస్తామని బెదిరించడమే కాకుండా హైకోర్టు జోక్యం చేసుకుని వరకు కిడ్నాప్ చేయించడం ఇంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 24 స్థానాలకు గాను 21 స్థానాలలో బీసీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థులే కౌన్సిలర్ గా ఎన్నికయ్యారని మెజార్టీగా బడుగులు కౌన్సిలర్గా గెలుపొందితే ఇద్దరు ముగ్గురు మాత్రమే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కౌన్సిలర్గా గెలిస్తే మైనార్టీగా ఉన్న రెడ్డిలకు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఏ విధంగా కట్టబెట్టాలని చూస్తారు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధినేత కేటీఆర్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జనరల్ సీటు అంటే రెడ్డిలకు రిజర్వేషన్ కాదనే విషయం టిఆర్ఎస్ నాయకుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డికి తెలియదా లేదా టిఆర్ఎస్ పార్టీ అధినేత కేటీఆర్ తెలియదా అంటూ ఆయన ప్రశ్నించారు, మంచిరెడ్డి కిషన్ రెడ్డి బీసీలను ముంచే రెడ్డిగా మారిపోయారని టిఆర్ఎస్ పార్టీ కి ఏ మాత్రం బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న తక్షణమే జోక్యం చేసుకొని బీసీలకు మున్సిపల్ ఛైర్మన్ గా అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.
టిఆర్ఎస్ పార్టీ బీసీ వ్యతిరేకులకు నిలయంగా మారుతుందని అందులో భాగంగానే బీసీలను రాజకీయంగా అణచివేస్తున్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బుట్టం గారి మాధవరెడ్డి ల పక్షాన నిలబడుతుందని ఆయన తీవ్రంగా విమర్శించారు టిఆర్ఎస్ ఇప్పటికైనా ఐదు శాతం ఉన్న రెడ్డిల పక్షమా లేదా 60 శాతం ఉన్న 90 శాతం ఉన్న బడుగుల పక్షం తెలుసుకోవాలని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా తక్షణమే టిఆర్ఎస్ పార్టీ స్పందించి బీసీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే డీజీపీ బీసీల ను రాజకీయంగా అణచివేయడంలో భాగంగా దాడులకు దౌర్జన్యాలకు కిడ్నాప్లకు పాల్పడితే చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో బీసీలు ఆత్మరక్షణ పోరాటం చేయాల్సి వస్తుందని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు




**బీసీలు మున్సిపల్ ఛైర్మన్లు కాకూడదా? కేటీఆర్ సీఎంలు న్యాయం చేయాలి**
బాధిత కౌన్సిలర్ ఆకుల యాదగిరిమూడుసార్లు కౌన్సిలర్ గా ఒకసారి ఎంపీటీసీగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ గా సుదీర్ఘ కాలం పాటు నిజాయితీగా ప్రజలకు సేవ చేస్తూ రాజకీయాలలో ఉన్న నన్ను టిఆర్ఎస్ నాయకుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నగాతొక్కడానికి మున్సిపల్ ఛైర్మన్ పదవి అడగగానే బీసీలకు ఎందుకు ఛైర్మన్ పదవి అంటూ అవమానించడమే కాకుండా శారీరకంగా మానసికంగా తీవ్ర వేధింపులకు గురి చేశాడని హైకోర్టు జోక్యంతో కిడ్నాప్ బారి నుండి బయటపడ్డానని ప్రస్తుత కౌన్సిలర్, బీసీ నాయకుడు ఆకుల యాదగిరి అన్నారు. బీసీలకు ఛైర్మన్ పదవి ఇవ్వాలని అడిగితే నీవు ఎన్ని కోట్లు ఇస్తావని అడగడమే కాకుండా నీవు బీసీవి జెనరల్ సీట్లో నీకు ఛైర్మన్ పదవి ఇవ్వను అంటూ మంచి రెడ్డికి కిషన్ రెడ్డి ఆయన కొడుకు తీవ్ర అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా రాజకీయంగా అణిచివేయాలని చూస్తున్నారని యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కేటీఆర్ స్పందించి ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ గా బీసీకి అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ సంఘాలు నాకు జరిగిన అన్యాయంపై స్పందించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆకలి యాదగిరి తెలిపారు. బీసీ జేఏసీ వర్కింగ్ ఛైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కుర్మా, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మనిమంజరి సాగర్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ గౌడ్, బిసి జేఏసీ వైస్ ఛైర్మన్ జిల్లెల నరసింహ, వెంకటేష్ గౌడ్, గూడూరు భాస్కర్ మేరు, కొప్పుల చందు గౌడ్,నరసమ్మ, బైకానీ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేవన్నపేట మోటార్లు ఎందుకు ఆగాయి

**● కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్‌రావు ప్రశ్నల వర్షం ● బీఆర్ఎస్ హయామ్‌లో దేవాదుల థర్డ్ ఫేస్ పూర్తి ● మాజీ మంత్రి హరీష్ రావు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు నీరు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. రైతులపై పగబట్టారా..? అంటూ ఫైర్ అయ్యారు. కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో హరీశ్‌రావు శుక్రవారం పర్యటించారు. దేవన్నపేట పంప్‌హౌస్ దగ్గర దేవాదుల మోటార్లని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మోటార్లు ఎందుకు ఆగాయంటూ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు హరీశ్‌రావు. గోదావరిలో నీరు వృథాగా పోతున్నా... దేవన్నపేటలో మూడు మోటార్లు పది రోజులుగా ఎందుకు పని చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో మంత్రులు వచ్చి మోటార్లు ప్రారంభిస్తామని చెప్పి.. చివరకు ప్రారంభించకుండా వెళ్లారని దుయ్యబట్టారు. రైతులపై పగబట్టారా..?, కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పుడు 60వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. దేవాదుల ప్రాజెక్టులో అతి పొడవైన, లోతైన పంప్ హౌస్ దేవన్నపేట అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే దేవాదుల థర్డ్ ఫేస్ పూర్తి చేశామని హరీశ్‌రావు ప్రస్తావించారు.
నాడు దేవాదులపై కాంగ్రెస్ చిన్నచూపు చూస్తే... కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పూర్తి చేశారని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో దేవాదుల ఆయకట్టును 3లక్షల 17వేల ఎకరాలకు పెంచామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్.. వరంగల్ జిల్లా రైతాంగం నోరుకొడుతోందని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో దేవాదులపై రూ.7,300 కోట్లు ఖర్చు చేశామని, 80శాతం ప్రాజెక్టు పూర్తి చేశామని చెప్పుకొచ్చారు. 2026 మార్చి కల్లా దేవాదుల పూర్తి చేస్తామని మంత్రులు చెప్పారని... ఇప్పటికీ పైసా పని కూడా చేయలేదని నిలదీశారు. పెద్ద పెద్ద డైలాగులు కొట్టిన మంత్రులు ఎక్కడికి పోయారని హరీశ్‌రావు నిలదీశారు.


# సెంటిమెంటు కుదరదు

**● బీసీల్లో చైతన్యం వచ్చింది ● పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటిన బీసీలు ● ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయాలి ● హైకోర్టు తీర్పు వెలువడిన తరువాతే..ఎన్నికలు నిర్వహించాలి ● బీసీల పక్షాన బలమైన వాదన వినిపించి బీసీలకు న్యాయం చేయాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ ● రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిన దీక్షలు, ధర్నాలు, నిరసనలు**




తెలంగాణ బ్యూరో ప్రతినిధిః సెంటిమెంట్‌తో బీసీల ఓట్లు కొల్లగొట్టాలనే ప్రయత్నాలు ఇక పై ఫలించవని, అందుకు బీసీల్లో వచ్చిన చైతన్యమే నిదర్శనమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీసీలు 61% మంది విజయం సాధించారని, దీంతో పాలక, ప్రతిపక్షాల్లో వణుకు మొదలయ్యిందని అన్నారు. ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలనే డిమాండ్‌తో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు, ధర్నాలు, నిరసనలు కొనసాగాయి. ఈ నిరసన కార్యక్రమంలో బీసీ విద్యార్థి, యువజన, బీసీ సంఘాలు, కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. అందులో భాగంగా ఆర్.కృష్ణయ్య సారథ్యంలో ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఇంద్ర పార్క్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ళ సతీష్, రాష్ట్ర బి.సి యువజన సంఘం అధ్యక్షులు జిల్లపల్లి అంజి, రాష్ట్ర బి.సి ఐఖ్య వేదిక అధ్యక్షులు అనంతయ్య, రాష్ట్ర బి.సి/ఎస్సీ/ఎస్టీ హాస్టల్ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పర్లగోర్ల మోడీరాందేవ్, హోరాష్ట్ర బి.సి సంఘం అధ్యక్షులు రాజేందర్ మరియు బి.సి నాయకులూ భీం రాజు అంజి గౌడ్, శివ కుమార్ యాదవ్, నరేష్ గౌడ్ వివిధ నాయకులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శన ఉద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం కల్పించాలని తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని కోరారు.
ఇప్పుడు ఇక ముందు జరిగే ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికలలో ఎట్టి పరిస్థితులలో 42 శాతం కు పెంచే వరకు వదిలిపెట్టి లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 42 శాతం కు పెంచిన తర్వాతనే ఎన్నికలకు వెళతామని కొన్ని వందలసార్లు ప్రకటించి మోసం చేసి సర్పంచ్ –– మున్సిపల్ ఎన్నికలకు వెళ్లారు. బీసీలకు అన్యాయం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో మున్సిపల్ ఛైర్మన్ లలో బీసీలకు 61 శాతం, కార్పొరేషన్ లో 58 శాతం, సర్పంచ్ లలో 53 శాతం బీసీలు గెలిచారని, తమ పార్టీ అవకాశం కల్పించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ అంటున్నారు. దీనిని మేము స్వాగతిస్తున్నాం. కృతజ్ఞతలు తెలుపుచున్నాము. ఇప్పుడు మీరు ఉన్నారు. బిసి ఉద్యమం ఉంది –– ఇచ్చారు. అన్ని పార్టీలు ప్రాముఖ్యత ఇచ్చారు. భవిష్యత్తులో ఇస్తారనే నమ్మకం ఏముందని అన్నారు. అందుకే చట్టబద్ధంగా ఉంటే భవిష్యత్తులో కూడా డోకా యుండదు – అందుకే ఈ పోరాటం కొనసాగుతుందని అన్నారు. గత ఒక సంవత్సరం నుంచి 100 సార్లుకు పైగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు, ధర్నాలు, ర్యాలీలు, నిరాహార దీక్షలు, కుల సంఘాల సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, సత్యా గ్రహ దీక్షలు, ధర్మదీక్షలు, న్యాయ పోరాట దీక్షలు చివరకు రాష్ట్రస్థాయి బంద్ జరిపాం. అయినా ప్రభుత్వం ఉద్యమాలను స్పందించకుండా – ఉద్యమాలు గుర్తించకుండా గుడ్డిగా బలవంతం గా బీసీలకు అన్యాయం చేస్తూ ముందుకు వెళుతుంది. దీనిని ఎట్టి పరిస్థితిలో సహించమని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. పైగా బీసీ సంఘాలను – నాయకులను బెదిరించి, హెచ్చరించి ఉద్యమాలను తమదారుకి తెచ్చుకుంటూ ఉద్యమాలు నీరు గార్చడానికి కుట్రలు చేస్తుంది. దీనిని ఎట్టి పరిస్థితులలో సహించమని హెచ్చరించారు. ఉద్యమం – బీసీ వాదం ప్రజలలోకి వెళ్తుంది. ఎవరు ఆపిన ఆగదని దీనిని ప్రజలే ముందుకు నడిపిస్తారని హెచ్చరించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా కోర్టులలో బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలోని బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం బి.సి ఉద్యమం పల్లె పల్లెకు వెళ్ళింది. ఇంటింటికి వెళ్ళింది. ఇది ప్రజా ఉద్యమంగా మారిందని దీనిని ఎవరు అడ్డుకోలేదని అన్నారు.

**హై కోర్టులో 42శాతం కేసును తొందరగా విచారణ చేపట్టాలి**
హై కోర్టులో నడిచే కేసు బలంగా యుంది రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా – న్యాయబద్ధంగా జీవో నెశీ.9 యుంది. కాబట్టి పెంచిన రిజర్వేషన్ల కేసు గెలుస్తుంది. ఈ కేసును తొందరగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధ, చట్టబద్ధత, న్యాయబద్ధత ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–డి–6 ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అలాగే అసెంబ్లీలో బీసీ బిల్లు చట్టం చేశారు. జనాభా లెక్కలు తీసి న్యాయ బద్ధం చేశారు. గతంలో సుప్రీంకోర్టు అనేకసార్లు తీర్పులలో జనాభా లెక్కలు ఉంటే దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచవచ్చుని తీర్పు చెప్పారు. అన్ని కోణాలలో పెంపుదలకు మద్దతు ఉందని కృష్ణయ్య పేర్కొన్నారు.



# కృత్రిమ మేధ సర్వాంతర్యామి

**చదువుల్లోనూ భాగమవుతున్న ఏఐ**
**అన్ని రంగాలలోనూ సత్తా చాటుతున్న ఆర్టఫీషియల్ ఇంటిల్జెన్సీ**

**ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ విస్తరిస్తున్న కృత్రిమ మేధ(ఏఐ) తాజాగా విద్యార్థుల చదువుల్లోనూ భాగమైంది. దేశంలోని 60 శాతంపైగా ఉన్నత విద్యాసంస్థలు ఏఐ సాధనాలను ఉపయోగించడానికి విద్యా ర్థులకు అనుమతిస్తున్నట్లు ఈవైపార్థనాన్‌ఫిక్కీ తాజా నివేదిక వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం లెర్నింగ్ మెటీరి యల్స్‌ను (బోధనాంశాలు) అభివృద్ధి చేయడానికి జనరేటివ్ ఏఐని ఇప్పటికే 53 శాతం విద్యాసంస్థలు ఉపయోగించడం ప్రారంభించాయి. ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే....**

ఫోన్ తెరవగానే సోషల్‌మీడియా ఆప్స్‌లోకి వెళ్లడం చాలామందికి అలవాటే. ఫేస్‌బుక్, ట్విటర్, ఇన్‌స్టా... ఎందులోకి వెళ్లినా అక్కడ మనకున్న వందలాది స్నేహితులు పోస్టు చేసేవన్నీ మనకు కన్పించడం అసాధ్యం, వాటిల్లోనుంచి కొన్ని మాత్రమే కన్పిస్తాయి. మనం ఎక్కువగా ఎలాంటి విషయాలున్న పోస్టులను చదువుతామో, ఎటువంటి ఫొటోలను చూస్తామో దాన్నిబట్టి మన ఆసక్తులను కనిపెట్టి ఆ విషయాలకు సంబంధించిన పోస్టులే కనపడేలా చేయడం వెనక ఉన్నది కృత్రిమమేధే. అంతేకాదు, ఈ సోషల్ మీడియా వేదికలకు వర్చువల్ రియాలిటీ హంగులద్ది 'మెటావర్స్'గా మన ముందుకు తేవడంలోనూ కీలకపాత్ర దానిదే.

స్మార్ట్ ఫోన్ల రాకతోనే జనం వాస్తవ ప్రపంచానికి దూరమయ్యారని ఒక విమర్శ. అలాంటిది జనరేటివ్ ఏఐ మనదాకా వస్తే? అప్పుడు వర్చువల్ ప్రపంచంలో మరింత కూరుకుపోతామా? మన చాలా పనులను ఏఐ చేయడం మొదలుపెడితే, మన చేతికి బోలెడు సమయం చిక్కుతుంది. అప్పుడు మనం తోటలో తిరుగుతూనో, వ్యాయామం చేస్తూనో గడపవచ్చు. విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గిపోతుంది. పిల్లల శక్తిసామర్థ్యాలకు తగ్గట్టుగా రోబోలు చదువులు చెబుతాయి. కానీ ఎప్పుడో మొదలైన డిజిటల్ విప్లవ ఫలాలు ఇప్పటికీ అందరికీ చేరనేలేదు. ఈ నేపథ్యంలో కృత్రిమ మేధ వంటి అత్యాధునిక టెక్నాలజీ కేవలం కొందరికి మాత్రమే ప్రయోజనం కలిగించేదిగా మారుతుందా అన్నది ప్రశ్న!

ఆఫీసులో పనిచేసేటప్పుడు ఏదో సందేహం వస్తుంది. ఫలానా సంఘటన ఎప్పుడు జరిగిందో నిర్ధారణ చేసుకోవాలి. గబుక్కున గూగుల్ సెర్చ్‌కి వెళ్తాం. మన సందేహాన్ని అక్కడ టైప్ చేసిన క్షణంలోనే కింద వరసబెట్టి ఆ విషయంపైన సమాచారం వచ్చేస్తుంది. ఇంటర్నెట్‌లో ఉండే కోట్లాది అంశాలనుంచి మనకు కావలసిన ఒక్క అంశాన్ని అంత తక్కువ సమయంలో వెతికి తేగలగడం ఎలా సాధ్యమవుతోందీ అంటే- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)తోనే.ఏ పని కావాలన్నా సిరినో, అలెక్సానో, గూగుల్ అసిస్టెంట్‌నో అడిగేయడం ఈ తరానికి బాగా అలవాటైపోయింది. పర్సనల్ సెక్రెటరీల్లా తయారైన ఆ ఆప్స్ పనిచేసేదీ



ఏఐ సాయంతోనే మరి.జీపీఎస్ ఆన్ చేసుకుని ఎక్కడికో బయల్దేరతాం. ఆ దారిలో ముందు భారీ ట్రాఫిక్ జామ్ ఉందన్న విషయం చెప్పి ప్రత్యామ్నాయమార్గం చూపించేదీ ఏఐ సాయంతోనే. మన దగ్గర ఇంకా రాలేదు కానీ విదేశాల్లో కొన్నిచోట్ల పూర్తిగా ఏఐతోనే డ్రైవర్ లేని కార్లు తిరుగుతున్నాయి.ఈ-మెయిల్‌లో ఫిల్టర్లూ, స్మార్ట్ రిప్లైలూ... ఓటీటీలో మూవీ రికమెండేషన్లూ... వెబ్‌సైట్స్‌లో చాట్‌బాట్స్... అసలు ఏఐ లేనిదెక్కడ? కంప్యూటర్ సైన్స్‌లో ఒక విభాగమైన ఏఐ... మెషీన్ లెర్నింగ్ లాంటి వాటితో కలిసి యంత్రాలను స్మార్ట్‌గా మార్చేస్తోంది. వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచేస్తోంది.

**ఏఐ వాడకం అనివార్యం**

'కృత్రిమ మేధ నేతృత్వంలోని ఆటోమేషన్ ఒక సానుకూల మార్పు. ఇది ప్రజలను, ఉద్యోగులను ఇతర మెరుగైన కొలువులు చేయడానికి సాయం చేస్తుంది. ఉత్పాదకతను మెరుగుపరిచే క్రమంలో ఏఐ వాడకం అనివార్యం అవుతుంది. కాబట్టి అందుకు అనువుగా మార్పులకు సిద్ధంగా ఉండాలి. లేదంటే సమస్యలు వస్తాయి. ఏఐ వేగంగా విస్తరిస్తోంది. అంత వేగంగా వచ్చే మార్పులకు సర్దుకుపోయే సమయం ఉండదనేదే ప్రశ్న' అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ఎంత వేగంగా అమలవుతున్నాయోనన్న ఆందోళన వ్యక్తమవుతున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

**రోబోటిక్ ఆయుధాలు..**

రాబోయే రోజుల్లో అనేక ఎంట్రీ లెవల్ వైట్ కాలర్ ఉద్యోగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భర్తీ చేయవచ్చని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రోబోటిక్ సాంకేతిక పరిజ్ఞానం మెరుగుపడిన తర్వాత భవిష్యత్తులో మాన్యువల్ లేబర్ తీవ్రంగా ప్రభావితం చెందుతుంది. 'రోబోటిక్ ఆయుధాలు ఇంకా అభివృద్ధి చెందలేదు. కానీ అవి అందుబాటులోకి వస్తే, శ్రామిక శక్తిని పెద్ద ఎత్తున ప్రభావితం చేస్తాయి'

**ఏజీఐతో ముప్పు**

'ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్(ఏజీఐ) ఆన్‌లైన్ సేల్స్ లేదా కస్టమర్ సర్వీస్ వంటి సంక్లిష్ట పనులను మానవుల కంటే మెరుగ్గా చేయగలదు. ఏజీఐ వేర్వేరు వ్యక్తులకు వేర్వేరు విషయాల ద్వారా సర్వీసు అందిస్తాయి. యంత్రాలు తక్కువ ఖర్చుతో మరింత కచ్చితత్వంతో పనులను నిర్వహించగలిగితే మాత్రం అది పెద్ద మార్పు అవుతుంది'



**కచ్చితమైన డేటా**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఎలా వాడుతున్నారని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ..'ఏఐ పురోగతిలో ఉన్న వేగం నిజంగా ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కఠినమైన విషయాలను అర్థం చేసుకోవడానికి ఏఐ రీసెర్చ్ టూల్స్‌ను ఉపయోగిస్తాను. అయితే వాటిలోని అంశాలను ధ్రువీకరించేందుకు నిపుణులతో తరచూ తనిఖీ చేస్తాను. విచిత్రంగా వారుకూడా చాలాసార్లు అందులోని అంశాలు నిజమనే చెబుతారు'.

**శక్తిమంతమైన సాధనం**

కొన్నేళ్ల క్రితం ప్రపంచమంతటా బడి పిల్లలకు కంప్యూటర్ వినియోగంలో ప్రాథమిక పరిజ్ఞానం అలవరచడం ప్రారంభమైంది. ఇప్పుడు ఏఐ పరిజ్ఞానం తప్పనిసరి అవుతోంది. అంతమాత్రాన ఏఐ ఉపాధ్యాయుల స్థానాన్ని భర్తీ చేస్తుందని పొరబడరాదు. అది గురువులకు శక్తిమంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. రోజువారీ పాఠాలను సిద్ధం చేసుకోవడానికీ, ప్రశ్నపత్రాలను రూపొందించడానికీ, అసైన్‌మెంట్లకు గ్రేడ్లు ఇవ్వడానికీ, నిర్వహణ సంబంధ పనులకు ఏఐ తోడ్పడుతుంది. దీనివల్ల గురువులపై దైనందిన పనుల ఒత్తిడి తగ్గి సృజనాత్మక బోధనా రీతులపై దృష్టి పెట్టడానికి వీలుకలుగుతుంది. విద్యార్థులకు అధిక సమయం ఇవ్వగలుగుతారు. ఏ కొత్త సాంకేతిక పరిజ్ఞానమైనా మన కోసమే పని చేయాలి తప్ప, మనం సాంకేతికతకు కూలీగా మారకూడదు. అదీకాకుండా ఏఐపై అతిగా ఆధారపడితే విద్యార్థుల్లో తార్కిక శక్తి, లోతుగా విశ్లేషించే సత్తా, సమస్యా పరిష్కార సామర్థ్యం బలహీనపడతాయని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. సమస్యల పరిష్కారంపై లోతుగా ఆలోచించినప్పుడే విద్యార్థుల్లో మేధాశక్తి సుసంపన్నమవుతుంది. ఏఐని ఎప్పుడు, ఎంత మోతాదులో ఉపయోగించాలో, ఎప్పుడు వాడకూడదో విద్యార్థులకు గురువులే బోధించాలి. తదనుగుణంగా పాఠశాల నుంచి పీహెచ్‌డీ స్థాయి వరకు ఏఐ వినియోగంపై స్పష్టమైన నియమావళిని రూపొందించాలి. గురుశిష్య సంబంధాన్ని ఏఐ దెబ్బతీయకుండా జాగ్రత్త తీసుకోవాలి. విద్యార్థిలోని కుతూహలాన్ని తీర్చేది ఉపాధ్యాయుడే. ఇద్దరి మధ్య నమ్మకం, అనుబంధం విద్యార్జనకు గట్టి పునాదిగా నిలుస్తాయి.

**శిక్షణ, మౌలిక వసతులకు..**

విద్యార్థుల్లో ఏఐపట్ల ఉత్సాహం అధికంగా ఉన్న ప్పటికీ ఏఐ బోధకులు ఆ స్థాయిలో లేకపోవడం సవాల్‌గా మారిందని నివేదిక పేర్కొంది. అధ్యాపకులను సన్నద్ధం చేయడం, డిజిటల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం తక్షణ అవసరాలని పేర్కొంది. ఏఐ స్వీకరణను సమర్థంగా తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి విద్యాసంస్థలు అధ్యాపకులకు శిక్షణ, మౌలికవసతుల మెరుగుదల కోసం పెట్టుబడి పెట్టాలని సిఫార్సు చేసింది.ఈ అంశాలు కార్యరూపం దాలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత విజ్ఞానం, ఆవిష్కరణల్లో భారత్ ముందంజలో ఉంటుందని నివేదిక వివరించింది. ఉన్నత విద్యాసంస్థలు ఏఐఆధారిత కార్యకలాపాల వైపు ముందుకు సాగుతున్నప్పటికీ ఆవిష్కరణలు, సమగ్రత మధ్య సమతూకం పాటించడం సవాలేనని అధ్యయన నివేదిక అభిప్రాయపడింది.


**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో**
**9391618181.**

## కొరవడిన మార్గదర్శకాలు




ప్రపంచంలో అనేక అధికాదాయ దేశాలు ఇప్పటికే తరగతి గదుల్లో ఏఐని ప్రవేశపెట్టగా, భారత్ ఇప్పుడిప్పుడే బుడిబుడి అడుగులు వేస్తోంది. కానీ, మన దేశంలో ఏఐ వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు కొరవడ్డాయి. తన అసైన్‌మెంట్‌లో ఏఐని ఉపయోగించాడనే కారణంపై హరియాణాలోని ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ ఒక విద్యార్థిని ఫెయిల్ చేసింది. దీన్ని అతడు హైకోర్టులో సవాలు చేశాడు. ఏఐని ఉపయోగించడమంటే కాపీ కొట్టడం కాదని వాదించాడు. ఏఐని చదువులో ఉపయోగించకూడదని విశ్వవిద్యాలయం ఎక్కడా పేర్కొనలేదని కోర్టు దృష్టికి తెచ్చాడు. దీన్ని ఉన్నత విద్యాసంస్థలు గమనించాలి. ఏఐ సాధనాల వినియోగానికి కచ్చితమైన ప్రమాణాలు, తనిఖీలు, సమతూకాలు ఉండాలి. వాటిని రూపొందించి అమలులో పెట్టే బాధ్యతను యూజీసీ తక్షణం చేపట్టాలి. అన్నట్టు ఏఐని పాఠ్య ప్రణాళికలో పొందుపరచడంలో యూజీసీకన్నా సీబీఎస్ఈ ముందుంది. 9 నుంచి 12వ తరగతి వరకు ఏఐని ఒక పాఠ్యాంశంగా సీబీఎస్ఈ ప్రవేశపెట్టింది. ఐబీఎంతో కలిసి జనరేటివ్ ఏఐ మీద స్కిల్స్‌బిల్డ్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఉపాధ్యాయులకు శిక్షణ సామగ్రి, వాస్తవిక అనుభవాలపై ఆధారపడిన ఉదాహరణలు అందిస్తోంది. కౌన్సిల్ ఫర్ ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్స్ (సీఐఎస్‌సీఈ) పాఠ్య ప్రణాళికలో రోబోటిక్స్, ఏఐ పాఠాలను చేర్చింది.

## అన్ని విభాగాలలో ఏఐ..



ఉన్నత విద్యారంగంలోని అన్ని రకాల కోర్సుల్లో ఏఐ అక్షరాస్యతను పెంపొందించాలని నివేదిక ప్రతిపాదించింది. విద్యార్థులంతా ఏఐ భావనలు, నీతి, అప్లికేషన్స్‌పై ప్రాథ మిక అవగాహనను అలవర్చు కోవాలని సూచించింది. ఇందులో డిజిటల్ నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచన, డేటా వినియోగం తదితర అంశాలపై నైతిక అవగాహన కల్పించాలని నివేదిక వివరించింది.

సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) ప్రోగ్రామ్స్‌లో మెషీన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, రోబోటిక్స్ వంటి అధునా తన కంటెంట్‌ను ప్రధాన పాఠ్యాంశాల్లో ప్రవేశపెట్టడం ముఖ్యమని నివేదిక అభిప్రాయపడింది. భారతీయ గ్రాడ్యుయేట్లను కేవలం ఏఐ వినియోగదారులుగానే కాకుండా ఏఐ సృష్టికర్తలు, ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నివేదిక సూచించింది.

# సినిమా

## శంకరాభరణం తొలి హీరో కృష్ణంరాజు



1979 ప్రాంతంలో రిలీజ్ అయి సూపర్ డూపర్ హిట్ కొట్టిన కళా తపస్వి కె విశ్వనాథ్ వారి కళాఖండం శంకరాభరణం మూవీ తెలుగు సినిమా ఖ్యాతిని ఖండాంతరాలకు తీసుకెళ్ళింది. ఈ మూవీ రిలీజ్ అయి అర్ధ శతాబ్దానికి చేరువ అవుతున్నా ఆ ఫ్లేవర్ అయితే పోలేదు. ఈ రోజుకీ శంకరాభరణం గురించి అంతా మాట్లాడుకుంటారు. ఈ మూవీని ఒక తపస్సులా భావించి విశ్వనాథ్ తీశారు. ఆ సినిమా తరువాతనే ఆయనకు కళా తపస్వి అన్న పేరు కూడా వచ్చింది. రెబెల్ స్టార్ తో ఈ మూవీ విషయంలో చాలా ఆసక్తికరమైన విషయాలు తెర వెనక జరిగాయి. ఈ మూవీని తీయాలని అనుకున్నపుడు అప్పటి టాలీవుడ్ టాప్ హీరోలలో ఒకరైన రెబెల్ స్టార్ కృష్ణం రాజుని మొదట అప్రోచ్ అయ్యారుట. హీరో పాత్ర ఉదాత్తమైనది. పాటలు హీరోయిన్ అన్నవి లేవు. సంగీత ప్రదానమైన చిత్రం. దాంతో ఈ మూవీ చేసే సమయానికి రెబెల్ స్టార్ గా క్రిష్ణం రాజు ఇండస్ట్రీలో వీర విహారం చేస్తున్నారు. కటకటాల రుద్రయ్య మూవీ ఆయన రెబెల్ స్టార్ ఇమేజ్ ని ఓవర్ నైట్ ఎక్కడితో తీసుకెళ్ళింది. ఆ సమయంలో ఈ మూవీలో హీరో అంటే ఆయన సున్నితంగా నో చెప్పారని చెబుతారు. ఇక ఈ మూవీ విషయంలో చాలా మందిని చాయిస్ గా పెట్టుకున్నా ఎక్కడా సెట్ కావడం లేదు. ఈ మూవీకి హీరో పాత్ర చాలా కీలకం. పైగా కథ కూడా ఆయన చుట్టే తిరుగుతుంది. పైగా నడి వయసు దాటిన పాత్రగా ఉండాలి. దాంతో ఈ మూవీకి అన్నీ రెడీ అయినా హీరో ఎంపిక ఒక చాలెంజ్ గా మారింది అని చెబుతారు. అయితే అదే సమయంలో రారా క్రిష్ణయ్య అని ఒక మూవీ వచ్చింది. అందులో పెద్దాయన పాత్రలో జేవీ సోమయాజులు తొలిసారిగా వెండి తెర మీద కనిపించారు. ఆ మూవీకి ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్పీ బాలు మ్యూజిక్ డైరెక్టర్. దాంతో ఆయన ఈ మూవీలో జేవీ సోమయాజులుని చూసి విశ్వనాధ్ కి చెప్పడంతో ఆయన దృష్టిలో సోమయాజులు పడ్డారు. ఓకే అనుకుని : ఇక జేవీ సోమయాజులుని చూసిన విశ్వనాథ్ కి తాను స్వయంగా రాసిన శంకరాభరణం కథకు ఆయనే అసలైన హీరో అని భావించారుట. ఆ వెంటనే ఓకే చేశారు. అలా ఈ మూవీలో జేవీ సోమయాజులు హీరో అయ్యారు. అంతే కాదు ఆయన ఆ తరువాత ఎన్నో సినిమాల్లో నటించినా ఆయన టోటల్ కెరీర్ లో శంకరాభరణం ల్యాండ్ మార్క్ లా నిలిచిపోయింది. ఇక జేవీ సోమయాజులు ఎవరో కాదు అప్పటికే టాలీవుడ్ లో నటుడుగా స్థిరపడిన జేవీ రమణమూర్తికి స్వయాన అన్న గారు. ఆయనకు విశేష నాటకానుభవం ఉంది. అందుకే ఆయన శంకరాభరణం లో శంకరశాస్త్రి పాత్రలో జీవించేశారు అని చెప్పాలి. టాప్ స్టార్స్ తో మొదలెట్టి : ఇక విశ్వనాథ్ సినీ జీవితం గురించి చూస్తే తమాషాగా ఉంటుంది. ఆయన అక్కినేని నాగేశ్వరారావు హీరో ఆత్మ గౌరవం మూవీతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఆ తరువాత మహా నటుడు ఎన్టీఆర్ తో వరసగా నాలుగు సూపర్ డూపర్ హిట్ మూవీస్ తీశారు. ఇక క్రిష్ణతో కూడా సినిమాలు తీసిన విశ్వనాథ్ 70 దశకం వచ్చేసరికి హీరో శోభన్ బాబుతోనే ఎక్కువ సినిమాలు తీశారు. వీరిద్దరికీ హిట్ జోడీ అని ఆ రోజుల్లో పేరు ఉండేది. అయితే సిరి సిరి మువ్వ తరువాత విశ్వనాథ్ పంథా మార్చేశారు సంగీతం నాట్యం ఇలా కళా ప్రదానమైన వస్తువును కథనంగా తీసుకుని సినిమాలు తీశారు. అవన్నీ హిట్ కావడమే కాదు విశ్వనాథ్ కి శాశ్వతమైన కీర్తిని తెచ్చిపెట్టారు. 1930 ఫిబ్రవరి 19న క్రిష్ణా జిల్లాలో పుట్టిన విశ్వనాథ్ 2022 ఫిబ్రవరి 2న ఈ లోకాన్ని వీడిపోయారు.

## 40 ఏళ్ల తరువాత షాకిస్తున్న కాంబో



భారతీయ సినీ చరిత్రలో ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. దాదాపు 40 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఇద్దరు దిగ్గజాలు రజనీకాంత్ -కమల్ హాసన్ కలిసి నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ గురించి తాజాగా ఒక అధికారిక అప్‌డేట్ వచ్చింది. రెడ్ జియాంట్ మూవీస్ నిర్మిస్తున్న ఈ మెగా మూవీకి సంబంధించిన తాజా విశేషాలు ఆసక్తిని కలిగిస్తున్నాయి. రజనీ-కమల్ హాసన్ కలయికలో ఈ చారిత్రాత్మక ప్రాజెక్ట్ అధికారికంగా ఫిబ్రవరి 20 మధ్యాహ్నం 12:07 గంటలకు లాంచ్ కానుంది. ఈ రోజు (ఫిబ్రవరి 19) రాత్రి 7:12 గంటలకు విడుదలైన పోస్టర్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఈ 7:12 టైమ్‌నే ఎందుకు ఎంపిక చేసారు? అంటే.... కమల్ హాసన్ పుట్టినరోజు నవంబర్ 7ని, రజనీకాంత్ పుట్టినరోజు డిసెంబర్ 12ని సూచిస్తుందని కోలీవుడ్ మీడియా విశ్లేషిస్తోంది. ఈ భారీ చిత్రానికి నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల లోకేష్ కనగరాజ్ పేరు వినిపించినా, చివరికి 'జైలర్' ఫేం నెల్సన్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను హ్యాండిల్ చేస్తున్నారు. దీనిని సుమారు 600 కోట్లకు పైగా బడ్జెట్‌తో నిర్మిస్తున్నారని కథనాలొస్తున్నాయి. కేవలం రజనీకాంత్ రెమ్యునరేషనే 225 కోట్ల వరకు ఉండొచ్చని సమాచారం. కథానాయికల ఎంపికపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. లాంచింగ్ తర్వాత దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ కూడా నిర్మాణంలో భాగస్వామిగా కొనసాగనుంది. ఇది ఒక లైట్ హార్టెడ్ యాక్షన్ కామెడీ డ్రామా. స్నేహం నేపథ్యంగా సాగే ఈ సినిమాలో ఇద్దరు సూపర్ స్టార్లు సరికొత్త అవతారంలో కనిపించబోతున్నారు. ఇప్పటికే వీరిద్దరిపై ఒక 80ల నాటి రెట్రో స్టైల్ ప్రోమో షూట్ పూర్తి చేసినట్లు సమాచారం. ఈ సినిమా షూటింగ్ 2026 ఆగస్టు లేదా సెప్టెంబర్ నుండి ప్రారంభం కానుంది.

## హేబల్‌వంత్‌లో ఎంటర్‌టైన్‌మెంట్‌తో థియేటర్లు ఊగిపోతున్నాయి



ప్రామిసింగ్ కథానాయకుడు సుహాస్, శివానీ నాగారం జంటగా రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ హే బల్‌వంత్. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం నందిపాటి ఎంటర్ టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈనెల 20న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల అభినందనలతో పాటు, విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకపోతుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం సక్సెస్‌మీట్‌ను ఏర్పాటుచేసింది. ఈసందర్భంగా వంశీ నందిపాటి మాట్లాడుతూ ఎక్కడ షోలు వేసినా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఓవర్‌సీస్‌లో ప్రీమియర్స్‌కు 100కె వరకు కలెక్ట్ చేసింది. చాలా పాజిటివ్‌గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్స్ ఫుల్స్ అయ్యాయి. మార్నింగ్‌తో పోల్చితే.. మ్యాట్నీకి కలెక్షన్లు పెరిగాయి. ఎంతో ఒత్తిడిలో ఉన్న వారికి హే బల్‌వంత్ సినిమా మెడిసిన్ లాంటంది ఎంతో హాయిగా మనసు తేలిక అవుతుంది. అందరూ ప్యామిలీస్‌తో చూసి ఎంజాయ్ చేస్తున్నారు. ఓ మంచి సినిమా చూసిన ఫీల్ కలుగుతుంది. ఈ వీకెండ్‌లో బ్రేక్ ఈవెన్ అవుతుందని ఆశిస్తున్నాను అన్నారు.

## ట్రెండీ లుక్‌తో మైండ్ బ్లాక్



గ్లోబల్ ఐకన్ ప్రియాంక చోప్రా తన కొత్త హాలీవుడ్ మూవీ 'ది బ్లఫ్' ప్రెస్ టూర్ లో బిజీబిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ఈనెల 25న విడుదలవుతుండగా ప్రచారంలో అదరగొడుతోంది. పీసీ లేటెస్ట్ ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ముఖ్యంగా తాజా ఫోటోషూట్ లో వైట్ అండ్ వైట్ కో-ఆర్డ్ సెట్ లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. దుస్తుల డిజైన్ ని విశ్లేషిస్తే, ప్రెస్ టూర్ మొదటి రోజు కోసం ప్రియాంక ఒక క్లాసీ వైట్ బ్లేజర్.. దానికి మ్యాచింగ్ అయ్యే వైట్ వైడ్-లెగ్ ట్రౌజర్స్‌ని ఎంపిక చేసుకుంది. ఇది చాలా పవర్‌ఫుల్ ఎలివేషన్ తో ప్రొఫెషనల్ లుక్‌ని ఇస్తూనే పీసీఆమెలోని ఫ్యాషన్ ఐకాన్‌ను ఎలివేట్ చేసింది. ఈ వైట్ లుక్‌కు కాంట్రాస్ట్‌గా నిమల్ గోల్డ్ జ్యువెలరీ, స్టైలిష్ సన్ గ్లాసెస్ ధరించింది. ముఖ్యంగా పీసీ థై స్లిట్ ఎలివేషన్ ఉన్న గౌన్, ఇన్నర్ అందాలను ఆవిష్కరించే స్టైల్ యూత్ కి కనెక్టయింది. ప్రియాంక ఈ ఫోటోలను షేర్ చేస్తూ తన సినిమా థీమ్ అయిన పైరేట్ కోర్‌ను కూడా ప్రస్తావించింది. సినిమా కాన్సెప్ట్ ప్రకారం.. ఇందులో ఒక సముద్రపు దొంగ పాత్రలో పీసీ నటిస్తోంది. కాబట్టి ప్రెస్ టూర్ లో కూడా ఆ పైరేట్ వైబ్‌ని (లెదర్, బూట్స్, లేదా అడ్వెంచరస్ ఎలిమెంట్స్) తన మోడ్రన్ డ్రెస్సింగ్‌లో మిక్స్ చేస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ప్రస్తుతం లండన్, అమెరికాలోని వివిధ నగరాల్లో పర్యటిస్తోంది. 43 ఏళ్ల వయసులో కూడా ప్రియాంక తన ఫ్యాషన్ సెన్స్‌తో నేటి తరం కు గట్టి పోటీ ఇస్తోంది. ప్రయోగాత్మకమైన దుస్తులను ఎంచుకోవడంలో ఎప్పుడూ ముందే ఉంటుంది. ది బ్లఫ్ ఫిబ్రవరి 25 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. 19వ శతాబ్దపు కరేబియన్ దీవుల నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో ప్రియాంక తన కుటుంబాన్ని కాపాడుకునే బ్లడీ మేరీ అనే పాత్రలో నటిస్తోంది.

## సరికొత్త సినిమాటిక్ యూనివర్స్ 'టాక్సిక్'



2026లో సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న సినిమాల్లో 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' ఒకటి. పోస్టర్స్, గ్లింప్స్ అంటూ కొన్ని నెలలుగా సినిమా ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తోందో మనం చూస్తూనే ఉన్నాం. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. రాకింగ్ స్టార్ యశ్ బర్త్ డే సందర్భంగా 'ఇంట్రడ్యూసింగ్ రాయ' అంటూ తన పాత్రను పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన గ్లింప్స్ ఎంత సంచలనమయ్యిందో అందరికీ తెలిసిందే. కియారా అద్వానీ నాడియాగా, హుమా ఖురేషి ఎలిజబెత్‌గా, నయనతార గంగగా, తారా సుతారియా రెబెక్కాగా, రుక్మిణి వసంత్ మెల్లిసాగా అద్భుతమైన పాత్రల్లో కనిపించనున్నారు. వారి పాత్రలకు సంబంధించిన పోస్టర్స్‌కు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా శుక్రవారం రోజున టాక్సిక్ మూవీ టీజర్ విడుదలై అభిమానులను అలరిస్తోంది. టాక్సిక్ టీజర్‌ను కన్నడ, హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రిలీజ్ చేశారు. టాక్సిక్ టీజర్ ను గమనిస్తే.. ఒక విస్తృతమైన, గొప్పదైన సినిమాటిక్ ప్రపంచాన్ని ఆవిష్కరిస్తోంది. ఇది ఒక వైపు చూడటానికి రంగుల ప్రపంచంలా కనిపిస్తూనే, హింసాత్మకమైన స్వరూపాన్ని కూడా ప్రదర్శిస్తుంది. సర్కస్ వాతావరణం, తూర్పు ఆసియా శైలిని గుర్తు చేసే నేపథ్యాల వరకు వివిధ కాలాల్లో కథ ప్రయాణిస్తున్నట్లు టీజర్‌ను రూపొందించారు. మొత్తం మీద ఒక డార్క్, కాస్త రఫ్ టోన్‌తో టీజర్ కనిపిస్తుంది.

## యస్ ఎల్ వి సినిమాస్ నూతన చిత్రం



మా ఊరి ప్రేమకథ చిత్రంతో హీరోగా పరిచయం అయిన మంజునాథ్.. తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ మంచి పేరు, గుర్తింపు తెచ్చు కోవాలని ..వరుసగా సినిమాలు చేస్తూ.. ఇండస్ట్రీలో దూసుకుపోతున్నారు. రౌడీ విక్రమ్, పక్కా ప్రేమికుడు, చిత్రాలు షూటింగ్ చివరి దశలో ఉండగానే మరొక చిత్రానికిశ్రీకారం చుట్టారు.. హీరో మంజునాథ్. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి క్రియేషన్స్ పతాకంపై నూతన దర్శకుడు అభిరామ్ గంటా దర్శకత్వంలో టాలెంటెడ్ యాక్టర్ మంజునాథ్ హీరోగా వి. లక్ష్మి దేవి నిర్మిస్తోన్న ప్రొడక్షన్ నంబర్‌వన్ చిత్రం ఫిబ్రవరి 19న హైదరాబాద్ సంస్థ కార్యాలయం లో పూజాకార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. దేవుని పటాలపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి హీరో మంజునాథ్ క్లాప్ నివ్వగా డీవోపీ శేఖర్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ సన్నివేశానికి చిత్ర దర్శకుడు అభిరామ్ గంటా గౌరవదర్శకత్వం వహించారు. అనంతరం ... హీరో మంజునాథ్ మాట్లాడుతూ.. నేను హీరోగా నటించిన మా ఊరి ప్రేమకథ చిత్రం మంచి హిట్ అయి హీరోగా నాకు మంచి పేరు తెచ్చింది. వెంటనే రౌడీ విక్రమ్ సినిమా అవకాశం వచ్చింది. ఆ చిత్రం షూటింగ్ చివరి దశలో వుంది.

## నేను రెడీ షూటింగ్ పూర్తి



యంగ్ హీరో హవిష్, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాధ రావు నక్కినతో కలసి చేస్తున్న కంప్లీట్ ఎంటర్టైనర్ నేను రెడీ. హర్నిక్స్ ఇండియా ఎల్.ఎల్.పి బ్యానర్‌పై నిఖిల కొనేరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో హవిష్ సరసన కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది. పోస్టర్లు, టైటిల్, టీజర్ గ్లింప్స్ తో ఇప్పటికే సినిమా మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. నిన్న రామోజీ ఫిలిం సిటీలో క్లైమాక్స్ షూట్ చేశారు. ఈరోజుతో షూటింగ్ మొత్తం కంప్లీట్ అయ్యింది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమా త్రినాధ రావు నక్కిన మార్క్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా నేను రెడీ ని సిద్ధం చేస్తున్నారు. హీరో హవిష్ కెరీర్ లో నేను రెడీ అద్భుతమైన ఎంటర్టైనింగ్ ఫిల్మ్ గా ఉండబోతోంది. షూటింగ్ పూర్తి కావడంతో త్వరలోనే మేకర్స్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేస్తారు. ఈ సినిమాలో బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, మురలీ శర్మ, శ్రీలక్ష్మి, జిటివి గణేష్, రోహిణి, హరితేజ వంటి ప్రముఖ తారాగణం ప్రేక్షకులకు నవ్వులు పంచేందుకు సిద్ధంగా వున్నారు. ఈ మధ్య కాలంలో ఇంత మంచి స్టార్ కాస్ట్ వున్న సినిమా నేను రెడీ కావడం విశేషం. స్టార్ కంపోజర్ మిక్కీ జె మేయర్ ఈ సినిమా చార్ట్ బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేశారు. నిజార్ షఫీ డీవోపీగా, ప్రవీణ్ పూడి ఎడిటర్ గా పని చేస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044